
నేనెవరి భర్తను

(సాంఘిక నవల)

గ్రంథకర్త.

ఎ. భాస్కరరామమూర్తి బి. యే.



మొదటికూర్పు 1250 ప్రతులు.

పబ్లిషరు.

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో.

రాజమండ్రి.

శ్రీ చింతామణీ ప్రెస్ నందు ముద్రింపబడియె

రాజమండ్రి.

1936

FORE WORD

Brother & Sister,

This is my second attempt at presenting a novel, charachterised by a harmonius blending of Romance and love. Let alone the womenhood of other countrys–India, in particular, presented and shall ever present a typical ideal woman, coming as she does, out in all trimph, from bitterest pangs of disappointment and desertion. Re-union however, is not the point of essence. As a tender creeper to a stately tree, clinging still to it, even when unearthed. the woman of the Indian sril is gifted with that ideal attachment to her lord in joy or in love, in company or in abandonment, as much when he is gone, as when he is. This supremely idealistic love–bond of the Indian wife, is, above all, the most note-worthy factor which keeps intact the Indian family, in love if not in luxury, in peace though not in prosperity.

THE AUTHOR.

విషయసూచిక







నేనెవరి భర్తను

ఒకటవ ప్రకరణము.

ప్రథమ పరిచితి.

ప్రేమసింగు రాజపుత్రవంశస్థుడు. మన దేశమునకు పశ్చిమోత్తరముననున్న రాజపుత్రస్థానమందలి ఉదయపుర మాతనికాపురస్థలము. ఆతని వయస్సిరువదిసంవత్సరములు దాటి యుండెను. ఆతడొక సబ్జక్టునందు విఫలుడవనిచో ఎమ్. ఏ. డిగ్రీని పొందవలసి నంతవఱకు జదివెను.

ప్రేమసింగు చిన్నప్పటినుండియు భాషావిషయములందెక్కుడు శ్రద్ధ వహించుచుండెను. కాని తండ్రియగు జయసింగాతనికి యుద్ధకౌశల్యమును నేర్పింపవలెనన్న యాశయము గల్గియుండెను. తద్విషయమునందు తండ్రికెంత కుతూహలముండెనో కొడుకునకంత వెగటుగ నుండెను. ఏది యెట్లున్నను కొడుకు తండ్రిమాట వినక తప్పదయ్యె.

ఉదయపురమునకు కొన్ని మైళ్ళదూరములో మహీదాపురము గలదు. అందు ప్రసాదను యుద్ధవీరుడొకడు, యిదివరలో సేనానాయకుడుగ నుండి, యిప్పుడు పెన్షన్ దీసికొనుచుండెను. ఆతనియొద్ద ప్రేమసింగు తండ్రియగు జయసింగు, ప్రేమసింగును ప్రవేశపెట్టి ఆతనిని గొప్ప యోధునిగ దయారుచేయ వలసినదిగ గోరెను. ప్రసాదు కొంతకాలమాలసికి యుద్ధవిద్య కడు శ్రద్ధతో నేర్పెను.

ప్రసాదొక గొప్ప వంశస్థుడు. కొన్నివందల రూప్యములు జీతముపై ప్రభుత్వోద్యోగిగ నుండియుండెను. బాల్యమునందే యాతని తలిదండ్రులు గతించుటయు, నాతని యేకసోదరియగు 'కుముద' యౌవనవతియై వివాహకాలము సమీపించెను. అప్పటికి ప్రసాదునకు పదియాఱేండ్ల వయస్సుకన్న నెక్కుడుండదు. అట్టి సమయమున, 'శివరాజు' విశ్వనాథను నొక పేదకుటుంబికుడును, పల్లెటూరివాడును, కేవలము చిన్నవ్యవసాయముచేతనే పొట్టపోషించుకొను నొక యౌవ్వనుని జూచి మోహించి యాతని పెండ్లియాడి, యత్తవారి యూరగు 'కాంతమ్మ' బోయెను. ఆమె సోదరుని కదియొక గొప్ప యభిజాత్యమునకును, సత్ప్రతిష్టకును దోచి, చెల్లెలిమాట నెన్నడును దలపెట్టనని యొట్టుపెట్టుకొని యధికముగనే ప్రతిష్ట నిలువబెట్టుకొనెను.

నేటికి తన చెల్లెలు వివాహితయై సుమారు 15 సం॥రములయ్యెను.

ఒకనాడు ప్రసాదు, [illegible] మొదలుగాగల శిష్యబృందముతో నుండ నాతనికొక యుత్తరము వచ్చెను. అదవిప్పి జూచుకొన నందిట్లుండెను.

సోదరా! బాల్యచేష్ట యనియో నా దురాశ యనియో, తలిదండ్రులు లేని నన్ను విడచిపెట్టుట పాడియే? ఘనులయ్యుండి నది దప్పింప మనసకమేనా? అయ్యో! పుట్టినదినాడ పడుచు నుసురుపెట్టన్యాయమే? అన్నా! నా యిప్పటి పరిస్థితిని జెప్పుచుంటిని; వినుము. నాభర్త నేటికి నాల్గుమాసములనుండి మంచముపైన నుండిరి. పిల్లలందరు, నేనును, బెంగపెట్టుకొనుచుంటిమి. ఆఖరు దానికి జ్వరమువచ్చి పదునైదు రోజులైనను, యిప్పటికేమియు సుళువు గాన్పింపదు. చేత

నొక్క రాగిపైసగాని లేదు. భాగ్యమున కెచ్చుతగ్గులుగాని బాంధవ్యమునకా? నీవీ యుత్తరమును జూచిన వెంటనే ఒక్కసారి వచ్చిచూచి పోగోరెదను.

ఇట్లు
నీ ప్రియమగు చెల్లెలు,
[illegible]ము

ప్రసాదా యుత్తరముజూచి మిక్కిలి జాలినొందెను. ఎట్లైన నొక్కసారి పోయి చెల్లెలిని జూచివచ్చుట ధర్మమని యూహించి యా తక్షణము శిష్యులతో 'ప్రియులా! నాలుగురోజులలో తిరిగివచ్చెదను. అంతవరకు మీకు సెలవుగైకొనుడ'ని జెప్పి యానాటి తెల్లవారుజాముననే బయలుదేరి 'కాండ్రాపేట' పోయెను.

కాండ్రాపేటలోని విశ్వనాథు నిల్లొక పూరియిల్లు. చాలచిన్నది. గర్భదరిద్రుని కొంప యెట్లుండునో, అవసరములు నెప్పుడుగ నుండెను. ప్రసాదు లోనికిబోవుటకెంతో శ్రమనొందెను. లోపలికి బోయినపిదప తా నెన్నడును జూచియుండని తన చెల్లెలి పిల్లలందరును మేనమామ వైపు వింతగ జూచుచుండిరి. విశ్వనాథు మంచముమీద బరుండియే, లేవలేక, లేవలేక, యెట్లో కొంచెములేచి బావమఱదికి నమస్కరించెను. ప్రసాదాతని లేవవద్దని చెప్పి, మంచము ప్రక్కనే యొక కుర్చీపై గూర్చుండుమని స్పష్టముగ రెండుమూడు కుశలప్రశ్నలు వేసెను. అంత సుమతి యెంతో నాప్యాయముగ నన్నతో మాట్లాడ నెంచెను గాని మాటలందును, నడవడియందును, చూపునందును గూడ ప్రసాదు, క్రోధమును, దుఃఖము, చెల్లెలుచేసిన, 15 సంవత్సరములనాటి యప్రతిష్ట నిప్పటికిని క్షమింపని వానివలె గన్పట్టెను

ప్రసాదు సరిగా చెల్లెలియింట నున్నది ఒకరోజును నొకపూట మాత్రమే. మరునాడు తిరిగి మహేంద్రాపురమునకు ప్రయాణా యత్న

ముగ నుండెను. పోబోవుచు నాతడు కుముదను బిల్చి 'కుముదా! నీ గర్భదరిద్రమునకు నేనెంతయు కుందుచుంటిని. ఇంతకు చేజేతుల జేసికొన్నదానికి వేఱుగ విచారింపనేల? కానిమ్ము. నీకుసోదరుడనై బ్రతికియున్నందులకు నీకు నెలకొక యిరువది రూపాయిలు చొప్పున నాజీవితమంతయు బంపుచుందును నీకు నేజేయగలిగిన దింతకన్న వేఱులేదు. మఱి యిక బోయివత్తును' అని ముక్తసరిగ రెండుమాటలలో ముగించి, వారిలో నెవ్వనితోనైన జెప్పక, వీధిగుమ్మము వఱకు బోయెను. అంతలో నొక లేతవయస్కురాలగు నొక పిల్ల 'మామయ్యా! వెళ్ళుచున్నావా' యని యెంతో ప్రేమతో, ప్రసాదు వెనుక నిలుచుండెను. ప్రసాదామె వైపు తిరిగి, 'అమ్మాయీ! నీ పేరేమి' అని అడిగెను. ప్రత్యుత్తరముగా నామె 'నాపేరు సుగుణ' అనెను. అంత

ప్ర—నాకొరకేల వచ్చితివి?

సు—మామయ్యా! నాకు చదువుకోవలెనని యున్నది. ఇక్కడ నాన్నగారు చెప్పించుటకు శక్తిలేదనుచున్నారు. మీరు చెప్పించరా' అని కనులలో ప్రేమపూరితముగ ననెను.

సుగుణ పదునాలుగు పదునైదు సంవత్సరముల యువతి. ఈడునకు తగినపొడవు. వెలవెలపారు తెలుపునుగాక, అతి నల్లనిదియు గాక చూచువారి కింపగునట్టి చామనచాయను గలది. నల్లని కురులును, విశాల నేత్రములును గలిగియుండెను మాట్లాడునప్పుడు బుగ్గలపై నప్పటప్పట గుంటలుపడుచుండుట యామె కొకవింత సొగసు దెచ్చుచుండెను. ముఖపద్మము తేజోవంతముగ నుండి యతి చురుకుదనమును సూచించుచుండును.

అట్టిసుగుణ మాటలను విని ప్రసాదు ముందువేసిన యడుగు లోనికి లాగుకొని యీవిధముగ ననెను. సుగుణా-సరితే- నీవుకోరి నట్లు విద్య చెప్పించెదను నాచెప్పుచేతలలో నుందువామటి?

సు—.మామయ్యా- అట్లే తప్పకయుండెద.

ప్ర —నేను చాల నాస్తుడను. నాకు కోపముహెచ్చు. ఒక వేళ కోపగించినను, నన్నతిక్రమింపవుగద ?

సు—యెన్నటికి నతిక్రమింపను.

ప్రసాదు క్లుప్తసంభాషి గావున నేమి ప్రశ్నలామెను వేయక చెల్లెలితో, కుముదా! సుగుణ చురుకుగల పిల్లవలె గన్పడు చున్నది. అదియుగాక విద్యాభిలాష యెక్కువగా గాపించు చున్నది. కావున నీమెను మహాదాపురమునకు తీసుకునిపోయెదను. ఏమందువు, అనియ డిగెను. కుముద గాకురుడు వదలుటకు మొదట కొంత విచారము జూపినను, చివరకు సమ్మతించెను

ప్రసాదు, మేనకోడలగు సుగుణను వెంట నిడుకొని మరునా టికి మహాదాపురమునకు తిరిగి చేరెను. ఆమరునాడే అచ్చటనున్న నొక స్త్రీ పాఠశాలలో నామెను బ్రవేశబెట్టెను. ఆపాఠశాలోపాధ్యా యురాలి పేరు ఊర్మిళ. ఊర్మిళ ప్రసాదునందెక్కుడు గౌరవము గల దగుటచే నాతని మేనకోడలిని వేయివిధంబుల గనిపెట్టుచు, విద్యా బుద్ధులు గఱపుచుండెను.

ఇట్లుకొన్నినాళ్ళు గడచినవి. మేనకోడలని పేరేగాని, సహజగర్వ యగు ప్రసాదున కామె యొక పరయువతివలెనే దోచు చుండెను. నరిమ్రరాని స్వాతంత్ర్యరగు సుగుణ యందాతనికెట్టి బంధుప్రేమయు లేకుండె. మేనకోడలని బహిరంగముగా చెప్పుకొనుటకు కూడ నాతని కిసిగ్గగు చుండెను.

అట్లున్నను, ఆమె [illegible] వార్ని శ్రద్ధ తీసుకొనుటమాత్ర మాతడు తప్పకుండెను. తఱచు మూర్తిగారియొద్దకు బోయి సుగుణను గూర్చి మంచిచెడ్డ లరయుచుండెడివాడు.

ప్రసాదునొద్ద ప్రేమసింగు చదువు ప్రారంభించి, నేటికొకయేడాది పైనారుమాసము లైనవి. ఇక తిరిగి స్వగ్రామము బోవసమయమయ్యెను. [illegible] నాడు ప్రసాదును శిష్యులును నాలుగైదు మైళ్లలోపున నున్న [illegible] ప్రాంతములకు విలాసయాత్ర జేయుటకై బయలుదేర నుంకించి, మరునాడు ప్రయాణమున కేర్పాటు జేసుకొనిరి. ప్రేమసింగునకు [illegible] రక్తసిరిగాని [illegible] స్వపురో భివృద్ధి రువుటచే [illegible] విలాస [illegible] చేయుట కిష్టపడ [illegible] మ్యె.

మఱునాడు [illegible] నాడు [illegible] రును [illegible] లుదేరి [illegible] భ్యాసవికి బోయిరి.

ఆనాటి మధ్యాహ్నము [illegible] సింగు, తన మనస్సులు సవరించుకొనుచు పెట్టెలో [illegible] మధ్య [illegible] సిద్ధమైన [illegible] ప్రమాదవశ మున నాతని [illegible] మొదలు [illegible] పాలాస్త్రి నేసిన మంచిదనము [illegible] మృత్యుయురాలకు మూర్తిగారి [illegible] బరుగెత్తెను.

సుగుణ, [illegible] నుండియు, బాలికాలయు, మూర్తిగారి గృహమును దక్క వేఱువో [illegible], ప్రసాదునాజ్ఞ లేదు. అదిగాక యేమెఱుగవాసికంటను [illegible] లులేనంత గోప్యముగ ప్రసాదామెకు [illegible] మచుండెను. ఆ కారణముచే సుగుణకు విద్యాగోష్ఠితప్ప వేఱు [illegible] యేమియు [illegible].

ప్రేమసింగు [illegible] మూర్తి, ఇంటికి వచ్చి వాడై అమ్మగారూ, [illegible] పిలిచెను [illegible]

సుగుణ విషయమై ప్రేమపింగున కట్టి మోహముగాని ప్రేమ గాని లేదనుటకు కృష్ణభాగవతం దాతని నడవడికయే నిదర్శనము. ఆమె కొక చెలికానివలె ప్రవర్తించెనే గాని వేరువిధముగ ప్రవర్తింపలేదు. ఆమెకు గావలసిన పుష్పములు కోసియిచ్చెను. చూపుమన్న చోటుల చూపెను. పిలచిన పలుకరించెను. పిలువకున్న నూరకుండెను. అచ్చట వారిద్దరిని జూచినచో నెవ్వరును ఆయువతీయువకుల జూచి మరియొక విధముగ ననుమానపడుటకు తగిన కారణ్యాచిహ్నముల గనిపెట్టి యుండ లేక పోదురు. ప్రేమపింగు కేవలమొక పదకన్యకకు ఒక్కదినము సంతోషము గూర్చుట యందు తప్పులేదని నూరక మే యూహించి సుగంధపు జాలిచే నాతు నచ్చటికి తెచ్చెను. అట్లు తెచ్చిన పిదప నైనను, మరియొకవిధముగ కామవికారములు కేసున చూపెనేమో యన నదియు లేదు.

పై విధముగ వారిద్దరును కృష్ణ భాగ యందలి శృంగారముల దిలకింపుచు సాయంసమయము మీరిపోవనున్న సమయమున నే వేగ తిరిగి యింటికేగవలసి వచ్చెను. కాని అకాలముకతన దలవని దైవమొకటి పిలచినట్లు మబ్బులు గ్రమ్మి కాలముతో ఆకసము మేఘపూరితము జడివాన కురియనారంభించెను. కొంచెమునే పాలోచించి, దేహమును సరేయుని ప్రేమపింగు బాడివానిని బాడి కట్టుమని యాజ్ఞాపించెను. బండి నెక్కి నది మొదలు తిరిగి మహదాపురము చేరువరకును హోరుమని వర్షించెను. నల్లమువకుదోషము యూమురుగాలి రివ్వుమని వీచుచు 2 గంటలలో నూరు జేరినప్పటికి చాలా గంటలు ప్రయాణము పట్టెను. పురము జేరునప్పటికి రాత్రి పదిగంటలు సమీపమయ్యె. సుగుణ హృదయము దడ దడ కొట్టుకొన దొడంగెను. 'అయ్యో! నేరక తీసుకవచ్చితినే' యని ప్రేమ పింగు మనంబున బాధపడసాగెను.

అట్లూరిలోనికివచ్చి, బండి చప్పుడుగాకుండగ నూర్మిళ గారిత రింటినొద్ద నాపబడెను. గుమ్మమునొద్ద కేగుసరికి టంగు, టంగుమని 10 గంటలు కొట్టబడెను. ప్రేమసింగు బండివాని కివ్వవలసిన యద్దె నిచ్చి పంపివేసెను. ఊర్మిళ నాటిరాత్రి 7 గంటలకే విలాసయాత్ర నుండి యింటికి చేరినది, బడలికచే తొమ్మిది గంటలకే తలుపు మూసుకొని గాఢనిద్రాపరవశయయ్యెను.

గుమ్మముకడ కు బోయిన సుగుణ మిక్కిలి భీతిల్లి పది యడుగులు వెనుకకు వచ్చెను. ప్రేమసింగుకూడ నామెను వెంబడించెను. వీధులు గాఢాంధకారమున గప్పబడి వర్షముచే చిందరవందరగ నుండెను.

ప్రేమసింగు—సుగుణా! యిప్పుడు మనము చేయవలసిన దేది. నీ పొరుగింటి తలుపు గొట్టి యూర్మిళను పిలిచిన నేమగును ?

సు—అయ్యో! నేమగునందువా! నాపని అశోకతియే యగును. ఊర్మిళ నూరకుండక నా సంగతినంతయు జెప్పును. అత డింతకయు కొంకక నన్ను చేయిబట్టి యింటినుండి నాస్వర్గాలయము నకు లేనిదానను చేసి యీంతకన్న కౄరుడై నన్ను శిక్షించి పంపివేయును. అయ్యో నేనేమి చేయుదును?

ప్రే—సుగుణా! యెందుకని భయపడెదవు? ఇంతయు నామాటలను వినేగదా!

సు—అయ్యో! వానికి నింకిందుకు నేల? బుద్ధిపూర్వకముగ జేసికొన్నందులకు నేనే నిందార్హురాలను.

ప్రే—నీవు భయపడుచున్నట్లింతయు జరుగునని నీవు నిశ్చయింతువా ?

సు—అయ్యో! యింకను సందేహమా? తప్పక నేననాథ నయ్యెదను. నేనిక నేమి? హా! దైవమా! యని యెంతో వగపోయు

ప్రేమసింగు హృదయము నీరయ్యెను. పాపమా యువతెనిట్టియు నిష్ట పరిస్థితులలోనికి దింపుటకు తాను కారణమని, ప్రేమసింగు తనను తానెంతయో నిందించుకొనెను.

ఇప్పుడు చేయుదగినదేమున్నది? తన ... నొకయువా యకపు యువతి జీవితమును గంగపాలు జేయుటా? అప్రదిష్టకు లోను జేయుటా? ఛీ యెంతపని?

ప్రేమసింగొక దీర్ఘనిశ్వాసమును విడిచి యెట్టకేలకు యీరీతిని బల్కెను.

సుగుణా! నీజీవితమునకు గండముదెచ్చిన నాజన్మము తుచ్ఛమైనదగును. కానిమ్ము. భగవంతుని లీల యిట్లున్నది. నిన్ను నాధను జేసి తరువాతనే నిన్ను విడిచిపెట్టుట నాయుద్దేశముగాదు. కావున మనమిప్పుడే ప్రచ్ఛన్నముగా బయలుదేరి ... ఢిల్లీకిపోవు బండిలోనెక్కిపోవుదము. ... మనము వివాహము జేసికొనవచ్చును. నీయభిప్రాయమేమి?

సు — అయ్యో! వివాహమా? ... నింకను నెన్నిచెడుగులు ... యెన్నరి ... బల్కెను.

ప్రేమసింగు సహృదయుడు. స్త్రీహృదయమునెరిగిన గౌరవము గలవాడు. ఒకయువతి గౌరవము పాడుచేసి తన జీవితమామె జీవితముతో ముడివేసికొనుట సంకోచించెను. ఇది కేవలము స్వార్థత్యాగమేయని చెప్పుటకు వీలుపడదు. ఏమన, నాతని తండ్రి ఉదయపురపు జమీందారు. అట్టి జమీందారు పుత్రుడైయున్న ప్రేమసింగొక పేదపిల్లయొక్క గౌరవమును నిలువబెట్టుటకు తన సామ్రాజ్యమును సైతమును గోలుపోవనెంచెను. కన్నులకింపుగా గానవచ్చిన సౌందర్యవతియు, సాటి జమీందారిణియు నాతని పాదములపై బడునే? అట్టిచో ప్రేమసింగు నౌదార్యము వర్ణనాతీతముగాదా? స్వార్థత్యాగము శ్లాఘాపాత్రముగాదా?

సుగుణా? నాచేతి కున్నది, నేనుచేయతగ్గది, చేయవలసియున్నది, యింతకన్నను వేరుమార్గము గాన్పింపదు. నీకది సమ్మతమేనా?

సుగుణ కొంతసేపటివరకును మౌనవతియై స్త్రీసహజమగు సిగ్గున దలవంచుకొనెను. యౌవనమున ప్రేమసింగును జూచినదో, ఆదినుండియు [illegible] యం దతిగౌరవమును, ప్రేమయు నామె కేర్పడినవి. తన యనాథస్థితికి [illegible] కంతటివాడు భర్తయాయని మొదట జంకినను, ప్రేమ [illegible] హృదయమగుటచే ప్రేమసింగు మాటకు వల్లెయనెను.

మతస్వీకరణము

ఆరంభము.

ఉభయులు వివాహనిశ్చయము [illegible] చుకొని. యూరాత్రి [illegible] ము [illegible] పరి [illegible], [illegible] మొక [illegible] సేరుగ [illegible] బోయిరి. తెల్లవారు [illegible] వచ్చి [illegible] మేలునకు రెండు ఒక [illegible] తిరిగతి టిక్కెట్టు [illegible] సెను. [illegible] కొంతసేపటికి [illegible] ప్లాట్‌ఫారమునొద్ద [illegible], సుగుణా [illegible] సింగులు బండినెక్కిరి.

సుగుణ కడలు [illegible] ను నొకకల [illegible] విషయమువలె గోచరింప జొచ్చెను. నిన్ననీస [illegible] కష్టములో [illegible] కుచున్న తనకు నేడిట్టి మార్పువచ్చెను! ఆహా భగవంతుని లీలలెట్టి యద్భుతములు, అని తనలో తాను తలపోయుచుండెను.

రైలు పరుగిడుచున్నంతసేపును, సుగుణ చక్కసారిమొగ మన్ను మూడుకయ్యెను. అదిజూచి ప్రేమసింగు "సుగుణా రాత్రియెల్లను నిద్రలేదుకదా? కొంచముసేపైన బరుండవేల? కూర్కు వచ్చుటయే లేదా" యనెను. సుగుణ తనమనోలోచనలలోనే యుండి, ప్రియా! నేటి నాస్థితిని దలుచుకొనుచున్న కొలదిని ఆశ్చర్యోద్రేకములు నన్ను మిక్కిలి తల్లడిల్లజేయుచున్నవి. దానచేతనియు నిద్ర వచ్చుటలేదు, అని, యింకను ఢిల్లీ యెంతదూరమున్నదని, ప్రేమసింగును బ్రశ్నించెను. ఒక గంటలో జేరగలమని యాతడు జవాబిచ్చెను.

ఢిల్లీ జేరిన బిదప ప్రేమసింగొక సత్రములో మకాముజేసెను. అందొకగది యద్దెకు దీసికొని అచ్చటనుండ దలచిన కొలది రోజులకును నలము గృహ సామగ్రిని గొని తెప్పించెను. ఆమరునాడే వారిద్దరు వివాహ కార్యము జరిపించుకొనిరి. మంచివజ్రపు నుంగరము నుంచి వివాహము నాడు సుగుణ ప్రేమ కాంతుని ప్రాణనాథుని బెట్టెను.

సుగుణా ప్రేమసింగు లిద్దరు భార్యాభర్తలై కొలది దినములచ్చట నేయుండిరి. ఈ లోన ప్రేమసింగునకొక యభిప్రాయము దోచి సుగుణతో నిట్లనెను 'సుగుణా మన వివాహము మాత్రము చాలగోప్యముగా నుంచవలెనుసుమా, అట్లయిన కొంతకాలము వరకైనను నాతలిదండ్రుల కీసంగతి తెలయరాదు.

సు—అయ్యో తెలిసినచో మీకు ప్రమాద మేదైన రాను న్నదా యేమి?

ప్రే—ప్రమాదమేదియును లేదుకాని, సుగుణా, ఒక్క సంగతి వినుము. మేముక్షత్రియవంశులమగు రసపుత్రులము. మాతండ్రి తాతల నుండి, జమీనుదారులమై యుంటిమి. మాతలిదండ్రులకు నేనొక్కడనే బుత్రుడను. ఇతరుపుత్రులు పోవగలు, నేను గొప్పవారితో వియ్యము జమీ

స్వాధీనియగు యువతి నెవ్వతెనైన వివాహమాడవలెనని మావారి యూహ. అనియేనియో జెప్పుదురేవో

సు—ఆహా, అట్టి విషయములో నన్ను పెండ్లాడి మీ రెంత యపకీర్తి కలోనైతిరో యూహించుచుంటిని.

ప్రే—యువతి నెవ్వతెనైన నుంచితివి నా వశమైయుండ కుము. ఒక నేను నాతలిదండ్రులను చెప్పలేనే యుంటిని. అప్పుడు నేనేమి జేయుదునని నిశ్చయించుకొంటిని! "ఒకయువతి మానవతి పాత్రము, తండ్రి నేనిట్టివివాహము చేసుకొనవలసి వచ్చెనని చెప్పుము" ననెను.

ప్రేమసింగారిణి మాటలను సుగుణవతి చిరునవ్వుతో చదువరులు ముందుజూడగలరు.

ప్రే—సుగుణా చిన్నపనియున్నది. ఆదేశించుచున్నాను, నీమేనమామకు వెంటనే వొక యుత్తరము వ్రాయవలసియున్నది. అందు నీవు వివాహము జేసుకొన్నట్లు చెప్పవలెను. నన్ను గూర్చి యాతనికెట్టి సందేహముండునట్లుగను తెలుపలేదు. నాకేమి తెలుపుడు పొందయో యతనిని వదలితిని. నీవు వివాహము జేసికొన్నది యేమి పురుషుని దెవ్వనో యనుకొనునుగాని నేనని యనుమానపడడు. చెప్పెదను వ్రాయుము.

సుగుణ భర్తనాజ్ఞ ప్రకారము కలమును గాగితమును దీసి ప్రేమసింగారిణి చెప్పుచుండ నిట్లని మేనమామకు వ్రాయుచుండెను.

"ప్రియమైన మామయ్యగారికి నమస్కారములు —"

మీ యుత్తరము నేను విడిచిన గతిసంగతి నా వృత్తాంతమెంతయో యడిగి యుంటిరని దృఢముగా నమ్ముచున్నాను. నేను మిమ్ము విడిచిన కొద్ది రోజులలో పెండ్లి చేసికొంటిని. నా సాహసమునందు లోటేమియు లేనట్లు నడిపినంతయు తనదేయని నా భర్త మీకెఱింగించవలసినదిగా నన్ను

కోరెరి. నాకు త్తరము వ్రాయవలచినచో Post Box 169 ఢిల్లీ యని వ్రాయగోరెదను.

ఇట్లు,
మీ ప్రియమైన మేనకోడలు,
సుగుణ.

ఆపత్తరము ముగించిన వెనుక సుగుణ పైసారి తిరిగి చదువుకొనెను. సంతోష సముద్రములో నోలలాడుచున్నట్లామె ముఖము చెప్పక చెప్పుచుండెను.

ప్రే—సుగుణా! తిరిగి నీతలిదండ్రుల కొకటి వ్రాయవలసి యున్నది చెప్పెదను వ్రాయుము. ఈ రెండు త్తరములును నేనే పోస్టు చేయవలెను.

"నాన్నగారికి, అమ్మగారికి నమస్కారములు—"

నేను, నాకు తటస్థించిన పరిస్థితులను బట్టి, యీయువకును వివాహము జేసుకొంటిని. నాయుద్దేశము యిూవరకే మీకుగాని, మామయ్యకు గాని తెలియపరచకపోయినందుకు నన్ను క్షమింప ప్రార్థించుచుంటిని. నాయీ వివాహమునందు దోషమేమైన నున్నచో అది నాభర్తగారే వహింతురని చెప్పినట్లుగా నన్ను వ్రాయమనిరి. మా యుభయులము సంతోషసుఖములతో యుంటిమి. రెండు రోజులలో ఆగ్రాకు వెళ్ళదలచుకున్నాము. చిత్తగించవలెను.

ఇట్లు,
మీ ప్రియపుత్రి,
సుగుణ.

పై రెండు త్తరములును ప్రేమసింగే సుగుణచే వ్రాయించెను. తరువాత తన తండ్రి కాతడొక యుత్తరమును వ్రాసి, అందు తానాగ్రాకొక స్నేహితునితో బోవుచుంటిననియు 2, 3 వారములవరకును ఉదయపురికి వచ్చుటకు వీలులేదనియు దెలియపఱచెను.

అంత ప్రేమసింగు, 'సుగుణా! మనమిప్పుడు స్వేచ్ఛనొందితిమి. యే యాటంకమును, జడుపును మన కవసరము లేదు. నీవు వివాహము జేసికొన్నంతమాత్రమున మీవారేమియు నలుగుటకు కారణమగుపడదు. నీ మేనమామకు గోపము వచ్చుననుకొనుము అదియొక లెక్కలోనిది కాదు. ఇక నా సంగతి. మావాళ్లు నన్నుగురించి యెట్టి దుఃఖము నొందుటకు నవకాశము లేదు. నాపెండ్లి ప్రశంశ మేమియు వారికె దెలియదు. నేనొక స్నేహితునితో ఆగ్రాకు పోవుచుంటినని వ్రాసితిని వారు తప్పక నమ్మెదరు.

సు — ఆహా! ప్రాణేశ్వరా! మనల నిద్దరను భార్యాభర్తలను జేసిన యాపరమేశ్వరునకే మనమెంత కృతజ్ఞులము. నాకిక ప్రపంచములో నిమిత్తమేమియు లేదనునంతటి ధైర్యమదేలనో కల్గినది.

ప్రే — సుగుణా! సరికాని, మనము రేపే బయలుదేరి ఆగ్రాకు బోవలయును. ఏమనెదవు?

సు — అంతకన్నను సంతోషమేమి? కానిండు.

ఇల్లు వారిద్దరును అమితానందముతో నోలలాడుచుండిరి. వారి యుత్తరములు సకాలములో స్వస్థలములకు బోయినవి.

ప్రేమసింగు తలిదండ్రులు కొడుకు వ్రాసిన యుత్తరమును జూచి యేమియు నాశ్చర్యపడలేదు. అప్పుడప్పుడు హానసచేష్టలచే తనకు దెలియకుండగ గూడ ప్రేమసింగే దేని యూరికిబోవుట సహజమని జయసింగుకు దెలియును.

సుగుణ తలిదండ్రులు మాత్రము కొంచెపాటిలో గొప్ప తబ్బిబ్బు పడజొచ్చిరి. సుగుణ సాహసమునకు విశ్వనాథుడు మిక్కిలి యసంతృప్తి తెలియపరచెను. కాని యాతనిభార్యమాత్ర మొకవిధమగు తృప్తినే సూచించెను. సుగుణ నట్టి మూర్ఖురాలుగాదు. మనఃపూర్తిగా ప్రేమించనిదే వివాహము జేసికొని యుండదనెను.

నాల్గవ ప్రకరణము.

గ్రామాభిముఖము.

ప్రేమసింగు ఉత్తరములలో వ్రాయించిన ప్రకారము ఆమఱు నాడే బయలుదేరి ఆగ్రాకు భార్యాసమేతముగ బోయెను. అచ్చట నొక ప్రసిద్ధికెక్కిన హోటలులయందు బసచేసెను. 10, 15 రోజుల వరకు నక్కడనే యుండవలయుటచే, ప్రేమసింగొక నౌకరును కుదిర్చి సుగుణకు సర్వోపచారములను నాతనిచే జేయించుచుండెను.

సుగుణ చిన్నతనమునుండి పేదబాలిక యగుటచే, సేవకులచే సేవ జేయించుకొనుట యెఱుగనిముగ్ధ. ఆనౌకరుచే సేవకుడు యేమాత్రము కష్టముపని జేసినను, 'అయ్యో! పాపము. పోనీలెమ్ము' అని తన జాలిని జూపుచుండెడిది. ప్రేమసింగొకటి రెండుసార్లు దానిని కనిపెట్టి 'ఆహా రాజవంశపు స్త్రీకుండవలసిన లక్షణమేదియు లేదే? యిదియేమి?' అని యూహింపజొచ్చెను.

వారు బసచేసిన హోటలులోని గదిలో నొక యింపైన తివాసి వేయబడియుండెను. దానిని జూచి సుగుణ 'నాథా యీతివాసి యెంతరమ్యముగా నున్నదో చూడుడు. నాజన్మలో నింత సుందరమైనది వేఱొకటి జూడలేదుసుమండీ' యనెను. దానికి నవ్వుకొనుచు ప్రేమసింగు 'సుగుణా పల్లెటూరితనమున్న నిదియేసుమా. ఉదయపురికోటలో మాకు నుండుచున్న తివాసీల ముందర యిది యేపాటిది' అని మందహాసము జేసెను. సుగుణకది కష్టముగా దోచెను. తన నాథునికిని తనకును ఐశ్వర్యములో నెంతయో తారతమ్యమున్నదనియు, అట్టిస్థితి యందు ఆతనిని రంజింపచేయుట చాల కష్టమనియు, మిక్కిలి ఖేదపడ జొచ్చెను. ఎట్లైనను, ఆతనిని రంజింపజేయుట ఆమె యుద్దేశ్యము.

ఆతని మెప్పును బడయుటే ఆమె సంకల్పము. ఆతనికి తగిన యర్ధాంగి ననిపించుకొనుటే ఆమె యాశయము.

ఒకనాడు హోటలునుండి ప్రేమసింగొక శ్రీరాన్నము మాదిరి ఫలహారమును దెచ్చి సుగుణకిచ్చెను. సుగుణ దానిని తినుటకు యేదో పనిమీద కొంత యాలసించెను. అంతలోనది చల్లారెను. ఆసినప ఆమె దానిని తీసుకొని చేతితో తినుచుండెను. ఇంతలో నేదో పుస్తకము చదువుకొనుచు, సుగుణా యని పిలుచుచు ప్రేమసింగామె యెదుటికి వచ్చి చూచెను. అంత మిక్కిలి ఆశ్చర్యపడుచు, అయ్యో- సుగుణా యిదేమి ప్రారబ్ధము అని నిశ్చేష్టుడై పలికెను.

సుగుణ నిర్విణ్ణురాలై, చల్లారినపిమ్మట నాఫలహారమును తాను దినుచుండుటచే [illegible] భర్త కోపించెదనుకొని, వణకుచు, నాథా, తప్పే, [illegible] క్షమించవలెనెను.

ప్రేమసింగామె దగ్గరకువచ్చి- వెర్రిదానా, ఆలస్యము మాట యుండనిమ్ము యిదేమి! ఈఫలహారము చేతితో తినుచున్నావు దీనిలోవలనా అయ్యో, [illegible], సుగుణా యిక ముందెన్నడును యిట్లు [illegible] [illegible]. సుగుణయు భయకంపితురాలై [illegible], యిక నెన్నడును యిట్లు జేయను. తప్పు [illegible] [illegible]. క్షమించుడు' అని జవాబిచ్చెను.

[illegible] [illegible], [illegible] [illegible] లోను, [illegible] లోను, త[illegible] లోను, [illegible] లోను, అందములోను, నవనాగరిక [illegible] లోను, సుగుణ చాల వెనుకంజ వేసె నని ప్రేమసింగు [illegible] చెప్పెను. [illegible] లుగ [illegible] [illegible]. నాగు చిన్నప్పటి నుండి యు [illegible] [illegible]. అందుచే మీ [illegible] యింతవరకు నాకలవడలేదు. ప్రాణేశ్వరా! మీచిత్తమువచ్చినట్లిక ముందు మెలంగెదను.

అని అతి నమ్రతతో నామె జవాబిచ్చుచుండెడిది. దానికి ప్రేమసింగెంతయు ముచ్చటపడి, 'సుగుణా! చదువున నిట్లుంటిని గాని నీయంత యందకత్తెయు, విధేయురాలును నాకు భార్యయౌట కన్న వేఱు భాగ్యమేమున్నది? నీవనువల్లు క్రమముగా, నీ యత్తవారి స్థితిగతుల ననుసరించి, కొన్ని నడవడికలు నేర్చుకొనవచ్చును.

ప్రేమసింగు తండ్రి, తాతలనుండియు జమీందారు స్థితిలో నుండుటచే, దారిద్ర్యమన నేమో కన్నార జూచియెఱుగడు. పుస్తకములలో వ్రాసియున్నచో నేదో యా విషయమై చదివెడివాడే గాని, కేవలము బీదతనమున నిల్లాడుపని యెఱుగడు. రూపరేఖావిలాసములందు సంపూర్ణత్వము నొందినను, అలవాటులందును, కొన్నికొన్ని చర్యలందును, దారిద్ర్యలక్షణములు సుగుణయందాతని కగుపించినవి. ఆమెయందే యిట్టి నెర్లో అగుపడుచుండు ఆమె తలితండ్రులందును నెవరుగుణము లెక్కువ నెన్ని యుండునో యని ప్రేమసింగు తన యత్తవారింటిని గూర్చి తలపోయుచుండెను.

ఒకనాడాతడు తన భార్యతో 'సుగుణా! ఆ గ్రామము పూర్తిగా జూచితిమి. ఇచ్చటినుండి యిక ప్రక్కనే తిన్నగా మీపుట్టింటికి బోవ సంకల్పించుచున్నది. నీ యభిప్రాయమేమనెదవు. సుగుణకామాట యనగనే యెంతో దైన్యము మనస్సులో నేర్పడెను. తన పుట్టినిల్లు యిట్టి సుకుమారుడగు నపుత్రున కెట్లు స్వాగత మీయగలదు? వారి బీదదశకు తోడు తన తలిదండ్రు లీతని నేవిధముగ సన్మానింపగలరు? వారి దారిద్ర్యమును కన్నార జూచినచో, తన యందును గూడ గౌరవము పోవునేమో అయోగ్యమైనదా, యేమని సమాధానము చెప్పగలను?' అని పరిపరివిధముల చింతింప దొడగెను. ఏమైనను, భర్తకోరికకు వ్యతిరిక్తమేల చెప్పవలెనని తన సమ్మతిని దెల్పుచు 'నానా! అత్తవారిల్లని మీరెంతయో ఆప్యాయముగ నచ్చ

[illegible] భో[illegible]రుచునా రు. అంతన్న నిష్ఠురముకన్న నాది నిష్ఠురము [illegible] తిరి[illegible] [illegible] చేయుచుంటిని. నాతలిదండ్రులు గర్భదరి ద్రులు. వారిలో [illegible] [illegible]యెన్నని యుండును విూరవిసహింప గలరాయని సందే[illegible].

ప్రే—[illegible] పెం[illegible]దానవు. దారిద్ర్యము మాత్రము దైవఘ్నతముగా[illegible] [illegible] మహారాజు [illegible] నాకట్టి జంకియు లేదు. [illegible] ను [illegible] [illegible] చేయుట [illegible] [illegible]. [illegible] వివాహము [illegible] [illegible] సమయమున, [illegible] నేనే [illegible] భయపడను. [illegible] తన [illegible] [illegible] [illegible]. [illegible] తన చిన్న [illegible] [illegible] యిచ్చెను. [illegible] హృ[illegible] [illegible] [illegible] దే?

[illegible] [illegible] [illegible] [illegible] లాకు[illegible] తన యు[illegible] [illegible] [illegible]. [illegible] ప్రేమపెర[illegible] ము[illegible] లో నో[illegible].

సుగు[illegible] [illegible] [illegible] ప్రేమించినది. వారి[illegible] వివాహము [illegible] [illegible] [illegible]. భర్త చెప్పిన దామెకు [illegible] [illegible] [illegible] [illegible]లభించుటను బ్ర[illegible]చుచు, [illegible] [illegible] [illegible].

ప్రే—సు[illegible]! [illegible] 2, 3 [illegible] [illegible] చేర గలము.

సు—(స[illegible] [illegible] మీరు [illegible] [illegible]?

ప్రే—[illegible] [illegible] [illegible] [illegible]

సు—నాథా! [illegible] [illegible] [illegible] [illegible] గూడ మావారి [illegible] నాకిష్టములేదు. [illegible] నాతలిదండ్రుల

యందు నాకు ప్రేమసామ్యమని యెంచెదరేమో? ఇచ్చట నీకు తగిన గౌరవములు జరుగవేమో యని భయపడుచు, మిమ్ముల నక్కడకు బోవలదని చెప్పి మీకొఱకై నేను రానవసరించితిని.

ప్రే—అట్టి భయమేమియు నక్కఱలేదు. మనము తప్పక వెళ్ళుదము. కాని నేను ముఖ్యమగు విషయము చెప్పుచుంటిని. నా పేరు గాని, నా ప్రతిగతులను గూర్చికాని నీవాతనితో నేమియు జెప్పవలదు. కొలది కాలములో సేనాధిపతి యుద్యోగము రాగలదని మాత్రము చెప్పుము. ఇది చాల ముఖ్యవిషయము. మఱువకుము సుమీ.

సు—మీ యాజ్ఞను జవదాటనంత నెఱవేర్తును. అట్లనే కానిండు.

ప్రే—సరికాని, నా పేరడుగ నేమనెదవు?

సు—నాకేమియు స్ఫురించుట లేదు. మీరే తెలుపు!

ప్రే—'కృష్ణసింగు' అని చెప్పిన చాలునా?

సు—ప్రేమలో 'రాణా' సమ్యేనువలెను. మీ నామము మీరు సార్థకము పఱచుకొనుడు.

ప్రేమసింగు తన మాటలను సెంతవఱకు సార్థకపఱచుకొనెనో ముందుముందు పాఠకులే గ్రహింతురు గాక.

ఆఱవప్రకరణము
ఔదార్యము

'కాండ్వా' అనునదొక చిన్న పట్టణము. సుగుణ తండ్రియగు విశ్వనాథు తండ్రితాతలనుండియు నా గ్రామము స్వగ్రామమగుటచే, నదియే తాను బాడ నివాసముగ నేర్పరచుకొనెను.

విశ్వనాథు యెక్కువ విద్యావంతుడు కాకపోయినను, తగుమాత్రము సహజవివేకము గలిగియుండెను. గ్రామమునందు తగు పెద్ద మనుష్యుడను పేరు సంపాదించెను.

ఆతనికి గొప్పఆస్తి యేకప్పుడుండినను ప్రస్తుతమది చాలవరకు క్షీణించి, 2, 3, యకరముల భూమిమాత్రము మిగిలియుండెను. దాని నాతడు విడువక తానే స్వయముగ దున్నుకొనుచు కుటుంబము పోషించుకొనుచుండెను. దీనికి తోడు తీరికయైనప్పుడు నలుగురైదుగురు పిల్లలను ప్రోగుచేసి అక్షరజ్ఞానమును నేర్పుచు వారి తండ్రులిచ్చిన స్వల్పజీతములను పుచ్చుకొనుచుండును.

విశ్వనాథునకు నలుగురు పిల్లలు. అందు ఒకడు మొగపిల్లవాడును మిగిలిన ముగ్గురును ఆడపిల్లలును, వారిలో మొదటిది సుగుణ. ఆమె తరువాత సుశీల, ఆఖరుపిల్ల విమల. [illegible]ములకు దోడు పిల్లలుకూడ నలుగురుండుటచే విశ్వనాథుని సంసారభారము మిక్కుటముగ దోచుచుండెడిది. కాని, మిక్కిలి శాంతమును, ఓరిమియు గలవాడగుటచే, తనపిల్లలే తనభాగ్యమని తలంచుచు, యెంతకొంచెము దోచినను ఒకవిధముగ సంతృప్తితో కాలము గడుపుచుండెను.

ఆతనిభార్య పేరమ్మ భర్తయందు మిక్కిలి యనురాగము గలదియే యైనను, ఆతని పట్ల తప్పులనుజూచి దిద్దుటకు యత్నించుచుండు నలవాటుగలది. ఆమె యుద్దేశ్యములో నాతడే పెద్దపట్టణమైన జేరిన బాగుపడునని యుండెను. ఈయనాది జీవితములో తృప్తిపడుచు విడగిక మనుభవించుటకన్న నేదో యొకపని జూచుకొనుటకై పట్టణవాస మేల చేయరాదని ప్రశ్నించుచుండెడిది. నాగరికత కూడ కొంత యలవాటులేని జన్మవృధయని యెంచుచు, భర్త పల్లెటూరి వేషమునకు మిక్కిలి గసిరుచుండును. ఏదియెట్లున్నను దాంపత్యమునందే విధమైన లోటునులేదనియే చెప్పవచ్చును.

సుశీల మిక్కిలిజాణ, నవనాగరికత బాగుగ నలవాటుపడిన కన్య ముఖ్యముగా కట్టుబట్టలు పరిశుభ్రమైనవి అందమైనవి కావలెనని కోరుచుండును. కట్టువంను, బొట్టువంను సమకాలికులకే మాత్రము దీసిపోను. యెక్కువవిద్య సంపాదించుటను, ధనసమృద్ధి లేకున్నను, ఈమునకు మించిన జ్ఞానమొను లేకపోలేదు. కొంతవరకు స్కూలు చదువునేర్చిన సుగుణకన్న, ప్రపంచజ్ఞానమునందు సుశీలయే అధికురాలని చెప్పవలెను.

విమల సరళస్వభావముగలది. మాటల పొందిక వినయస్వభావము, ఓరిమి, సంతృప్తి మొదలగు సుగుణము లామె యందుండెను. సుశీల యిటికావలెను అవి కావలెనని పెట్టుపోరులకు, తానష్టమువచ్చి, చిన్నదైనను, అక్కకెన్నియో నీతులు బోధించుచుండెను.

సుగుణా ప్రేమసింగులు కాంపునకు వచ్చుటకు మును విశ్వనాధుకు తెలియపరచిరి. వారు వచ్చెదరని తెలియగనే, విశ్వనాధుని యింట నందరును సంతోష సాగరమున నోలలాడుచుండిరి. క్రొత్త యల్లుడు వచ్చుచుండెనని సుమున, పిల్లలకందరికి నూతనవస్త్రములు గట్టి, యిల్లంతయు నలికించి ముగ్గులు పెట్టించెను. ఉన్నంతలో నెంతో శోభాయమానముగ నలంకరించెను.

విశ్వనాధు—స్త్రీలెంతకైన సాహసులు. కూతురు స్వయం రాజ్యమనున్ను తనయిష్టమువచ్చినవానిని పెండ్లియాడుట, తల్లిగారు, క్రొత్తయల్లుని రాకకై యువ్విళ్ళూరుట ! చాలసరసముగా నున్నది. అనిభార్యతో సల్లాపము లాడబోచ్చెను. అంతకుమున ‘ మీమాటలకేమిలెండు’ అత్త మంచి వేముతీపియునా, అనునల్లు, యెంతకష్టపడి, యెంతగౌరవించి సన్మానించినను, నామంచి నాయల్లున కగపడునా? అవి యెక్కడిమాటలు మగవారంత కృతఘ్నులు ఆడవారుకానేరరు” అనిభర్తకు సమాధానమిచ్చెను. అంతసుశీల, అమ్మా- యిల్లింతశృంగా

రించి, అల్లునికొరకువచ్చిరాయుచు స్వాగత మిచ్చెను, భావకృష్ణ నడిన దో, పోనిమ్ము. మనమేమి చేయుదుము? అతనిగొప్ప అతనిది. మనగొప్ప మనది.

విమల - అక్కా--అట్లనకే-వారువచ్చువేళ్ళైనది ఇదిగో బండి చప్పుడు వినవచ్చుచున్నదే 'అని అతిత్రొందరగ' వీధిగుమ్మముకడకు పరుగెత్తెను.

ఈలోపున మిగిలినవారందరును, సుగుణయును, ఆమెభర్తయును యేర్పాటుచేసినగదిలో నొక తివాసిని, రెండుకుర్చీలను వైచిరి. సుమతి టీ; బిస్కట్లు మొదలగు టిఫిను పదార్థములు లోనకు కుర్చీపీటపై నమర్చెను. ఒకసెంటుబుడ్డియును, ఒకతువ్వాలును చిలుకకొయ్యపై నుంచెను. ఇంతలో, వీధిగుమ్మమువొద్దనుండి నూతనవధూవరులు, విమల ముందురాగా, లోనప్రవేశించిరి. సుగుణ తల్లిసుజూడగనే కౌగలించుకొని ముద్దుపెట్టెను విశ్వనాథుడును, సుమతియును, ప్రేమపూర్వకమైన పిలువడము స్పష్టపడ నమస్కరించెను. విశ్వనాథ్ లోని యుత్సాహము చేయుచు పైకి గమనించుచుండెను. సుమతి మాత్రమా సందా మృతముకు తనివిదీరగోలుము, తనయుల్ని, యింకేమి విలాసాములను, ప్రక్కలకు మురిసిపోవుచు, అడుగడుగు గుర్తుగున్నట్లు, పరామర్శించెను. అంత సుగుణ తల్లితో, అమ్మా నేను చేసినపనికి నీవును నాన్నగారికని యెంతకోపమువచ్చినదోయని జడియు చుంటిని. నిజముగా మీకాగ్రహము కలిగెనా!

కాముడు—తల్లి! యింతయు నీయదృష్టమే కాని నేనుచేసిందు కాదు. ఇంతకును, చిన్నప్పుడు కామునిగదా! ముక్కుయుక్తయైన నీవు నీనుగనిని వెదకి తెచ్చుకొంటివి గదా! అని ఆనందభాష్పములు జలజలరాల, కోడలినిపట్టి చెప్పక చెప్పుమన్న ముద్దుగా ముగ్గురు ఆనందాశ్చర్యములలో పిలు చిక్కనపుత్త్రుల జూచుచుండెను.

సుగుణ తల్లికిన్ని నమస్కరించి తండ్రియొద్దకు బోయి 'నాన్న గారు నాతప్పుక్షమించ ప్రార్థించుచున్నా'నని కళ్ళనుండి యశ్రువులు రాల నాతని కాళ్ళుబట్టెను. శ్రీనాథు తక్షణమామెను లేవనెత్తి 'అమ్మా! మునుపట నీవెట్టివానిని పెండ్లియాడితివో, మంచిచెడ్డలరసితివో లేదో యని మిక్కిలి వగచినమాట నిజమే కాని, యిట్టి సుకుమారుని, వినయస్వభావుని, సద్గుణుని చేపట్టి నీవును, నిన్నుబట్టి మేమును సాటిలేని యదృష్టవంతులము. అని యల్లునివైపు దిరిగి 'నాయనా కృష్ణసింగూ! స్వయంవరముగ నిన్ను ప్రేమించి పెండ్లియాడిన యీ సుగుణ నాకుమార్తె. ఈయమయందే నేను లోపమున్నయెడల నన్నిటిని మన్నింప ప్రార్థించుచుంటిని' యని తన దారిద్ర్యమును గూర్చియు అశక్తతను గూర్చియు ప్రసంగించుచు సమ్మానములో లోటేమైననున్నవి లెక్కచేయక మన్నింపవలెనని గోరెను.

అంతట సుశీల ముసిముసి నవ్వుచు —'అక్కా! గొంతగడుసుదానవే-మా కెవ్వరికి [illegible] బావగారిని పట్టుకొని తీసికొనివచ్చితివా? నాకే తెలియు. నాపెండ్లికి నిన్ను పిలిచినవో నన్ను పేరున పిలువకు.

అంతలో చిన్నవాడు పరుగున వచ్చి తల్లితో 'అమ్మా! ఆయనెవ్వరే? సుగుణక్కతో వచ్చారేమే?' యని తన యజ్ఞానమును తెలియపరచుచు బలికిన నందరు నొకరితోనొకరు నవ్వుకొనిరి.

అంత సుమతి 'నాయనా ఆయన నీకు బావగారు. సుగుణక్క పెనిమిటి. నువ్వు ఆయనకు దణ్ణము పెట్టాలి. తెలిసిందా?

బాలుడు—సుగుణక్క-ఏమిటమ్మా అతి కొత్తగ నున్నావు

సుమతి పెనిమిటి

బాలుడు—అంటే?

—భర్త యన్నమాట మొగుడు అనిన బాగుగ నుండెడి సమయమున [illegible] చెప్పవలసివచ్చెను. కాని ఆబాలునికి అర్థము తెలి

యుక, తిరిగి ప్రశ్నించెను. వెంటనే సుశీల బిగ్గరగా నవ్వెను - 'వెధవన్నా- సుగుణక్క మొగుడురా ఆయన' అని వ్రాలుకొనెను. బాలుడు మాటపట్టుకొని, 'సుగుణక్క మొగుడా?-ఆఁ? యిప్పుడు తెలిసిందిలే' యని తన దారిని తానుబోయెను.

ఇట్లా బాలవృద్ధులచే సన్మానింపబడు ప్రేమసింగు మనస్సెట్లుండెనో వర్ణించుట యోజింపవలసియున్నది.

అత్తవారింటికి వచ్చినప్పుడు ప్రేమసింగెంతో ముచ్చటపడెను. ఇప్పుడును, ఆ సంతోషము ప్రాప్తిగ సహించలేదు. వారి కుటుంబము చూచుట కాహ్లాదకరముగ నుండెను. సిరిలేకున్ననేమి? సంపదగలదు గదా, యని యొకవిధమగు తృప్తినొందెను సుగుణ తన చెల్లెండ్రకన్నను స్ఫురద్రూపి. వారికన్నను మిన్నయే కావున ఆవిషయమునగూడ నొకవిధమగు తృప్తి అతనికిగలెను.

ఇకయిల్లు, 'ప్రేమా! యీపూరింటిలో ఏరీతి కాపురము జేయగల్గుచుంటివో? నాకొక [illegible] యొంతసొంపుగ నలంకరించినను, ఆబ్బా, ఆగదియేమి? ఇరుకుచిన్నగదిలోనెట్లు? యెట్లువ్రాసిరితీసుకొనుట? ఆకొంచెపు [illegible] యెత్తుగనున్నను కొంత నయమేకదా? ఓహో, [illegible] నులక మంచములు [illegible] రుండుట! ఎంతచదువుకొన్ననేమి? స్నాన భవనములు [illegible] దారిద్ర్యమన్న నిట్టిదా?

ఇట్టి ఆలోచనలలో మునిగి తేలుచున్న ప్రేమసింగునకడకు సుగుణ ఫలహారములు తీసుకొనివచ్చి, సుగుణచే నందించెను. అందు ప్రేమసింగు జన్మలో, కని, విని చవిచూడని రొట్టెలు పానీయములు నుండెను.

ప్రేమసింగునకవి నచ్చకనే, కడుపులో త్రిప్పుపుట్టెను. భార్యను సంజ్ఞచేసి గదిలోనికి రమ్మనెను. లోనికేగినపిదప నామెతో "సుగుణా-ఇవేమియు నాకక్కరలేదు. యింటిలో నిక నొక్కపొద్దు

గంటకన్న నిలబడలేదు. నన్ను మన్నించి ఇవి తీసికొనిపొమ్ము. అబ్బా-ఈపొగ యెక్కడిది? ఆవంటింటిలో నుండియేనా?'' అని మిక్కిలి దీనముగ బల్కెను. అంతనామె 'నాథా మీరిట్టి చిక్కులు పడవలసి యుండురని, నేను మొదటనే చెప్పితినిగదా? ఏమిచేయుదును?

ప్రే—నీవేమియు చేయనక్కరలేదు. ఈనాటి రాత్రికి నేను హోటలునకు బోయి భుజించెదను. నీవేమియు ననుకొనకుము. మీవారు నాకెంతయు నాప్తులు. వారిమీద నేద్వేషమును నాకు లేదు. ఏమందువు?

సుగుణకు వన్నను ప్రేమను గుప్పించినట్లుండెను. మొదటనే యింతవరకు వచ్చునని ఆమె యెరిగియుండినచో భర్తతో తన పుట్టింటికి వచ్చుట కిష్టములేకపోయెను. తనవారి దారిద్ర్యమునుబట్టి తనయందుగూడ నసహ్యభావము భర్తకు జనించునేమో యని యొక జంకు ఆమెను మిక్కుటముగా బాధించుచుండెను.

ప్రేమపతిని, పుట్టినింటికి వచ్చుటలో వారి పరిస్థితులను కన్నారగాంచి సానుభూతి చూపవలెనని యుద్దేశ్యపడెను కాని తాను మాత్రమచ్చట నిలువగాని, భోజనము చేయగాని వీలు కలుగకుండునని ఆత డెరుగడు.

భార్యవల్ల బహిష్కారమును చెందినవాడై పొమ్మని ఆజ్ఞాపించినవాడై తాను గదినుండి యావలకు వచ్చెను. అచ్చట నొక చాపపై కూర్చున్న మామగారిని గాంచి 'అయ్యా - మిమ్ములనందరను జూచుటచే నేను సంతోషానందమును పొందితిని. నా ఆనందమును మాటలచే నాకు దెల్పుట సాధ్యముగా లేదు. మీకు జూడవలయునని యుండెను. దరిద్రతయనునది చాల కష్టమైనది. మీ సంపత్తికి సరియగు సిరికూడనున్నచో మీయంత సన్మానితులెవ్వరును లేరు. కానిండు. నేను నాశక్తికొలది నెల నెలకు పది రూపాయలు మీ కుటుంబమునకు పంపెడి యేర్పాటు చేయుచున్నాను. దానిని గూర్చి మీరు వేరువిధముగా నాలోచించక స్వీకరింప బ్రార్థించుచుంటిన' నెను.

ఈమాట ప్రేమించిన నముపగనే, భగవంతుడే కేవలము వారియెుక్క సాక్షాత్కరించి, వారిపై జాలిచే నింత యుపాధి కలుగ జేసెనని సంతసించిరి. మాసుమిడాసిని విశ్వాసా ధానంద బాష్పములతో తన కృతజ్ఞత ననేకవిధముల జెప్పెను. కుముద మొగము ప్రకాశమాన మయ్యెను. జరిగిన వారికిట్టి యుపకారమును జేసిన మహనీయుడెంత ధనవంతుడో యని వారిలో వారనుకొనిరి.

ఆసంతోషములో, సుశీల సుగుణను ప్రక్కకుపిలిచి 'అక్కా వివాహమునకు తర్వాత నాన్నగారికి నెలకు 20 రూపాయలు ఇచ్చెదమనగా, ... యెంతో కుతూహలముగ బ్రతికెను. కాని తన ... భర్త పేరుగాని, అసలు పేరునుగాని వారెవ్వరి కేని చెప్పని ... చే గ్రహించుటచే సుగుణ ... చెను.

ఇంతలో ... సుగుణ గదిలోనికి బోయెను. అంత ప్రేమతో 'సుగుణా! నీవు ... సంగతిని గూర్చి యే మాలోచించితివి?' అనెను.

'నాథా! ... నేనే చెప్పించి, ... మావారికి ... ఇచ్చిన ... యున్నదిగదా? ... శరీరమును ... లేనిచో ... నాశమును ... మనెను.

రాత్రి భోజనమైన బూటకమును ప్రేమపింపు వారుచుట్టు ... పూలరాలికి ... ఆ ... జేసిన ... సమయమున ... తన ... అను యుత్సాహము ... భాగము కలిగించి ... సుశీల ... సవ్వడిలేకుండ నడిపించక కాలముగడుపు చుండెను.

‘ కాకా! మీ మామయన యెంత ఆగర్భశ్రీమంతుడే? పాటలు తిండి యింతకంటె బాగుండును కాబోలును. నేను జమీందారువంటి వానిని పెండ్లిజేసికొన్నను, నా భర్తను పంపుకొని, నా పుట్టింటికి వచ్చినచో, వేఱుకోటకు తిండికి బంపునుగా!’

సుగుణ ఆమాటలవిని యేమియు ననలేక, తల్లితో తనభర్త స్థితినిగూర్చి నిజముగ నతడొక జమీకి అధికారి యని చెప్పుదమనుకొనెను కాని ఆసంగతి గోప్యముగ నుంచుటవరకే భర్త వాగ్దానము చేయుటచే నట్లు చెప్పలేకపోయెను.

ఇంతలో తనతమ్ముడు దగ్గరకువచ్చి ‘అక్కా! నీ మొగుడేడీ? నీమొగుడు మంచివాడు కాడే, నాతో మాట్లాడడేమి?’

ఇట్టిమాటలు నవ్వులాటలకైనను, విస్మయమునకైనను తన చెల్లెలుగాని, తమ్ముడుగాని అన్నచో నవి సుగుణ కినుకగొలుపుచుండెడివి.

రాత్రి యెనిమిదవ ప్రహరమువరకు [illegible]సముజేసి, యాపూట నొక యుగమువలె గడిపెను.

ఆఱవ ప్రకరణము

పునఃప్రయాణము

‘ అగుచో, ఈవేళనే బోవలయునా?’

‘ ఔను. తప్పకుండబోవలెను.’

‘ ఏమి? నన్నుకూడ మీతో నేలగొనిపోకూడదు ?

‘ సుగుణా నీవేమన్ననుసరే! నేను చెప్పితిని కాదా? ఒక సంవత్సరమైనను గడపవలెను. నిన్ను మాయింటికి తీసుకొనివెళ్ళుటకు ముందు అందుచే నేను బోయివత్తును.’

'నాధా- మిమ్ములను వదలి నేనుండగలుగుదునా? అబ్బ ఎన్నాళ్ళకు నేటికదా తిరిగి మనమొకరినొకరు కలసికొనుట."

'నీవేమియు నావిషయమై బెంగపెట్టుకొననక్కరలేదు. నేను ద్యోగమునకు ప్రయత్నము చేయుచుంటినికదా. రేపో మాపో సిద్ధింపఁ బోవలెను. మీవారిదగ్గరనే యుంటివికదా, నేనుకూడ నుదయపురికిపోయి మావాళ్ళను జూచి అచ్చటనుండి బయలుదేరి తిన్నగ సైన్యాధిపతినొద్దకు పోవలెను.

"వుత్తరములు వ్రాసెదను, తరుచు వ్రాయుచుండురు గదా?

'తప్పక వ్రాసెదను. నీకేవిషయమును కావలసినను నాకు వ్రాయుము వెంటనే జవాబువ్రాసెదను.'

నాడే ప్రమదుండును తన తల్లిదండ్రులను జూచుటకై యుదయపురికి బయనమయ్యెను. సుగుణ తనభర్తను వదలుటకు చెప్పలేని దుఃఖము నొందెను. మరియొక కొన్నాళ్ళుండవలసినదిగా. యింటిల్లిపాదియు నాతని గోరిరి. కాని, ప్రమదుండు, చాలకాలమై స్వగ్రామము వదలియుండుటచేతను, కాంతాపతి తలిసినవపతి గాకపోవుటచేతను, సైన్యాధికారోద్యోగమునకు చేయుచున్న ప్రయత్నములు సల్పుచుండుటచేతను, ఆగుటకు వలనుపడదని సమాధానము జెప్పెను. అంత సుశీల, బావగారియొద్దకువచ్చి, 'బావగారికి పూర్ణ యుల్లసమున్నను, మేమున్నను చాలగష్టముగ నున్నట్లున్నది గాబోలు. నాకు [illegible] నాగియుండక బోవుచుంటిరనెను. అంతె సరేను, సుశీలా ఎక్కడకు పోగలను. సదుపాయము బడుచుంటిని. తిరిగివచ్చినప్పుడు నీయిష్టము వచ్చినంతకాలము నీతో నుండునులే? ఆమాటను సరిగ వినుమల 'ఓ' 'అప్పుడు మీరువచ్చినను, ఈనిక నాతో [illegible] లుకరుండకు తప్పదట్లు తాను కూడ నొప్పుకొన [illegible] మగనుకదా?

ఈమాటకతడు నవ్వుకొని పోనీ, విమలా - నీవుందువుకదా, నీతో కాలక్షేపము చేసికొందునులే.'

ఇట్లు పోబోవుటకుముందు, మహేంద్రతో సల్లాపములాడి, ప్రేమసింగు కాండ్వాను విడిచిపోయెను.

ప్రేమసింగు తమయింటనిక రెండుమూడురోజులుండినబాగుండు నని, ఆడపిల్లలకందరకును, స్వాభావికముగ, సుగుణకును, తోచెను గాని, పెద్ద వాళ్ళిద్దరకును, అందును ముఖ్యముగ, విశ్వనాధుకు ఆవిధ ముగ దోచలేదు. దగ్గాయువకుడగు క్రొత్తయల్లుడింటికివచ్చినప్పుడు తమదారిద్ర్యమున్నదున్నట్లుగ వెల్లబుచ్చుకొనక కొంతవరకు గప్పిపు చ్చుకొనుటలోని కష్టనిష్ఠురము లాతనికి తెలియును. అందువలన, అల్లుడెంతత్వరితముగ తనను విడిచిపోయిన యాతనికి మనోకలాగున నేమియు చింతగలుగలేదు. కుముదిని మాత్రము, అల్లుడు మరిరెండు నాళ్ళుండిన బాగుండెడిదని దోచెను. కాని అతనికి తెగస ససపతి వా డులు, గూర్చలేక బోవుటచే, నతడు పోవలసివచ్చుట సహజమేయని తృప్తిజెందెను. అంతసుశీల

'అక్కా, బావ, వెళ్ళునప్పుడు నీకొక్క ముద్దయిన నీయలేదేమే? యని శూలమువంటిమాట సుగుణతో ననెను. దానిలో కొంత సత్యమున్నదని లోన భావించినను, సుగుణ కది కష్టముగ దోచి 'ఏమేసుశీలా - మానారు నీకేమియు వచ్చినారుకారే? మాటమా టకు ఆయనలో ల్లించుచున్నావు? నాకెంత కష్టముగా నుండెనో నీకుదెలి యునా, పోనీలెమ్ము. అనుటయు, సుశీల, కాదే అక్కా, వెళ్ళేట ప్పుడు మాయందరితోడను చెప్పినే కాని నాతోచెప్పలేదుకాదటే? అది సమంజసమందువా?

రహస్యముగా నాయొక్క, తాను బోవునప్పుడు ప్రేమసింగు, చెప్పినది సుశీలకు తెలియదని? సుగుణయెఱుగును గావున నామాటకు నొచ్చుకొనక 'సుశీలా' పోనిద్దూ, ఒకవేళ మరచిపోయిరేమో అది యొక పెద్దతప్పటే?

సు—అబ్బా-ఎంత సహాసగుణమే! నాకే పెళ్లైనచో నా? మగడు నాకు దాసుడు కావలదా?

ఈప్రస్తావన కొంతవరకు సుగుణను నొప్పింపజేసెను. భర్తను విడువవలసివచ్చి యానాడామెకు, ఆహారము నందిచ్ఛలేకుండెను. ఒంటరిగ తనగదిలోనికి బోయి, యతి దీనగతిలోని వియోగ దుఃఖమును పైకివెడలగక్కుకొనుచుండెను.

' ఆహా నాథుడు తిరిగి యెన్నాళ్ళకువచ్చునోకదా? ఇదియేమి యీాసుశీలమాటలు? నిజముగ నాతో తానాఖరుసారి యిల్లువిడిచివెళ్ళనప్పుడు చెప్పనేలేదే? పైకెంతసహజముగ మాట్లాడినను, ప్రియాప్రేయసీయని నోరారబిలువలేక పోయెగా! ఇదంతయు నిజమగు ప్రేమా-కపటపుప్రేమా? (ఆలోచించి) అట్లనుకొనుటేల? యీాయిల్లు విడిచిన నిముసమువరకును, యెంతో ప్రేమగా మాట్లాడెనుగా ఏమియీాసంభ్రమ? నానాథుని హృదయము సరళమైనది. నాకన్న నతని కిష్టులెవ్వరును లేరని నేనెరుగుదును. అట్టిచో నిర్హేతుక సంశయములేల? చిన్నదానిమాటను పాటించి, నాభర్తపై లోలెంచు టెందులకు?

ఏడవ ప్రకరణము.

పశ్చాత్తాపము.

ప్రేమసింగు కాండ్వాను వదలినపిమ్మట స్వేచ్ఛ నొందినట్లు సంతసించెను. యమలోకమునుండి ఈవల బడితి ననుకొనెను. అత్తవారి యెడల నాతనికి గౌరవముకన్న జాలియు, నెనరును యెక్కువగ నుండెను. ఆకారణముచేతనే విశ్వనాథునకు నెలకు 20 రూపాయీల యుపాధి

కలుగజేసెను. వారియింట భుజించుటకుసైతం మాతనొల్లకుండుటకు నిజముగ వారి పేదరికమే కారణము. ఏవిషయమునందును వారికి నాతనికి పోలిక లేదనుట నిర్వివాదాంశము. అత్తవారింట భుజించుటకునైన ఓర్వలేకపోయెనే యని కొందరాశ్చర్య పడవచ్చును. కాని, కొన్నిలక్షల లాదాయమువచ్చు నెస్టేటుకు అధికారి యగు ప్రేమసింగట్లు చేయలేకపోవుటలో నాశ్చర్యము లేదు. అట్లయిన నాతని కుదోద్యోగ మేలనని మఱికొంద రనుకొనవచ్చును యని కేవలము గౌరవమునకే గాని దానివల్లను లబ్ధికై యెంతమాత్రమును కాదు. ఇంతకును ప్రేమసింగుకు అత్తవారిపై నభిమానము లేకుండుటకు గొప్పకారణమేమియు నగుపింపదు. సుగుణను వివాహమాడుట కేవలము కాకతాళీయము. తలవని తలంపు. విధిప్రేరితము. ఆమె సుగుణములను కూడ నాతడు పరిశీలించలేదు. ఆమె సౌందర్యవతియని మాత్రమూహనికి తట్టెను. తట్టినంతమాత్రమున మోహములో చిక్కినా యనిన నదియు జరుగ లేదు. ఇక తానామెను ప్రేమింపకుండగనే షికారుకై, విలాసమునకై యేగి, కృష్ణధారకు గొంపోయెనని యనుకొనవచ్చును. అదియు కేవలము జాలివిషయమే. ప్రేమసింగు హృదయము నవనీతము. పరుల దుఃఖముల జూచి యోర్వలేనివాడు. పరోపకారపారీణుడు. అట్టి యాతనితో నొక పేదకన్య, తనజీవితములో స్వేచ్ఛ,సుఖము యనునవేవియో, ఒక్క దినమైన నెఱుగనని యాతనితో వాపుచ్చు నాతడామె పలుకులకు జాలినొంది, అట్టి స్వేచ్ఛాసౌఖ్యముల నొకసారి యామెకు గూర్చుటకు దీసుకుపోయెను. దాన, విధివశమున సకాలమునకామె యింటికి జేర్పలేపోవుటయు, నందువలన నామెకు ఆ జన్మాంతము నపవాదు రానైయుండుటయు, నానింద నెట్లైన బాపుటయే తన పరమావధి యని యెంచి ప్రేమసింగు సుగుణను పెండ్లాడెను.

ఇక ప్రస్తుతాంశము. ప్రేమసింగట్లు కాండ్వాను వదలినవాడై నేరుగ నుదయపురికి జేరెను.

ఉదయపురిచరిత్రాత్మకమైన పట్టణము. అందున్నతమైనకోట గలదు. ఆకోట కధికారియే ప్రేమసింగు. తండ్రి, జయసింగు. జయసింగునకు యెస్టేటుపై 2 లక్షలురాబడి వచ్చును. ఆతని కిద్దరాడపిల్లలును ఒక్కడే, కుమారుడును కుమారునాంగ్లవిద్యా ప్రవీణునిగజేసి, సేనానాయకత్వముకై బంపవలెనని మిక్కిలిగోరి దానికనలయు విద్యకై ప్రసాదు నొద్దకు బంపెను. నేటికి ప్రేమసింగు నాతడుజూచి, 1 యేటి మీద నొక మాసమయ్యెను. తనతో జెప్పకుండగనే ఢిల్లీ, ఆగ్రాము న్నగునవి జూడబోయెనని మనస్సులో కొంతవఱకు గినిసెను గాని, యౌవనదశయందు కొంతవఱకట్టి యుత్సాహమును, దేశయాత్రాభిలాషయు ప్రతి మానవునికి నుండవలెనని యాతనికి గట్టి విశ్వాసము గలదు. ఆ హేతువుచేతనే గాబోలు. నేడు ప్రేమసింగు తిరిగి తండ్రి దర్శనముచేయగనే కుమారు నాతడు ఏదేపనిగ గౌగిలించుకొని ఆనంద పరవశుడయ్యెను.

ఉదయపురికోట ప్రక్కలి యున్నతమై నానాజాతిఫలవృక్షముల తోను జుట్టబడి చూచువారికి గన్నులపండువుగ నుండెను. అంతఃపుర మునందు రాణియగు మీరాబాయియొక కుర్చీపై గూర్చుండి, సేవకులు పరిచర్యలుచేయుచుండ, తనపెంపుడుకుక్కను ముద్దాడుచుం డెను. ఆమెకు పుస్తకములు చదివి వినిపించుటకై యూవరలో నొక యుద్యోగియుండెడిది. కొంతకాలమునుండి ఆమె మాన్పింపబడెను దానికి కారణమామె యొకనాడు మాసిన వస్త్రములు గట్టుకొని వచ్చె ను. అదిజూచి మీరాబాయి, ఓసీ నీవీదినమునుండి కోటలోనికి రావలదు, నీవంటిదరిద్రులు నాచుట్టుప్రక్కల నిలువ నవసరములు, పొమ్మని, దేవిడీమన్నా జేసెను. అప్పటినుండి తగినయువతికై ప్రయత్నము

జేయుచు నామె దొరకువరకును తనకుక్కపిల్లతోనే కాలక్షేపము జేయుచుండెను.

పరిచారికలు విసురుచుండిరి. కుక్క అప్పుడప్పుడు పైకిలేచుచు ఒకప్పుడు మొఱుగుచు, మీరాబాయి చేతిలోనున్న గొలుసునకు గట్టబడి యుండుటచే నిటునటు దిరుగుచుండెను. అప్పుడే చుట్టియిచ్చిన తాంబూలమును స్వేచ్ఛగా నమలుచు, అఖండ సంతోషములో మైమఱచినట్లుండెను.

అంత నామె ప్రథమకుమార్తెయగు సరళ మెల్లగ తన తల్లియున్న గదిలోనికి వచ్చెను. మీరాబాయి యామెను జూచి 'సరళా! వచ్చితివా? నీకొఱకే నేనును జూచుచున్నాను' అనెను. అప్పుడు,

సరళ—అమ్మా-కుక్క సోలాగాడుకొనుచున్నది. దీనికి పాలు పోసితా, యింకనూ పోయలేదా?

మీరాబాయికి తనకన్నను ముందుగ తన కుక్కపిల్లను గూర్చి యెవ్వరు ముచ్చటించుతుగో వారియందామెకు మంచి ప్రేమ గలుగుచుండును. ఆకారణముచే నామెను జూచుట కెవ్వరువచ్చినను, కుక్కను గూర్చి మొదట కుశలప్రశ్నము జేయుచుందురు. 'సరళా బాగుగనే ఆడుకొనుచున్నది' అనిచెప్పి దగ్గరనున్న సేవకురాలితో 'నోసీ! దీనిని కొంచెము సేపాడుకొనుటకై వెలుపలికి తీసుకొనిపొమ్ము. నేను సరళతో మాట్లాడవలసిన పనియున్నది' అనెను.

మీరాబాయికి ప్రపంచములో తన కుమారునికన్న ప్రేమతర మైన వస్తువింకొకటిలేదు. నాటి యుదయమునకే ప్రేమసింగు తిరిగి యుదయపురికి చేరెను. వెంటనే యాతని గలసికొనుటకు మీరాబాయికి వీలు చిక్కినదికాదు. అదిగాక కొడుకే తన యంతఃపురములోనికి వచ్చి మొదట నమస్కరించవలెనను నాచారముండెను. అందువలన నాతని రాక కెదురుజూచుచుండెను.

'సరళా! మీ అన్నయ్య వచ్చినట్లు తెలిసినది. నాదగ్గర కింకను నేల రాలేదో తెలియకున్నది. నీవాతనిని వెంటబెట్టుకొని వచ్చెదవా?

స—అవునమ్మా! అతడు వచ్చెను. నాన్నగారితో మాట్లాడుచు గూర్చున్నాడు. ఈసరికి రావలసినదే. సరిలెమ్మా. నేనే పోయి యాతని దోడ్కొని వత్తును' అని చెప్పి యావలికి బోయెను.

సరళ చాల చక్కనియువతి. ఆమెకు సంగీత జ్ఞానము కూడ గలదు. చూపునందు, నడకయందు రాణివాసపు స్త్రీలకు దగిన చరుకు లన్నియు [illegible] వనుటలో నాశ్చర్యమేమియు లేదు. ఈ యిద్దరి చెల్లె[illegible] [illegible]ముపెంగు సరళయే యెక్కువ స్ఫుర[illegible]పియని యెంచెదను. పొడుగైన నల్లని కురులును, ఇందుక కోమలమై, మెరసెడి [illegible], నా[illegible] పుట్టినిల్లగు నడకయు, నా[illegible] కదాక [illegible].

ఇట్టి స[illegible] యువకుని కై చాల ప్రయత్నములు జరిగెను. మీరారా[illegible] [illegible]తిగా నెవ్వరును నచ్చకుండిరి. స్థితిగతుల మాటుండనిచ్చి, [illegible], పేరుకలు, సంప్రదాయములు, నా[illegible]కత, పలుకు[illegible], [illegible], [illegible]ము-మున్నగాగల యువకులకు తెం[illegible]మాత్రలను [illegible]ము, [illegible]ము, [illegible], గౌరవము మొదలగునవి గలిగిన యువతెను [illegible], పెండ్లి జేయవలెననెడి పెద్ద [illegible] లుండెడివి. [illegible] సరళ యదృష్టవశమున, గోవిందసింగను [illegible] కీర్తివంతుడైన [illegible], పెద్ద సర్దారుడు, వరుడుగా కుదర్చ[illegible]. సరళయు నా[illegible] జూచి తగినవాడని యంగీకరించెను. జయ[illegible]చకు గూడ [illegible]. ఇక ప్రేమపెంపు గ్రామాంతర[illegible] నుండుటచే నా[illegible] [illegible]డనే సలహా చేయవలసియుం[illegible]. ప్రస్తుతము [illegible] కబురుపంపినదా విషయము [illegible]కే.

ముహూర్తకాలములో ప్రేమసింగు సోదరీసమేతముగ తల్లిసి దర్శింపవచ్చెను. మీరాబాయి తక్షణము లేచి కొడుకును కౌగిలించు కొని తనివిదీర 'నాయనా! మా యింటికి, నీవు ఆగ్రా మున్నగు నవి జూచుటకు బోతివా? సరిలెమ్ము. నేటికైన మాకంటబడితి వంతే చాలును. కాని చాల చికాకుపడుచున్నావే. ప్రేమసింగూ-సరళ విషయము నీతో ముచ్చటించుటకై నేనునాయుండియూ ప్రయ త్నించు చుంటిని. నేటికి వీలయినది. రమ్ము. కుర్చీలో కూర్చుండు మ'ని చెప్పెను.

ప్రేమసింగు తల్లి యనుజ్ఞ చొప్పున కుర్చీలో కూర్చుండెను. ప్రక్కనున్న సరళవైపు చూచి, ఆమె నీరు, తేజ, దర్జా, అందము, దుస్తులు అవన్నియు జూచి నంతలో సుగుణ తలపునకు వచ్చెను. ఆమెకు నీమెకు సహస్రాంతము తారతమ్యము గలదని గ్రహించెను. అందములో సరళకు, సుగుణ తీసిపోవకున్నను, యీ నాజూకు, నడక, చూపు, మాట, కట్టు మొదలగు బాహ్యాడంబరములామెకు లేవను నది సత్యము. నిజముగ నవి లేకుండుట ఈ నవీన యుగములో గొప్ప లోటే యని యాతని మనస్సునకు బాధాకరముగ దోచెను.

ఒక్కసారిగ తన వివాహమును గూర్చిన తలపులన్నియు నాతని మనస్సునకు తట్టెను. తన తల్లి కావలయు ముఖ్యవిషయములు, ధనము, దర్జా ఈ రెండును కలిసినాని సంబంధములు, మగవాని విష యమైనను, ఆడుదాని విషయమైనను ఆమెకు గిట్టవు. ప్రేమసింగు పెండ్లాడిన సుగుణకు లేనివే ఆ రెండును. అట్టి సందర్భములో నిజముగ 'అమ్మా! నాభార్యకు ఆరెండును లోటనుమా. నేనట్టియువతెనే దైవికముగ పెండ్లిజేసికొంటినన, మీరాబాయివంటిది యెంత మండి పడునో?' యని ప్రేమసింగూహించుచుండెను.

పెండ్లినిఁగూర్చియే ప్రస్తుతాంశము గావున, తనపెండ్లివలెనే వేరొకనికి పెండ్లియైనట్లుగ గల్పించి, యావృత్తాంతమును తల్లికిదెల్పి చూడ మని ప్రేమసింగుఁడూహించెను. 'అమ్మా - యీమధ్యనొక ఆశ్చర్యకర మగు పెండ్లిజరిగినదిసుమా?'

మీ — నాయనా అదెట్టిది.

ప్రే — ఈమధ్యనొక సాటిరాజపుత్త్రుఁడొక పేద యువతితో స్నేహము చేసెను. ఆమెయేజాతిదో తెలియదు.

మీ — జాతికేమిలే, పేదదనుచున్నావేమిటి.

ప్రే — ఔను కడుబీదకుటుంబములోనిదిట.

మీ — ఛీ, ఛీ, అట్టిదాని స్నేహమాతని కెట్లుగలిగెను?

ప్రే — ఎంతనిరుపేదయైనను, మంచి సుగుణరూపియనియు, చదువు కొన్నదనియు, నొకసారియెట్టి సంకటముననో మన్నించెను గావలెను. అదియే వారి స్నేహమునకు కారణమై తుదకు వివాహమునకు గూడ హేతువయ్యెను.

మీ — ఆహా, రాజపుత్త్రుల కందఱకును గళంకమైన పనిచేసెనా! అతని దుస్థితి యెట్టిది!

ప్రే — అయ్యో - అతఁడు గొప్పస్థితిమంతుఁడమ్మా - మీఁదుమిక్కిలి పూర్ణవిద్యావంతుఁడు. అతఁడట్టి యువతిని పెండ్లాడుట మన బోంట్లకంతె సిగ్గుమాలినదిగ నగుపింపనాతనికెంతో గొప్పగా దోచుచున్నది. గుణము, రూపము, విద్యయుండిన ధనముతోగాని, దర్జాతో గాని, కులముతోగాని, ప్రేక్ష్యములేదని యతనివాదన.

మీ — పిచ్చివాడట్లున్నది. ధనమును, దర్జాయులేని, దరిద్రపుముండను గట్టుకొన్న నీచుడు వాని ప్రసంగము మనకేల? మనమట్టివారిని తలంపనైనవద్దు. సింగూ మనసరళసంబంధము విషయమేమందువు?

ప్రేమసింగు మనస్సులో పెద్దరాయిపడవైచినట్లు దోచెను. నీవమెప్పటికైనను బయలుపడితి వో, కొడుకైనను తన్నావల కీడ్చి వేయక మీరాబాయి యూరకొనదని యతడు నిశ్చయపఱచుకొనెను. అట్లే దీర్ఘముగ తనచరిత్రనుగూర్చి యాలోచించు చుండగ మీరాబాయి తిరిగి యాతనితో 'నాయనా, అదేమి, యేదో ఆలోచనలో నున్నట్లున్నావే?' యనెను. దానికిబదులుగ 'అమ్మా ఈమధ్యను తటస్థించిన ప్రయాణములచే, లోని యుష్ణమెక్కువై తలభారముగనున్నది. అంతకన్నను వేఱేమియులేదు. ఇకమన సరళ విషయమై ప్రశ్నించితివి. నాకు, యీవరలో యీతలంపేలేక, తగినవరునికై బ్రయత్నించలేను. మీరేమైన జూచితిరాయేమి?'

మీ—అవును, మనకు సమీపముననేయున్న యొకచిన్న యెస్టేటుదారుడగు గోవిందసింగను, యువకు డొకడుగలడు. వేషభాషల యందేమి, భాగ్యభోగ్యములందేమి, ఆతనికి సరియైనవారీ యా సేతుహిమాచలమువఱకు నెవ్వరునులేరు. ఆతనికి మనసరళ అన్ని విధములను తగియున్నది. మీమమిక్కిలి అతడు బిరుదాంకితుడు గూడనట!

ప్రే--(తలవంచుకొని) అగునో నాసంబంధము చాలమంచిదే దానికి మనసరళ యేమనున్నది! అనిచెల్లెలిని దగ్గరకు బిలచి 'సరళా-నీవా తనిజూచితివా అమ్మా?'

సర—'నేనుజూడలేదన్నయ్యా-' అని, సిగ్గుచే కొంచెము తల వంచుకొని యనెను.

మీ—సరి. ఆతడిప్పటివఱకు నిచ్చటికి రానేలేదుగదా. రేపటి దినమువచ్చునట్లు తంతెనిచ్చినాడు. ఈలోపుననే, నాయనా, నీవును వచ్చుట మిక్కిలి సంతోషముగానున్నది.

ప్రేమసింగు తలయూచి యిక మారుమాటాడక తల్లినొద్దశెలవు దీసికొని తనగదిలోనికి బోయి యిట్లువలపోసెను. "అయ్యో యిచ్చ

టికి వచ్చువరకును మిగుల ప్రశాంతతతోనుండిన చిత్తమిప్పుడెంత తత్తరపాటు నొందుచున్నది! సిరులతో దులదూగునట్టియు, నతినిర్లక్ష్య భావముగలిగినట్టియు నాతల్లి నిరుపేదయగు కోడలికి స్వాగతమిచ్చునను మాటకల్ల. మొదట నేనుచేసిన పనినిగూర్చియు, నాస్వార్థత్యాగమును గూర్చియు నెంతయో గర్వించితిని,* దానికై యిప్పుడు పరితాపము నొందవలసినట్లు దోచుచున్నది. అప్పుడు గలిగిన సాహసము. యిప్పుడు గలుగకున్నది. యీనాకోటలోని వైభవము యెదుట నాసోదరీల సీటుగోడలముందర, నాతల్లిభాగ్యభోగ్యముల ప్రక్క, ఆహా నాభార్యకు సూదిమోపునంతటి స్థానమైన, ప్రాప్తించునా? అయ్యో నాకు భార్యయై యుండియు, నిజమును గప్పిపుచ్చవలసి వచ్చెనే? దైవమా' యని దీర్ఘ కాలము పశ్చాత్తాపము నొందెను.

ఎనిమిదవ ప్రకరణము.

ఆశాభంగము.

రాజపుత్రస్థానములోనివాడు రాణాకు ప్రియంవదయను కుమార్తెయుండెను. ఆమెవంటి సౌందర్యవతి యెవ్వరును లేరనియే చెప్పవచ్చును. పురాతనపు ఆచారమగు ఘోషా పద్ధతి నామె వదలి, పురాణ విద్యలలో చాలవరకు ప్రవీణురాలయ్యెను. ఆ రాణాకు పుత్రసంతతి లేక పోవుటచే నామెకే యెస్టేటంతయు ప్రాప్తి యివ్వనుండెను. ప్రియంవదను వివాహమాడుటకై యెందరెందరో రాజపుత్రులు, ప్రయత్నించిరి కాని వారినెవ్వరిని నామె యంగీకరింపదయ్యెను. ఆమె విశాల నేత్రములును, తేజోవంతమగు మొగమును, పొడుగైన, నల్లనైన కురులును ఈడుకుతగిన పొడవును, స్థితికదగిన విద్యయు, విద్యకుదగిన వినయమును ఆమెకీర్తిని ద్విగుణీకృతముజేసినవి.

మన మీరాబాయికిని, ప్రియంవదతల్లికిని, దూరపు బంధుత్వమే గాకుండ చిరకాలస్నేహముండెను. ఆస్నేహమునుబట్టియే, రాణాభార్య యైన రుక్మిణీబాయి యప్పటప్పట నుదయపురికి వచ్చుచు, పోవుచు మీరాబాయినిగూడ దీసికొనిపోవుచుండెడిది. అట్టి పరిస్థితులలోనే ప్రియంవద ఛాయా పటమొకటి మీరాబాయి కోటలో నుంచబడి యుండెను.

ప్రియంవదను ప్రేమసింగునకు చేసుకొనవలెనని మొట్టమొదట, మీరాబాయి యూహించలేదు. కాని ఆమెకు 16 యేండ్లు వయస్సు వచ్చుటయు, రాణాకు వేఱు మగపురుషులేకపోవుటయు, నాస్తి యంతయు నామెకే రానుండుటయు, మీరాబాయి, తన కుమారునకామె నెట్లయిన పెండ్లి చేయించవలయునని తలంచెను.

మీరాబాయి సర్వస్వమును ధనమే ధనమే ఆమె కిహపరసాధనము ధనమే అనుకొనెను. భోగాభిలాషయే ఆమె పరమావధి. మిగిలిన విషయములెట్లున్నను ప్రియంవద ఒకరాణా ఆస్తికే కర్తయగుటకే యవకాశమును గలిగియుండెనో నామె తనకెన్నడును కోడలగుటకు మీరాబాయి యిష్టపడియుండెను.

ఒకనాడామె ప్రేమసింగుచేనో మాట్లాడవలసిన పనియున్నదని తనదగ్గరకు రప్పించెను. తల్లి కొడుకు లిరువురును చేరియొక కుర్చీపైనను గూర్చుండిరి. అంతనామె

‘ప్రేమసింహా-సరళవరుడు గోవింద్‌సింగు వచ్చెనుగదా, ఆతనిని జూచితివా ?

ప్రే—చూచితిని.

మీరా—ఆతడు చాల దర్జాపురుషుడేసుమా. ఆఠీవి, ఆబుగ్గమీసము, ఆచూపు, ఆకట్టు, నాయనా- నిజముగ మనసరళకు తగిన వరుడుసుమా.

ఇట్టిమాటలు ప్రేమసింగున కేమియు గిట్టకపోయినను, తల్లిమాటకు వ్యతిరేకము జెప్పుట కెన్నడును, జంకువాడే గావున, నామెమాటకు బదులుగ, అమ్మా నిజముగా మనసరళకు దగినవరుడనియే నాయభిప్రాయము.

మీ — నీవాతనితో మాట్లాడి జూచితివా?

ప్రే — ఆ! మాట్లాడియే యుంటిని. అమ్మా నీవు కోపగించక పోయిన నేనొక్కమాటజెప్పవలసియున్నది.

మీ — నాయనా ఏమిటది ?

ప్రే — అతడుచాల, బెట్టుసరి మనిష్యునివలె నున్నాడు సుమా.

మీ — ఓయి బెట్టువాడా? అదిబెట్టుసరియనుకొంటివా? నాయనా అది, రాజఠీవి

ప్రే — ఏమో నీవేమన్ననుగానీ, ఎంతధనికుడైనను, వినయుడై యుండవలెననియే నాయూహ. గర్వమెన్నరికిని బనికిరాదు.

మీ — ప్రేమసింగూ నీవునట్టి పిచ్చివాడవు సుమీ. నాకడుపున బుట్టియు నీవింత అమాయకుడవౌట మిక్కిలి వింతగా నున్నది. అతడు గర్వియని నీవెట్లు చెప్పగల్గితివి.

ప్రే — ధనికుడొక షౌకానొక సమయమందు, పేదదానిని పెండ్లాడుటతప్పాయని యెవ్వరో అతని నడిగిరి. దానికిబదులుగ గోవింద్ సింగనునుగదా ' వాడొక నీచుడు. తుచ్ఛుడు. వానిని వెలివేయవలెను. సాటి స్థితిగతుల గలవారినే పెండ్లాడవలెనుగాని, గొప్పవారు కొద్దివారిని పెండ్లాడుటెన్నటికిని తగదని యతితీవ్రముగ వాదించెను.

మీ — ఓహో? దానికా నీవాతనిని గర్వపు వాడంటివి. దానిలో దప్పేమి? అతడన్నమాటలు వేదవాక్యములు సుమా? దరిద్ర హీనులను పెండ్లాడిన ధనికుని ముక్కు చెవులు గోయవలదా? యనెను,

మీరాబాయి యీ ప్రస్తావన వంకను కొడుకువచ్చుటకు రావించి మెల్లగా, రాణా కూతురగు ప్రియంవద ఛాయాపటము నాతనికి జూపవలెనని యభిలాషపడెను. తల్లియై యుండియు నామెకుగర్వము మెండు. తనమాట జవదాటుటకు గొడుకునకు గూడ నధికారములేదు మాట బోటువోవునని ఆమెకు సందేహము దోచినదో కన్నపుత్రునితోనైనను మనస్సిచ్చి మాట్లాడదు

ప్రస్తుతవిషయము ప్రేమసింగునెట్లైన, ప్రియంవదను ప్రేమించి, వరించునట్లు జేయవలెను. కాని అది ముఖస్తముగా ' నాయనా నీవామెను వివాహము జేసుకోవలెనని, ఆమె కొడుకుతో జెప్పుట కిష్టములేదు ఆతని నోటినుండియే 'అమ్మా నేనా యువతెను ప్రేమించి, వరించితి' అని రావలయును. ఇట్టి అస పందనమైన స్వాభిమానమును, పట్టుదలయు గలయుండ మీరాబాయి.

కొడుకుతో మాట్లాడుచు, మాట్లాడుచు, నాయనా ప్రేమసింగూ, చాలా గుబురుగానున్నది ఆ విసనకఱ్ఱ యీలాగున నందుకొనెదవా?' యని యెదుటనున్న గోడమేకున కాతని దృష్టిని ద్రిప్పినది. తల్లికోరికపై ప్రేమసింగా విసనకఱ్ఱనుదీసి యామె కందిచ్చి ఆమేకునకే తగిలింపబడి, గోడను వ్రేలాడుచున్న నొక ఛాయాపటమును జూచి 'అమ్మా యీఫొటో యెంతబాగున్నది. యిది యెవ్వరిదమ్మా యని' ప్రశ్నించెను. అంతనామె యూరకభావము నటించుచు, 'అది నీకెందుకు లెమ్ము. ఉన్నచోటనే తగిలింపుమని జవాబిచ్చెను.

ప్రే — కాదమ్మా-ఇట్టి సుందరమైన యువతెను నేనెన్నడును జూడలేదు. అందుచే నడుగుచుంటిని.

మీ — సౌందర్యమును గూర్చియే సివామె వృత్తాంతము గోరుట? లేక ప్రేమించి యడుగుచుంటివా?

ప్రేమసింగునకు వెంటనే తన వివాహ వృత్తాంతము తలపునకు వచ్చి యొక్క దీర్ఘనిశ్వాసనువిడిచి 'అమ్మా! ఛాయాపటమును జూచియే ప్రేమింతురా? ఇంతకును ప్రేమసంగతియేల? ఆమె సొబగునుగూర్చియే ముచ్చటించుచుంటిని. ఆమె యెవరో చెప్పకూడదా ?

మీరా — ఓహో ప్రేమించని యువతెను గూర్చి నీకెందులకు ? దానిస్థానమున నదియుంచుము.

ప్రే — కాదమ్మా- ఈమెదేశమూరని యడుగుచుంటిని. ప్రేమ, ప్రేమ యందువేల ? నాకు వివాహేచ్ఛయింకను లేకుండగనే ఆవిషయ మెట్లు జెప్పుదును?

మీరాబాయిమాటలు సాగునట్లు దోచక, ముఖాముఖినాతని మనస్సుగనిపెట్టవలెనని నిశ్చయించి 'ప్రేమసింగా, ఆ దేశదిగ నడుగుచుంటివి గనుక చెప్పుచుంటిని. ఆమె పేవారు ఉదీగని గారాబుకూతురు. ఈమె పేరు ప్రియంవద. తల్లిదండ్రుల కామె యొక్కర్తెయే సంతానము. జమీనుకంతకు నీమె హక్కుదారిణి, కాన్పైయున్నది.' అని యింకను గొంతబొబ్బచెప్పి తనయూహ బైట వెడలగక్కక నూరకుండెను. ప్రేమసింగా మాటలనువిని 'ఓహో! అలాగా-సరి, సరి'యని యంతయు విగత మనస్కుడై పలికెను.

అంత మీరాబాయి స్పష్టముగా నిట్లడుగుటకు స్థిరపరచుకొని కుమారునిజూచి.

'తనయా, సరళకు సంబంధము కుదిరినదిగదా. అది యీమాసములోనే జేయ నిశ్చయించితిమి వరుడన్ని విధముల ననుకూలుడగుటచే నాకెంతయు నాహ్లాదకరముగ నున్నది. ఇక నీరెండవచెల్లెలుకు మేనరికముండనే యున్నది. దాని వరుడుగూడ సమస్తవిధముల ధనగౌరవాది ప్రశస్తులు గలిగినవాడు. మనకు విధాయకుడు. ఇక నా కేకపుత్రుడవు నీకు వివాహమగుట, నాజన్మసాఫల్యము జేసికొనుటే. కావున, మనస్సు

విప్పిచెప్పుచుంటిని. నీవు వివాహము జేసికొని నన్ను సంతోషపెట్టెదవని నమ్ముచున్నాను. అందుకు నీవిప్పుడు ఛాయాపటములో జూచిన ప్రియంవద నీకన్నివిధముల దగియున్నది. నీయుపచర్యను బట్టి ఆమె నీకు నచ్చినట్లే యనుసరించుచున్నది. గావున నామాటకేమి జవాబిత్తువు?

ప్రేమసింగు మొగమువాల్చి 'అమ్మా' అనిమాత్రమై యిప్పుడు నన్నేమియు నడుగవద్దు. నాకు శెలవిప్పుమని, యాగది విడిచిపోయెను.

మీరాబాయి యిట్లాలోచించెను. జరుగనున్న సరళ వివాహమునకు, రాణా కుటుంబమును పిలిచెదను. అతడును భార్యయు బిడ్డయు గూడ నిచ్చుటకు వత్తురు. అప్పుడు, ప్రేమసింగు మనస్సే విధముగనైన, ప్రియంవద యందు లగ్నమగునట్లు ప్రయత్నింతును. ఛాయా పటము జూచియే యామె యందమును బొగడిన యాతడు ఆమెను స్వయముగా జూచినచో, మోహ పరవశుడుగాకుండునా?'

తొమ్మిదవ ప్రకరణము

ప్రణయ కలహము

'హా! యేమిది. యెంత చక్కదనము? ఏమి రూపురేఖా విలాసములు? ఎంత నొయ్యారముగ నున్నదా మొగముతీరు? ఆచూపులలో యెట్టిజీవకళ?' యనుచు ప్రియంవద ఫొటోనుగూర్చియే పరవశత్వమునొందుచు ప్రేమసింగామెనెప్పుడు చూతునాయని యువ్విళ్ళూరుచుండెను. అంతలో తన వివాహమునుగూర్చి జ్ఞాపకము దెచ్చుకొని తిరిగి యిట్లాలోచించుకొనెను.

'అయ్యో-నేను ప్రియంవదను గూర్చి యేమనుకొన్న నేమిలా భము? కాగల కార్యము గంధర్వులే దీర్చినట్లు నావివాహ మీవరకే యైనదే. యింక నేయువతిపై నాసలుపెట్టుకోగలను? కేవల మొక యువతి గౌరవము భంగమగునని యెంచి, నావిద్యానైపుణ్యమును జాటించునట్లు, స్వార్థత్యాగమను పిచ్చిలోపడి జీవిత మంతయు నొక పేదయువతెకు ముడిపెట్టితిని కదా? ఇంక నేమనుకొనిన లాభమేమి? గతజలసేతు బంధనమేల? చేతుల గాలివచ్చినప నాకులు పట్టుకొనువా రుందురా? ఏదో వెఱ్ఱి గొప్పకుపోయి పెండ్లి సంకెళ్ళలో పడితిని' అని చెప్పుకొన్నట్టు పశ్చాత్తాపము 'బహుదుస్సహ వంతరం నొక నేవకుని నొక యుత్తరము 'దెచ్చి' దేవా, తపాలావాడీ యుత్తరము మీకొరకిచ్చెనని యిచ్చినాడు. అని యది ప్రేమసింగు కిచ్చి వెళ్ళిపోయెను.

ప్రేమసింగు కవరను చింపి చదువుకొనెను.

ప్రాణేశ్వరా-

మీరెన్నియుగములైనదో నన్ను విడిచి? మీరెప్పుడు వత్తురా యని వేయివేల్పులకు మ్రొక్కుచుంటిని. ఒక్క యుత్తరముకైన నోచ లేదా?

ఇట్లు

మీ పాదసేవకురాలు

సుగుణ.

ఆయుత్తర మాతనినొక హృదయమునకు గురిచేసెను. ఆమె నానా విధముల మనసునందును వలను పడదయ్యెను. ఇంతకును, మఱచుట కామె యేమిపాపము జేసినది? ఆహా, ఎట్టి యవివేకపు, అసందర్భపు పొరబాటునకు లోనైతిని? అనుకొనుచు నుత్తరమును తిరిగి మడచి పైచి, వెఱ్ఱియాలోచనలో మునిగి యట్లే ప్రతిమవలె గుర్చీలో గూర్చుండెను.

ఇంతలో చెల్లెలు కమల ఆగదిలోనికి వచ్చినదై యన్నగారిని జూచి, 'అన్నయ్యా! ఏమి? అలా గాలోచించుచుంటివి? ఆయుత్తర మెక్కడనుండి వచ్చినది.

ప్రే—లేదమ్మా! ఏమియు నాలోచించుటలేదు. ఈ యుత్తరము నాస్నేహితు డొకనియొద్దనుండి వచ్చినది.

క—ఆ స్నేహితుడెవడు?

ప్రే—నీవెఱుగవు లెమ్మ. కమలా! భోజనమునకు వేళ యైనదా యని ప్రస్తావనను వేఱు మార్గమున ద్రిప్పెను.

క—'అవునన్నయ్యా! అందులకే నిన్ను పిలుచుటకు వచ్చితి న'ని యాగది విడిచిపోయెను.

ప్రేమసింగు వెంటనే యొక కాగితమును, కలమును దీసి యీ తీరున సుగుణ యుత్తరమున జవాబు వ్రాయ మొదలిడెను.

'ప్రియమగు సుగుణా—'

ఇకముందు నీవు వ్రాయు నుత్తరములలో 'ప్రాణేశ్వరా' యని సంబోధించక 'మిత్రమా' యని వ్రాయుచుండుము. అలాగున వ్రాయనిచో ప్రమాదము సంభవించును. ఉత్తర మెవ్వరి చేతిలోనైన బడినచో చాల కష్టములు గలుగును.

ప్రస్తుతము నా చెల్లెలు వివాహపుసందడిలో నున్నాను. నిర్ధారణగా నేనెప్పుడు రాగలనో చెప్పలేను. నీ కేమికావలసినను నుపేక్ష జేయక నాకు వెంటనే దెలియపఱచుచుండుము. నీవు కులాసాగా యుండువని తలచుచుంటిని. నీ సౌఖ్యమే నా సౌఖ్యమని మఱువకుము.

ఇట్లు,

ప్రే॥ సిం.

ఆ యుత్తరమును సేవకులకీయక, తానే స్వయముగ బోయి పోష్టులో వైచెను.

... ...

అచ్చట కాండ్వాలో సుగుణసంగతి. ఏనాటికిని నాథునొద్దనుండి యుత్తరము రాకుండుటచే మిక్కిలి దిగులొంది ప్రేమసింగునకు లేఖ వ్రాసి జబాబునకై గడియలు లెక్కించుకొనుచు సుగుణ విచారించు చుండెను. సకాలములో నెట్టకేలకు ప్రాణేశ్వరుని దగ్గఱనుండి జబాబు వచ్చెను. ఉత్తరము మొదట సుశీల కందెను. దానిని తీసికొని యప్ప గారి గదిలోనికివచ్చి 'అక్కా! మీ ఆయనగారి యుత్తరమునకై పలవరించుకపోతున్నావుగదా? నీపుణ్యము బాగున్నది. ఇదిగో వుత్తరము. ఉంచుము. ఉండుము. నే నావలికి పోయినగాని చింపకుము. మీ భార్యాభర్తల రహస్యములు నాకేల?' యని తన నైజగుణము మానక నవ్వులాటకు సుశీల సుగుణతో ననెను.

సుగుణ నాథునుత్తరము చింపి చదువుకొనెను. తనను "ప్రాణేశ్వరా" యని పిలుచుటకామె కెంతసహస్యపడ్డను. అట్లు వ్రాయుటకు వీలు లేకపోయెగదా యని విచారించెను. వుత్తరమంతయు తిరిగి చదువుకొని ప్రేమ వెల్లివిరియునట్లు వ్రాయలేదే? యేమి నాప్రారబ్ధ మని తనను తాను నిందించుకొనెను. తన సౌఖ్యమే యాతని సౌఖ్య మను మాటలో నెట్టి ప్రేమయైన నగపడుచెనుగదా యని తిరిగి తృప్తి పడెను. ఆసుఖమెట్టిదో దాని యర్థమేమో ఆమెకు గోచరింపలేదు.

మఱియొకసారి వియోగమును దలచుకొని ఖిన్నురాలయ్యెను. 'ఆహా! ప్రేమసింగు తిరిగి నాకంటె నెక్కుడుబడును? నేనాతని నెట్లు ప్రేమించితినో నన్నును ఆతడట్లు ప్రేమించునా? నిజముగ నట్లుప్రేమించి యే యున్నచో, యీపొడి యక్షరముల యుత్తరమేమి ? దైవమా! నాథునిచర్య నాకేమియు నర్థముగాకున్నది. నీదేభారము. మాదంపతుల పునస్సమాగమము నీవే జరిపింపవలె" ననుచు నెన్నో భంగుల విల పింప జొచ్చెను.

'ఇంతకును నేను చేసిన యపరాధమేమి? వివాహమాడుటా? వివాహమాడినమాట సత్యమే. కావునను నేను భార్యదగ్గరకు బోవలయు ననియు, లేక భార్యని చ్చుటకు తీసుకరావలయు ననియు ననుకొనుట సహజమే. కాని నేను సుగుణ పుట్టింటికి బోవుట అసంభవము- ఒక్కపూటమైన నచ్చట నుండలేను. ఒకవేళ వుండగలుగుదు ననుకొన్నను ఎన్నాళ్ళని? కావున ఆమెనే యిచ్చటకు తీసుకురావలె. కాని యెట్లు? నా మానమునకు, ప్రతిష్టకు గూడ భంగమేకదా? నేను సుగుణ తల్లిదండ్రుల యింటికి బోవుటకు వారి దారిద్ర్య మడ్డుగానున్నది? సుగుణ మాయింటికి వచ్చుటకు మా యైశ్వర్య మడ్డుగానున్నది. ఆహా మాయిద్దరి దాంపత్య మెట్లున్నది? భార్యాభర్తలమే. కాని ఒకరినొకరికి, తగుమాత్రమైన పోలికలేదు. ఏవిషయమందును సరూపులము కాము. అట్టి మాయిద్దఱకు దైవఘటనచే కాపురము, నా తెలివితక్కువ ఆవేశముచే, పెండ్లియా?

సరి. జరిగినదేమో జరిగినది. సుగుణ గతియేమి? (ఆలోచించి) గతికేమున్నది? ఆమె జీవితమంతయు నేనిబ్బందులు బడకుండ నేకోరిక యున్నను దానిని దీర్చుట నాకే సాధ్యమై యున్నది. ఏమిచ్చుటలు కావలసినను నేను దీర్చెదను. నాకారణమున రవంతయైన నామె విచారము నొందకుండుటయే నా యాశయము. నావల్ల భర్త సౌఖ్యమనునది దప్ప, ఆమె కేవిధమైన సౌఖ్యమైనను సమకూర్చుటకు నేను మనః పూర్వకముగ బూనుకున్నాను.

ఇక నేను జేసిన నేరమేమున్నది? సుగుణకు నేనేమి యన్యాయము జేసితిని?"

ప్రేమసింగెంత విద్యావంతుడైనను ప్రపంచజ్ఞానము తక్కువ. అనుభవము సున్న. మనస్సులో నతి యుదారమైన ఆశయములున్నవి. కాని, ప్రపంచకపు నడవడికిని, తన యాశయములకును సహస్రాంశము భేదమున్నదని యెఱుగడు. సుగుణను పెండ్లిచేసుకొనిన ట్లంగీకరించును.

ఆమెతనకు భార్యయాటచే నామె నఖండసౌఖ్యములు గూర్పవలెనని యొప్పుకొనును. కాని ఏసౌఖ్యములకన్నను భర్తృసమాగమమే భార్యకు అధిక తమ సౌఖ్యమని యామెనికి తెలియదు. కోటిమూప్యముల సొత్తుకన్నను, ప్రాణేశ్వరునితోడి యొక్కరోజు కాపురము, స్త్రీకి యెక్కువ సౌఖ్యదాయకమని, ప్రేమసింగునకు స్ఫురింపలేదు. అదియు, సుగుణ దురదృష్టమే.

ఉదయపురికోటలో పెండ్లిపను లతిసంతోషముగ జరుగుచుండెను. పురమిానిన్ని రాజబంధువు లనేకులు వచ్చుచుండిరి. కోట కన్ని భాగములను పందిళ్ళు వేయుబడెను. ఎక్కడజూచినను, మామిడి తోరణములే, ఏన్నెపుజూచినను, పెండ్లివారిసందడమేి, ఈసంతోషమంతయు రాణీ మగు మీరాబాయికని వేఱుగ జెప్పనక్కరలేదు. అందును, యిది యే ఆమెచేయు మొదటివివాహము గావున, ఆమె యానందమునకు, గర్వమునకు, చురుకుదనమునకు, అధికారమునకు, ఉత్సాహమునకు మేరలేకుండెను.

ఇక రేపే పెండ్లి, యూాపెనము మధ్యాహ్నము కోటలో గొప్ప సందడిగ నుండెను. అంతఃపురములో నొక విశాలమైన గది ఖాళీ చేయింపబడి, యచ్చట సోఫాలు, కుర్చీలు మొదలైనవి యమర్చబడి యెవ్వరికో విడిదిగా యేర్పరుపబడెను.

ఆగది యేయువతికై మిక్కిలి ఆత్రముతో కేటాయింపబడినదో, ఆమెయే ప్రియంవద. ప్రియంవదయు, దల్లియు నాటి మధ్యాహ్నము 3 గంటలకు వేంచేసిరి. వారే మిగిలినవా రందరికన్నను గొప్పవారగుటచేతను, మీరాబాయి ప్రియంవదను మున్ముందు కోడలిగ జేసికొన యత్నించుటచేతను, కాబోయెడి వియ్యపురాలికిని, కోడలికిని, అడుగునకు మడుగులొత్తుచు, వర్ణనాతీతమగు గౌరవములు చేయుచుండెను.

ప్రియంవద కోటలో నడుగుపెట్టుటకు ముందు, గొంతసేపటి నుండియు ప్రేమసింగు చావడిలో కొందఱు స్నేహితులతో పేకాడు కొనుచుండెను. ఆమె లోనికి వచ్చెనని దెలియగనే చటుక్కున నాట మాని, తన గదిలోనికి బోయి, చాటుగ నామెను క్రీగంట జూచుచు సమ్మోహనాస్త్రమున గూలినట్లు విరహాపరవశుడయ్యెను. కొంతసేప టిలో తన వివాహము జ్ఞప్తికిరాగ, నిస్పృహుడై తన యవివేకమును నిందించుకొనుచు గూర్చుండెను.

ప్రియంవదకు ఘోషాపద్ధతి లేదని యీవఱకే చెప్పబడినది. ఆమె యించుక సంస్కరణాపద్ధతుల గూడ నవలంభించుటచే మగ వారితో సైత మతిమైత్రిగ మాటలాడుటకు వెనుదీయదు. ఈసంగతి నెఱిగినవాడై యామె వచ్చిన యొక గంటకు మీరాబాయి ప్రేమసింగు గదియొద్దకు వచ్చి 'ప్రేమసింగూ! ప్రియంవదయు తల్లియు నొకగంట క్రితమే వచ్చినారు. రాగానే వారు వచ్చుటకు సావకాశము లేకపోయె నట. ఒకసారి వారికి నిన్ను జూపింపవలెనని యున్నది. వచ్చెదవా?' యని యడిగెను. అంత ప్రేమసింగు నుత్సాహ మెవ్వరు వర్ణింపగలరు? ఐనను దాని నాతడావంతయైన వెలిబుచ్చక మిక్కిలి గుట్టుగనుంచి, మొదట సిగ్గున రానని తిరస్కరించెను. యువకుల కిటుకుల బూర్తిగ దెలిసినయామె, మాఱుమాటాడక యావలికి పోబోవ, ప్రేమసింగామెను వెనుకకు బిలిచి 'సరిలెమ్ము. వారెచ్చట విడిదిచేసిరి?' అని అడిగెను. 'నాయనా వేఱెక్కడ బసచేయుదురు? మన అంతఃపురము లోనే.'

తల్లికొడుకు లిద్దరును తిన్నగా ప్రియంవద విడిదివద్దకుబోయిరి. ఈమె యాచారము ప్రకారము ప్రేమసింగునకు నమస్కరించి 'దయ చేయు'డని గౌరవించెను. ప్రేమసింగామె మొగము జూడగనే ధాత నేర్పరితనమంతయు నీప్రియంవదను సృష్టించుటలోనే వెచ్చింపబడి

యికముందట్టి రూపవతిని బుట్టింపనేర డనుకొనెను. ఆతడామె వందనము నందుకొనెనో లేదో తెలియనట్లుగ చేతులు ముడుచుకొని క్రిందకు వ్రాల్చెను.

ప్రేమసింగా క్షణముననే తన జీవితములో నొక గొప్పపరిణామము ప్రథమమున గలిగెనని యనుకొనెను. ప్రేమించుటన నేదియో యది యాతడెరిగిన దో, ఆక్షణమున ప్రియంవదను జూచుటే, ప్రేమించుట. అట్లయిన యీవఱకు సుగుణను జూచుటమాత్రము ప్రేమించుటకాదా? కాకపోవచ్చును. అతని యుద్దేశ్యములో నామెను జూచుటనగా, ఆమె సౌందర్యము చూచి నానందించుట మాత్రమే యని యర్థము. ఈమెను జూచునప్పుడో, ప్రేమించుటని యర్థము.

ఏది యెట్లున్నను, ప్రేమసింగుమాత్రము తొందరపడి మనస్సి తరుల కిచ్చువాడుకాడు. ప్రియంవదను జూచి సాదరముగ సంభాషించి యామె తండ్రిగారు రాకపోవుట గొప్ప లోపముగ భావించినట్లు [illegible] యాచరించెను.

ఆదినముమాత్రము వారిద్దరి సంభాషణ మంతకన్న నెక్కువ లేదు.

మఱునాడు పెండ్లి. పెండ్లి యన్నివిధముల జయప్రదముగ జరిగెను. పెండ్లికుమారుడును, పెండ్లికుమార్తెయు వయోరూప విద్యాదులయందు, స్థితిగతులయందు నొకరికొకరు తీసిపోవరని పలువురు వారి దాంపత్యమును గొనియాడిరి. పెండ్లిసందడిలో ప్రియంవదా ప్రేమసింగులు సమయము చిక్కినప్పుడెల్ల నతిచనువుగ మాట్లాడుకొనుచుండిరి. ఆమె కీవఱకనేక సంబంధములు వచ్చినను, తల్లిదండ్రు లంగీకరించినను, ప్రియంవదకుమాత్ర మవేవియు నచ్చకుండినవి. ఆమె తల్లి రుక్మిణీబాయికి, తన కూతురెవ్వరినైన ప్రేమించి పెండ్లిచేసుకొనునో లేకో యనునంతటి యనుమానముకూడ గలిగినది. ఇంచుక

పూర్వకాలపు చాదస్తపురాణి కావున నీమె తన కూతునకు నవీనవిద్య జెప్పించుటే గొప్పతప్పని కూడ వాదింపజొచ్చెను. ప్రియంవదకు తల్లి మాటలు నవ్వులాటగ దోచుచుండెడివి.

ప్రియంవదకిప్పుడు 16 వ సం॥రము. ఆమె గొప్ప ప్రాజ్ఞ స్త్రీయున్న కట్టుబాట్లామె యెఱిగియుండియు, నేతవఱకు స్వేచ్ఛాను వర్తిగ నుండవలెనో కూడ తెలిసి, ఆచరణలోఁ బెట్టు యువతి. పెండ్లి యెప్పటికైన తనకు జరుగవలసియున్నను, పెండ్లికుమారుడే మొదట తనను ప్రేమించి యాసంగతి నామెకు దెలిపిన, నాపైనామె యిష్టా యిష్టము నాతనికి దెలిపి, ఆమెకూడ నాతని ప్రేమించినచో, వివాహము స్థిరము. లేకున్న, లేకున్నట్లే.

ప్రేమసింగామెతో కలసిమెలసి మాట్లాడుచున్నను ఆమె మనస్సును కనుగొనుటకు చాల శ్రమపడవలసి వచ్చుచుండెను.

సరళ వివాహమైనపిదప, రుక్మిణీబాయియు, కూతురును మేవారు తిరిగి వెళ్ళుటకు నాయత్తపడిరి. కాని మీరాబాయి పట్టుదలచే నామె మఱికొన్నాళ్ళు ఉదయపురిలో కూతురుతోసహా నుండుట కంగీకరించెను

ప్రేమసింగు, ప్రియంవదను వదలుటనిన గుండెలలో బాయి వైచినట్లుండెను. ఏదినమున నామెను జూచెనో, అప్పటినుండియు ప్రేమబీజ మాతని హృదయమున నాటుకొని నానాటికి దలయెత్తు చుండెను. ఇంత గాఢముగ నాతడు ప్రేమించినను, తన్నామె ప్రేమించునో లేదో యని లోన దుఃఖించుచుండెను. ఆమెను పొందుటకై తన సర్వస్వమును ధారపోయ నుత్సహించెను. తానిదివరకు చేసికొనిన పెండ్లి తలపునకు రాగ, నదియొక బాల్యచేష్టవలె నుండెను.

ఇక రేపు ప్రియంవద స్వగ్రామము పోవునన, నీ సాయంత్రమే ప్రేమసింగామెను గలసికొని 'ప్రియంవదా? యిచ్చటకు దగ్గరనున్న కొండలపై నొకసారి పోవుదము వత్తువా' యనున నామె 'సరియే' ననెను. అంతట వారిద్దఱును గలసి 3, 4 మైళ్ళ దూరము కాలినడకనే బోయిరి. అచ్చట నొక రాళ్ళగుట్టపై నిద్దరును గూర్చుని ప్రకృతి సౌందర్యముల విలోకించుచుండ, సూర్యుడస్తాంబుధిం గ్రుంకుచుండె. పక్షులు తమతమ గూళ్ళకు జేరుచుండె. మృగములు వాటి నివాసముల కరుదెంచుచుండె. కలకిలారావములు చెలంగుచుండె. సంజకెంజాయలు క్రమముగ క్షీణించుచుండె. అంతట,

ప్రే—ప్రియంవదా? యిట్టి ప్రకృతి సౌందర్యముల జూచు నప్పుడెల్ల నాకదేదియో సంతోష పారావారమున మునుగునట్లుండును. సుమా.

ప్రి—ఓహో! నీకే యట్లుండుటేల? నాకు మాత్ర మట్లుండదే? నీకును నాకును నననేల? సమస్త జీవకోటికిని సంతోషదాయకమే.

ప్రేమసింగు, మగవారెప్పుడును స్వయత్త చిత్తులు సుమా. తెమకొడవే తమదిగాని నేరుగొడవ లక్కరలేదు.

ప్రే—ఏమట్లనుచుంటివి?

ప్రి—నీమాటలను బట్టియే? నీకొనగూడిన సౌఖ్యము నాకు మాత్రముకాదా?

ప్రే—అదెట్లు నాకుసౌఖ్యదాయకమగు నదినీకసౌఖ్యదాయకమువ వచ్చుగదా?

ప్రి—ఆహా! మనమనస్సు లిట్లున్నవా? కానిమ్ము. మిత్రమా మనకింటికిబోవ వేళయగుచున్నది పోవుదమా?

ప్రేమసింగింటికి పోవుటకన్న తనజీవిత మంతయు నాకొండపై, నాచంద్రకలలో, నా ప్రియంవద ప్రక్కను, గడపిన నెంతో ధన్యు డనని యనుకొనుచుండెను. ఆమె కోరిన, తన జీవమేని ఆమె కాళ్లన

మున నాతడే యసంసిద్ధుడయ్యెను. ఒక్కసారి ప్రేమమీర ముద్దిడు కొనిన నేమనునోయని యనుకొని, నోటిచివర వరకును వచ్చి మాని వైచెను.

ప్రేమసింగు హృదయపరిణామ మీక్షణము నదియొక మాదిరిగ నుండెను. తనపూర్వపు వివాహము, బొమ్మల పెండ్లివంటిదే కాని యంతకన్న నెక్కువకాదని, అతనికి దట్టుట కాక్షణమే మొదటిసారి. ఇప్పుడు ప్రియంవదకు తన మనస్సెరింగించి, తన ప్రేమను పూర్ణముగ వెల్లడించి, తనను వివాహము జేసుకొమ్మని కోరుటకైన సంసిద్ధుడయ్యెను. అట్లు సంసిద్ధుడైనను, జయము గాంచలేకపోయెను. ధైర్యము పాఱిపోయెను. దానికి కారణమాతని ప్రాత పెండ్లితలంపునకు వచ్చుట గాక, తనకున్న ప్రేమ, తనపై ప్రియంవదకును నున్నదో లేదో యను దారుణమైన అపభ్రమయే. ఇట్లు అంతములేని, ప్రేమ సముద్రము సందు మునుగుచు, దేలుచు, యేదాఱియు, నేమొనర్పనుగానక నతడు సంకట పడుచుండెను.

ప్రియంవద యీావఱకెందరెందరినో తిరస్కరించిన సంగతి జగద్విదితమే? కాని ప్రేమసింగును జూచిన నిముసము నుండియు నామె హృదయ మెల్లను నాతనినే వివాహము జేసికొనునట్లు ప్రేరేపించు చుండెను. ఉభయులు నొకఱినొకరు ప్రేమించుకొన్నను, ఒకరి కోరిక నొకరు, ఒకరు ప్రేమ నొకరు, వెలిబుచ్చుటకు, మిక్కిలి సందేహించు చుండిరి.

ప్రేమసింగు కున్న భయమామె తనను తిరస్కరించు నేమో, ననియే. ప్రియంవద కన్ననో, అట్టి భయమేమియులేదు. అతడు తనను బూర్తిగ ప్రేమించెనని ఆమెకు స్పష్టముగ దెలియును. ఐనచో, నామె యేల నాతనితో మనస్సిచ్చి మాట్లాడక పోయెనన, దానికి కారణ మీావరకే జెప్పంబడియె. ఆమె కెన్నడైన వివాహమే యగుచో భర్త

యగువా డామెయొద్దకు జని, యామెను ప్రేమించితినని నమ్మించి నమ్మకము గలుగజే, అప్పుడామెయు నాతని ప్రేమించినచో, వారికి వివాహము స్థిరము. అంతవఱకు నస్థిరము.

ప్రస్తుతము ప్రేమసింగామెను ప్రేమించెను. ఆమెయు ప్రేమ సింగును ప్రేమించెను. అతని కామెతో మాట్లాడుటకు సందేహము "అది సందేహముగాదు, సిగ్గుగాదు, వట్టిమూర్ఖత" యని ఆమె నమ్మిక. ఏదైనను సరి అతడు తన నెంతగ ప్రేమించినను, 'ప్రియంవదా నిన్ను ప్రేమించితి నని, ముఖాముఖిననిచో, నాతనితో ప్రార్థింపకున్న. ఆమెమాత్రము దేహీ యని యాతని సాంగత్యము గోరదు.

ప్రే—ప్రియంవదా, అయినచో, నిక మనయింటికి బోవుదునా?

ప్రి—కాక మరేమున్నది. చాల ప్రొద్దుపోయినది. స్నేహధర్మమైన నీడువవచ్చునుగాని, లోకాపవాదమును భరింపగలమా?

ప్రే—లోకాపవాద మననేమి?

ప్రి—(సిగ్గుతో) ఏమో నీకు తెలియదా?

ప్రే—నాకు తెలియదు. నేను వట్టి మూర్ఖుడను.

ప్రియంవద అతని నెట్లయిన తన్ను ప్రేమించి నట్లొప్పింప వలయునని ప్రార్థించ గోరినదై, పై ప్రశ్నను వేసెను. ఈ కారణము నాతడు వృథపుచ్చడని నమ్మెను. కాని అతడు పెడమార్గముననే యుండునట్లు నటించుచు, 'నేను వట్టి మూర్ఖుడనని' జవాబిచ్చెను. అనగ, ప్రియంవద మూర్ఖుని ప్రేమించినదన్న మాట. కాదు కాదు, ప్రియం వద ప్రేమించినవాడు మూర్ఖుడన్నమాట? ఆమాట కామె యలుగదా? ఇట్లు ప్రణయకలహము ప్రారంభమై, యామెకు గోపము వచ్చెను. ప్రేమసింగూ, ఇప్పటికే చాల యాలస్యమైనది. మా అమ్మకు దెలిసినచో, లేనిపోని ప్రశ్నలు వేసి తర్కించును. జని యించుక మౌన ముతో నడుగనిపెట్టి' ప్రేమసింగు

'ప్రియంవదా- ఏలనన్ను గోపగించితివి? అనెను.

ప్రి—ఔను నేను నట్టి మూర్ఖురాలిని గావున ?

ప్రే— ఎందుచేత ?

ప్రి—ఎందుచేతనో నీకే దెలియును. నీవు మూర్ఖుడనని యను కొనుటెందుచేత ?

ప్రే—ఓహో నన్ను నేను దూషించుకొనుటచేతనా, నిన్ను నీవు నిందించుకొనుట ? సరి, దానికేమి లెమ్ము. ప్రియంవదా చెప్పుట మరచితిని, నేను కొద్దిరోజులలో సిమ్లాకు, సైనిదోర్యగముకై బోదునుసుమా?

ఆమాట యనుసరి కామె ముఖమునందొక దైన్యము గనుపించి అంతలో నదృశ్య మయ్యెను.

ప్రి—అలాగునా? అయినచో తిరిగి యెన్నాళ్ళలో వత్తువు?

ప్రే—సుమారు 4, 5, సం॥ రములు పట్టును. అప్పుడు నేను నీకు జ్ఞాపకముందునా?

ప్రి—జ్ఞాపకముండకేమి ? నీకు సందేహామేల?

ప్రే—సందేహము కాకేమి? అప్పటికి, నీవు వివాహితవై తప్పక నన్ను మరచిపోయి యుందువు. ప్రియంవదా నీవు నన్ను మరచినను, యీహాసి, యీహాస్యములు, యీనాటి సమాగమము, నేను, నాజన్మలో మరచి పోనుసుమా? యని ఖిన్న వదనుడై పలికెను.

ప్రియంవద మొగమొక వైపునకు ద్రిప్పి తిరిగి యాతని మొగమువైపు జూచునప్పటికి యొక నిముషము కావచ్చును. ఈలోపున నామె యొకటి రెండుబాష్పబిందువులు విడిచినదేమో తెలియదు.

ప్రి—ప్రేమసింహా, 'నేను, 'నేనని నీవనుచుందువు. నీకు వలెనే' యీనాటి మనదర్శనాకు నేనును, నాజన్మాంతరమువరకును

మరువను. కాని నేను 'వివాహిత' నగుదునని నీవుపడు నభిప్రాయ మొక భ్రమగాని వేరుగాదు.

అప్పటికే చాల రాత్రియగుటచే, నావెన్నెల నిద్దురను తిరిగి కోటలోనికి బోయిరి.

ప్రేమసింగు తనగదికి జనినపిదప, ప్రియంవదనుగూర్చియే దీర్ఘా లోచనలోమునిగి ఆమెతనను నిక్కువముగాప్రేమించెనా లేదా యనియు, తన మాటలలో నామెకు నొప్పికలిగించిన వేమైన నున్నవా యనియు, వితర్కించుకొను చుండెను. ఇంతలో నొక సేవకుడు త్వరితముగ నొకయుత్తరము వచ్చెనని యందిచ్చెను. అది, సేనానిమొద్ద నుండివచ్చిన ఆర్డరు. ప్రేమ సింగును వెంటనే సిమ్లాకు నేటిగవచ్చి, 'డ్యూటీలో' చేరవలసినదిగ వ్రాయబడెను. ఈవార్తకు, యితర పరిస్థితులలో నాతడు మిక్కిలి సంతోషము నొంది యుండెడివాడైనను, యిప్పుడు ప్రియంవద నెట్లు బాసి పోవలయును గదాయనిలోనకడుంగడు కుందుచుండెను. ఇంతలో సుగుణ తలుపునకు వచ్చెను " తెచ్చిపెట్టుకొనిన యీబంధము నుండి తప్పించుకొనుటెట్లు ? అయ్యో కోటిలో తలపెట్టితినే?"

ఏదియెట్లున్నను, అతడిప్పుడు సిమ్లాకు పోవక తప్పదు. కాని, ముందుగ కాండ్వా కొకసారిబోయి, సుగుణను జూచి, ఆమెకువలయు సదుపాయములు గుర్తెరుగవలెనని యూహించెను. భర్తవలన సౌఖ్య మామె కాతడీయ లేకున్నను, మిగిలిన సౌఖ్యముల నెన్నింటినైన నామెకు సమకూర్చుట తనకు విధియని తలంచెను. అంతకన్న నెక్కుడుగ సుగుణ కొనగూర్చుట కాతనికి శక్తి చాలదు. యేల? యేలన, నాతడామెను ప్రేమించనేలేదు. నాటి పరిస్థితులలో పెండ్లాడవలసి మాత్రము పెండ్లాడెను. ప్రేమమాత్రము సున్న.

పదియవ ప్రకరణము.

విరహవేదన

—టుదప్పు, వేఱ
—రుగాని,
—ు

'నాథా! నీప్రేమను సంపాదించుటకెన్ని యిడుమల నైన గుడుతును, యెన్ని యుపనిందలైన భరింతును, యెన్ని హాస్యాస్పదములైన ద్రోసి పుత్తును. నన్ను ప్రేమింపవు? ఏమి? నేనందగత్తెను కానందునా? చెప్పుము. నీయిష్టమువచ్చిన మాటలు నేర్చుకొందును? నీచిత్తమువచ్చి నకట్టు, కట్టెదను. నాకు విద్య లేదందువా? కొంతవఱకు జదివితిని. యింకను కావలెనన్నా, అట్లే చదువుకొందును. బడికి పొమ్మందువా? బడికిపోదును. యింకెవ్వరైన జదువుకొనెదనా? యింటివద్దనే జదివెదను. నీ మాట [illegible] నీ కృప నాపై ప్రసరింపుము. ప్రాణేశ్వరా, [illegible] ప్రకాశింపుము. [illegible] నీ [illegible]. నీ [illegible] ముఖ్యము. నీ [illegible] నాకు, [illegible], జీవితము [illegible] నాకు, [illegible]. నీత్రృప్తియే నేను వాంఛించునది. నీప్రేమయే నేనాశించునది. మనోహరా! యువతులు [illegible], అయ్యో, హా, [illegible]. [illegible] దేనికి తగనో, [illegible] నిన్ను [illegible] నశ [illegible]. [illegible] నీప్రేమమే నాకాసంగిన, ప్రపంచమంతయు నాకొక [illegible] నా ప్రాణేశ్వరునితో నన్ను హృదయ [illegible] జేసెదవా?'

యని సుగుణ, తనలో తాను దలపోయుచు భర్త నిర్లక్ష్యతను దూర్చి మిక్కిలి వాపోవుచుండ, నొకనాడామెను ప్రేమించు నొద్ద

మరునాడు. కాని నేడు వచ్చెను. రేపే యాతనిరాక. అంతకుదక్క వేరే యొక భర్త యేడు వ్రాసియుండలేదు.

సుగుణ ఒక్కసారిగ ప్రేమ సౌధముల నెక్కెను. సగర్వితయై, భర్తరాకను నిరీక్షించుచుండెను. ఆ నాడామె వేసిన ముస్తులు ద్విగుణీకృతసౌందర్య మామెకు నమ కూర్చెను. సుశీల మాటి మాటి కామెకు చెప్పును 'అక్కా యింతమాత్రపు మగనికై, యెంత యాతురతయే? ఎంతకాలమునుండి నిన్నాతడు స్మరింపక పోయినను, ఆతడన్న నెంతయభిమానమే మని యెగసక్కెముగా, "సుశీలా నీకు కోపము వచ్చినను సరే చేకాని, నా భర్త విషయము నీవేమన్నను వదనే అమ్మతో జెప్పి, నిన్ను ... ...

అని చెక్కిలి నులిమించు చుండెడిది సుగుణ.

సుగుణ సంతోషము నేమూతేసు. భర్త తనను తప్పక ప్రేమించెను. ఓ చేసి నిదినసంతో ... చున్నను యిప్పుడైన తప్పక ప్రేమించును. ముమ్మాటికి నిజము." అని యూహించు చుండెను. అంతలో తిరిగి సందేహ మామెను బాధింప, ఒకవేళ నాతడు ప్రేమించనిచో నెట్లు? అనగా, నాయందేదియో గొప్పతనమున్నదన్న మాటే గదా? నాయీ వేష, జీవితమునుసరిపోయినట్లే వేషచూపు, వేషమాట వేషనడక, వేషయుండ మాతనికి గిట్టకపోయి నన్నమాట. దానికి జేయవలసినదేమున్నది? తగినవిద్య నభ్యసించుటే అని యేదో వెఱ్ఱి యాలోచనలో మునిగి యూనాటి కాలాగ గడిపెను.

మఱునాడు ప్రేమించుగు అనుకొని ప్రియుడు, అత్త వారింటి లోకాలిడెను. అతని మొగమునకు, ప్రసన్నమగుటకై నెప్పుడు, ఉదాసీనత నిర్లక్ష్యము ప్రేమ సామాన్యమై అత్తవారి కందరకు బొడగట్టెను. మాటలందు మాత్రము మేటి తీపిని జూపుచు నింటిలోనివారి నెల్లరి కుశల ప్రశ్నములువేసెను. పిదప సుగుణ గదిలోనికేగి, 'సుగుణా నీవు సౌఖ్యముగనుంటివా ? యని యడిగెను.

సుగుణ పెద్దనిట్టూర్పు విడిచెను. మీరులేని లోటుదప్ప, వేఱ సౌఖ్యమేమియు లేదనిజవాబిచ్చి భర్తమాటలలో నేవిధమైన ప్రేమగాని, వాత్సల్యముగాని, చేరికగాని లేకపోవుట గని, మిక్కిలి విచారించుచుండెను.

ప్రే —'సుగుణా, ఏమి నీమొగమంత చిన్నబుచ్చుకొన్నట్లున్నది?

సు —ఇంకను, చిన్నబుచ్చుకొన్నట్లున్నదేమని యడిగెదరా? అయ్యో నేటికేడాదియై పోయి, యిప్పటికి గాని రాకున్న మీకై నేనెట్లోర్తునని యెదరు? నాథా నాపై మీకింత కోపమునకు నేనేమి యపరాధమును జేసితిని?

ప్రే —నీవా? పిచ్చిదానా- నీవేమియు నపరాధము జేయలేదు. నీకే నేనపరాధము జేసితిని.

సు —మీరట్లనుట న్యాయమా?

ప్రే —ముమ్మాటికిని న్యాయము. ఏపాప మెఱుగని నిన్నావిధముగ మఱచితిని. అని మొగమొక వైపునకు గ్రిప్పుకొన, సుగుణ కొయ్యవలె నిలువబడి, దీనికంతకు తనయందలి హీనతయే కారణమని యెంచి, యొయ్యారములు నూతనఫాగసులు అట్టి మహా భోగులకు వానికితగు ననేక విధములగు నాజూకులు తనదగ్గర లేకపోవుటయే, ఇట్టి యభావమునకు గారణములని సుగుణ కనిపెట్టెను. భర్తను వశపఱచుకొని ప్రేమను సంపాదించుకొనుటకై యెట్టి నడవడియైనను భార్యకు గావలసినదని యెంచి, నాథా! నేను బాల్యము నుండియు పేదదాననగుటచే, మీవంటివానికిజూపి, సంతోష పఱుపజాలిన, నాజూకులు నాదగ్గర లేవని యెరుగుదును. అట్టివి, ప్రస్తుతము నాయింటి వాతావరణములందును జిక్కుటకు సాధ్యములు కావు. కావున - అని యూరకొనెను.

ప్రే—'కావున—? అని ప్రశ్నింప

సు—(సిగ్గుతో) - నేనుతిరిగి స్కూలులో ప్రవేశించి, చదువు కొనగోరుచున్నాను. మీరు శెలవిచ్చెదరా?

ప్రేమసింగు నిర్ఘాంతపోయి 'సుగుణా! పెండ్లియైకూడ స్కూలుకుపోయి చదువుకొనుటా?'

సు—ఏమి, అట్లనెదరు? ఇంతకును మీరు శెలవిచ్చినచో నని యంటినికదా? మీ యంగీకారముపై జేసిన దానిలో దప్పేమి?

ప్రే—నా యంగీకారముకేమి? నీకిష్టమున్నచో నవశ్యముగ ప్రవేశింపుము.

సు—మీరు మనస్ఫూర్తిగ సమ్మతించితిర ?

ప్రేమసింగాలోచించి, యువతియు తన మెప్పును పొందుటకై యేదా యని దలచి 'నామనస్ఫూర్తిగ నంగీకరించితిని. సుగుణ! మఱియొక సంగతి. నేను డెప్యుటేషనుపైబోయి, పనిలో జేరవలసియున్నది. తిరిగి వచ్చుటకు చాలకాలము పట్టును. నీకు వలయు సౌకర్యములకేమియు లోపముండ గావలసినప్పుడు సొమ్ము పంపుచుందును.' అని, సుగుణ తలపక, ప్రేమసింగునకును నాడు ప్రథమ పరిచయము గలిగినప్పటినుండి జరిగిన కథయంతయు నాతనికి జ్ఞప్తికి దెచ్చెను. ప్రేమసింగది యంతయునొక కల యనుకొని జ్ఞప్తికి దెచ్చుకొనెను.

తరువాత నాతడు సుగుణ గదివదలి విశ్వనాథుని గలిసికొని 'మీకు నెల 1 కి 20 రూపాయలు మనియార్డరు వచ్చుచున్నవా?' యనెను. అతడు వినయపూర్వకముగ 'వచ్చుచున్నవ'నెను. ఆనెల బరాతముగాక, అతని పిల్లలకు చదువు జెప్పించుటకు గాను 200 రూపాయిలు నగదుగ నాతనికిచ్చెను. ఆమఱునాడే బయలుదేఱి, ప్రేమసింగు కాంపౌను వదలిపోయెను.

సుశీలకు బావగారి చర్యయేమియు నచ్చలేదు. ఆతని దర్జాయును, మిథ్యాభిమానమునకై జేయుచున్నట్లు చేసిన విలాసమును ఆమెకు తల నొచ్చునట్లుండెను. తల్లితో 'అమ్మా! ఏమిటమ్మా! యీయన గర్వము? తన కైశ్వర్యమున్నదని మీరా యిట్టి దాతృత్వము? అక్కతో మనసువిడిచి మాటలాడనైన లేదుగాని, యీవిలాసము లెందుకు? ఈకుశల ప్రశ్నము లెందుకు, ఈ రాకపోకలెందుకు?

కుముదకు కూడ నల్లుని చర్యలేమియు నర్థము గానట్లుండెను. విశ్వనాథునకు మాత్రము అల్లుడొక దర్జాపురుషుడనియు, జేతికి యెముక లేదనియు దోచెను. సుగుణ కాతని రాకయు, పోకయు మనస్సు ననేక విధముల బాధించుచుండెను. అంతలోనే వచ్చి అంతలోనే పోయిన యాతడామెను ప్రేమించెనా? యను సందియములోబడి కొట్టుకొను చుండెను. తన గదిలోనే బరుండి విరహావేదనచే క్రుములుచెను

కొంతసేపటివరకు నెవ్వరును సుగుణయొద్దకు పోలేదు. ఎట్టకేలకు, సుశీల తన నైజహాస్యమును మాని సోదరికి మనఃపూర్వక సానుభూతిని దెల్పుటకు గాబోలు, సుగుణ గదికి వచ్చెను. సుగుణ మొదలు నఱికిన మహావృక్షమువలె శరముచే గూల్పబడిన పక్షిపోలె పవమానాఘాతముచే విరుగబడిన పత్త్రముభంగి నేలం గూలబడి యుండెను.

'అక్కా- అక్కా! ఏమి యీవిరుద్ధము? నేలంబడుట తగునా? లెమ్ము-లెమ్ము' అని సుశీల బిలువ సుగుణ చటుక్కునలేచి 'సుశీలా! మీబావగారేరీ? నాతో మాటాడనైన యుండిరా యేమి? చెప్పవటే? అయ్యో! ఆలసించెదవేమే? నీకు తగునా సుశీలా?' యని మనంబు నందలి కరంబు దుఃఖము వెల్లివిరియ కేకలువైచురీతి నఱచెను. సుశీలయు మిక్కిలి జాలినొంది 'అక్కా! నేను నవ్వులాటలికనిన మాటలు? ఆహా! యెంత నిజములైనవి? నీభర్తకింత దయాదాక్షిణ్య

ములు లేకపోవుటెంత యాశ్చర్యకరమే.' యని బదులుజెప్పి తిరిగి సుగుణ కన్నులనుండి నీరు జలజలరాల 'అయ్యో! సుశీలా! యెచ్చట నుండిరో చెప్పరాదా' యని యడిగెను.

సుశీల ప్రేమసింగు వెడలిపోయిన వృత్తాంతము జెప్ప, సుగుణ శిలాప్రతిమవలె తెల్లబోయి 'ఆహా! వెళ్ళునప్పుడు కడసారిగ నాతో జెప్పనైన లేదే. నేనెంత పాపాత్మురాలను? ఎంత దౌర్భాగ్యురాలిని? సుశీలా! ఇక నేను బ్రతుకుటెందులకే' యని యొక్కుమ్మడి నేడ్వం దొడగెను. చెన్నెలామె కెన్నియోవిధముల సంక్షేపమనముం దీయ గోరి విఫలయయ్యెను.

నాటి దినమంతయు సుగుణకు జ్వరరోగపడి యున్న మధికమై గుండెలు దడదడ కొట్టుకొనుచుండె. కొంతసేపటికి తల్లివచ్చి కాఫీ యివ్వ నామెకు గొంత శమనము గలిగెను. అంత సుశీల తనలో మగ వారి దౌర్జన్యమును, కాపట్యమును, ప్రేమరాహిత్యమును గూర్చి సుగుణ వినకుండ దల్లితో నెంతయోసేపు చర్చించుచు చివరకు 'అమ్మా! ప్రేమకును, శిర గౌరవములకును, యేమాత్రమును సంబం ధము లేమనుమా. ఎప్పటికైనను, స్త్రీగాని, పురుషుడుగాని తమ యంతరము దాటిన మానవుని వివాహము జేసికొనుటకన్న నది మానుటే సర్వోత్కృష్టమును. అయ్యో! అక్కగతి యెంత దీనముగ నున్నది? పూర్వము దుష్యంతునిచే పరిత్యజింపబడిన శాకుంతల దృష్టాం తము జ్ఞప్తికి వచ్చుచున్నది సుమా' యని కడుంగడు వగచిన దయ్యెను.

ప్రేమసింగట్లు సుగుణను వదలినవాడై యతి విశ్రాంతిమొయి నొక స్వేచ్ఛానిశ్వాసము విడిచెను. అమ్మయ్యా! ఇప్పటికి కొంతస్వేచ్ఛ గలిగినదిగదా. సుగుణకును, ఆమె కుటుంబమునకు గావలసిన యాధా రము జూపితినిగదా. వారియెడల నెట్టి యపరాధమును జేయక పోవు టకు, దైవమే సాక్ష్యము. తిరిగి నేను సిమ్లానుండి వచ్చిన మాట గదా. అప్పటి పరిస్థితులప్పటివి.

పదునొకండవ ప్రకరణము.

విద్యాపేక్ష.

కాండ్వాకు ఒకదినము ప్రయాణములో భూపాలమను పట్టణము గలదు. అచ్చట నొక క్రైస్తవస్త్రీ పాఠశాలను నిర్మించి అందు స్త్రీలకు చక్కని నడవడి, విద్య, గృహకృత్యజ్ఞానము, మున్నగునవి నేర్పుచుండును. అందు గొప్పవంశపు యువతులు, ధనికులు మాత్రమె చదువ నోపుదురు. దానికి అధికారి 'మిస్, ఇజబెల్.' అను నాంగ్లస్త్రీ. ఆమె కడు నిపుణురాలు. యే శిష్యురాలెట్టి ప్రావీణ్యము గలిగియుండెనో తప్పకుండ గ్రహించగలిగెడిది.

సుగుణ యీ స్కూలు విశేషము విని తన యుత్తరముల జవాబులను చూచుచుండ నొక యుత్తరము వ్రాసినది యిట్లుండెను.

ఇజబెల్ అమ్మగారికి —

నేను కాండ్వా వాసిని. నాతలిదండ్రులు కడుపేదలు. కొంత వఱకు ఇంటివద్దనే విద్యను పొందితిని. గృహిణీ ధర్మములు తెలిసికొనుటకు మరియు విద్య నాకిప్పటివరకు లభించనిచే మీయొద్ద శుశ్రూష జేయదలచితిని. అవివాహితను. దయయుంచి మీ స్కూలులో జేర్ప ప్రార్థించుచున్నాను. సాలుకు 100 రూపాయలు జీతము పుచ్చుకొందురని వింటిని. ఇచ్చుటకు సిద్ధముగ నున్నాను.

ఇట్లు,
ప్రియశిష్యురాలు
సుగుణ.

ఇజబెల్ యీయుత్తరము చూడగనే, యింత పేదబాలికకు కూడ తనయొద్ద చదువుకొనుటకు గల యాశక్తి కచ్చెరువంది, నిజముగా సాలునకు నూఱు రూపాయిలు నిచ్చుటనుండి తేగలుగునో యని

శంకింపజొచ్చెను. ఏమైనను ముందుగనే జీతమును పుచ్చుకొనునది కావున అట్టి సందేహముతో నిమిత్తము లేకుండ శీఘ్రముగ వచ్చి స్కూలులో జాయిను కావలసినదిగ తిరిగి సుగుణ కుత్తరము వ్రాసెను. ఆ యుత్తరము ప్రకారము వారము దినములైన గడవకుండ సుగుణ భూపాలమును జేరి స్కూలునందు ప్రవేశించెను.

ప్రేమసింగు, విశ్వనాథుకు నెల 1 టి 20 రూ లు పంపించుట కిదివరకే యొప్పుకొనెను. తిరిగి రెండవసారి సుగుణనుజూచి, సిమ్లాకు బోయి నప్పటినుండియు నెలకు 50 రూపాయిలు చొప్పున సుగుణకు ప్రత్యేకముగ ఖర్చుల నిమిత్తము బంపు నట్లేర్పాటుజేసి అట్లే పంపుచుండెను. ఈవిత్తముతో నామె, యున్నతవిద్య నేర్చుకొనుటకు వీలి చ్చెను.

సుగుణజేరిన స్కూలులోని యువతులందరును ఘోషాస్త్రీలు గాక పోయినను, సుస్థితి దర్జాగలవారు, ధనికులై యుండుటచే, నట్టివారి యభ్యాసములు, కట్టు, బొట్టు, నాజూకులు, నాగరికతలు ముక్తసరులు, మున్నగునవి, సుగుణ యలవాటు జేసుకొనుచుండెను. తనజీవితములో నీవరకెయుండు గొప్పపరిణామము గలుగుచున్నట్లామె తలచు చుండెడిది. ఇట్లుగాక సంవత్సరమగు సరికి, మహారాజగు ప్రేమసిం గుకు తగిన దర్జా గలిగిన భార్యగనే సుగుణ మరి యనుకొనునట్లు తయా రయ్యెను. ఇదిగాక ఇంగ్లీషు భాషయందుకూడ గొప్ప కృషి సలిపెను. నవనాగరికత కలవారు పడిన యువతులలో నెల్ల మిన్నయై యుండెను. తనభర్త తన్నిప్పుడు జూచినచో తప్పక ప్రేమించుననని యూహించెను. ఆతని యుద్దేశ్యములో, ఏమూపులు, ఏదుస్తులు, ఏనడకలు, ఏకట్లు ఏబొకడలు, ఏపలుకులు, వ్యామోహములో అవన్నియు నామెయె యలవాటుజేసికొని తనకవి ఇయిష్టములయ్యెను. యిష్టపడచుకొనెను.

సుగుణ యిట్లు కడుజాగరూకతతోడను, నయవినయ భయం బులతోడను కడువాసక్తితోడను తనయొద్ద విద్యాభ్యాసము చేయు చుండ, మిస్ ఇజబెల్‌కు మిక్కిలి ముచ్చటగలిగి యొక నాడామెతో 'సుగుణా-నీవిచ్చటికివచ్చిన నాటికిని, నేటికిని, నీలోమార్పు గనిపెట్టని వారు, నిన్నానవాలు పట్టలేరుసుమా. తోడివిద్యార్థిను లందరికన్నను నీవు శ్రద్ధవహించి, కడుబీదదాన వయ్యును యిప్పుడొక రాజ్ఞివలె బ్రకాశించుచుంటివి. నీచరిత్ర నిజమైనది దెలిసికొనగోరుచుంటిని. నిజమునకు, నీవీపర కేపురుషునైన జేపట్టులేదుగదా యని యడిగెను.

సుగుణ, తాను భర్తకొనర్చిన శపథమును జ్ఞప్తికి దెచ్చుకొని అమ్మా-నేను వివాహితనని యీనడుమనే మీకు జెప్పితినికదా. తిరిగి మీరిట్టి ప్రశ్న నేల వేసెదరు? నేను చెప్పినమాటనే, తిరిగి చెప్పుచుంటిని. నాయందు మీరట్టి సందేహమేమియు నుంచ నవసరములేదు. ఒక్కటిమాత్రము చెప్పెదను. నాకు వివాహమే యైనచో నొకగొప్ప కుటుంబములోని వానికి భార్యనగుదునని మాత్రము ధైర్యమున్నది. అని' సవినయముగ జవాబిచ్చెను.

ప్రేమసింగు సుగుణ కప్పుడప్పు డుత్తరములు వ్రాయుచుండెడి వాడు. అవి, ఒకస్నేహితునికి వ్రాయు నుత్తరములకన్న నెక్కుడభిమానము గలవై యుండెను. ప్రేమయనుమాట కానివ్రాతలలో నెచ్చటను గానరాకుండెను. ఇంతకును ఆతనికిక సుగుణతో నిమిత్తమేమున్నది? తనకామె యుపకారగుణమునకు మాత్రము చాలియున్నవాడు కావున, నెలకొక యాబదిరూప్యములు బంపుచుండెను. అంతకు దక్క నాతనితో నెట్టియితర సంబంధమును బెట్టుకొన నాతడుద్దేశింపడయ్యెను. తానెప్పటికైన తిరిగి స్వగ్రామము చేరునప్పటికి పరిస్థితులు మారకుండునాయని యూహించుకొనెను. కాని ఆమారెట్టిదో మాత్రము గ్రహింపలేకుండెను. సుగుణ జీవితమునకే భంగమైన వచ్చునని ఆత

షను కోనకున్నను, ప్రియంవదను మాత్రము తాను పెండ్లిచేసికొనుట స్థిరమని యూహించుచుండెను. కాని సుగుణ సజీవయైయుండ ప్రియంవద తనకు భార్య యెట్లానో ఆతనికే గోచరము గాకుండెను. వత్సరములు గడచిన కొలదియు, తానొకప్పుడొక స్త్రీని వివాహ మాడెనను సంగతినే మఱచిపోయిన వాడయ్యెను.

ఇక ప్రియంవద చరిత్ర. ప్రియంవద యొందరెండవయేట యువసులను ద్రోసివచ్చెను. మనఃప్రవృత్తిగ, ప్రేమపింగునే ప్రేమించెను. కాని తన ప్రేమ విషయమునాతనికిగాని, తల్లిదండ్రులకు గాని, అంతమాత్రమును తెలియ జేయకుండెను. ఒకనాడామె తల్లి రుక్మాబాయి కూతురను బిలచి, ప్రియంవదా? ఇక నీకు పెండ్లియగుట తటస్థించునాయని సందేహము కొడనున్నది. ఇప్పటివరకు నీవెవ్వరని తిరింపజేతివి. నీయభిప్రాయమేమి? యని యడిగెను. అందుకు బదులుగ తల్లితో, అమ్మా ఆవిషయమై నీకు బెంగయేల? నేనదివరకే ఒకని ప్రేమించితిని. ఆతడును నన్ను ప్రేమించియే యున్నాడు. కాని తనప్రేమ సంగతి నాకాతడెరింగింపడయ్యెను. ఆహేతువుచే నావివాహము ఇంతవరకును జరుగలేదు.

రుక్మా — ఆతడెవరు ?'

ప్రి — ఆతడెవ్వడైననేమి? ఇప్పుడుమాత్ర మాతనిపేరు నేను చెప్పను. ఎప్పటికైన నేనాతనినే పెండ్లి చేసికొందును.

రుక్మా — కోరి, ప్రేమించి, నిన్ను వరించినవారి నెందరినో కాదని, యేయనామకునో ప్రేమించితివా? ఆహా యెట్టిమూర్ఖురాలవే!

ఈమాటకు ప్రియంవదకు రోసమువచ్చి, అమ్మా, నీవట్లు నేను వరించిన యువకుని దూషించెదవని కలనైన ననుకొనలేదు. నీకు న్యాయమా?' యని కన్నీరుగార తల్లిపై కోపగించుకొనెను.

పండ్రెండవ ప్రకరణము

ఇట్లు, సుగుణ యొకరీతిని, ప్రేమసింగొక రీతిని, ప్రియంవద వేఱొక రీతిని, వారి, వారి, యూహా ప్రపంచములలో దిరుగాడుచు సమయములకై వేచియుండిరి.

సుగుణ ప్రియంవదయను నొక వ్యక్తి తన కాటంకముగ నున్నదని యెఱుగదు. ప్రియంవద, సుగుణయను నొకయువతి, తన ప్రేమ కడ్డంకమని యెఱుగదు. ప్రేమసింగు, సుగుణ తన కాటంకమని యెఱిగియు, ప్రియంవద మాత్రము తప్పక తనను గృహిణి కాక తప్పదని యూహించుచుండెను.

పంద్రెండశ ప్రకరణము.

సేవకావృత్తి

సుగుణ, స్కూలులో ప్రవేశించినది, ప్రేమసింగు సిమ్లాకు బోయినది, నిప్పటికయిదు సంవత్సరములు పైనయ్యెను. సుగుణ విద్యావిశేషములు, దినదినాభి వృద్ధిగాంచుచుండ, మిస్ ఇజబెల్ యొంతయో సంతసించుచుండెను. రెండు మూడు సారులామె సుగుణ వివాహమును సంబంధించిన ప్రశ్నములు వేయుచుండెను గాని, తద్విషయమును నెట్టి మాటలేవియు సుగుణ ఆమెతో ననకుండెను.

సుగుణ యుక్తవయస్కురాలై యించుక పొడగరి యయ్యెను. శరీరమున కదొక విధమగు ఛాయమెఱుగు గలిగెను. ఆమె కట్టు బొట్టు తీరు, చూచువారి కతిముచ్చట గొల్పుచుండెను. తోడి విద్యార్థినుల కన్న నామెలోని గొప్పవిశేష మేమన, విద్యయెక్కువైన కొలదియు వినయము, పెద్దలయందు భక్తి సిరిమి మున్నగు సుగుణము లామె కెక్కువగుచుండెను. పైవారి కవి తగ్గిపోవుచు, గర్వము, అవిధేయత మొదలగున వధికమగుచుండెను. సుగుణ ఒక్కొకప్పుడు, నానా

డిప్పుడు నన్ను జూచినఁ దప్పక ప్రేమించునేమోయని యానకొల్పు చున్నది.” అని యనుకొనుచుండెడిది.

సుగుణ యీవిధముగ పూర్వపు మాదిరిగాక, విద్యాభివృద్ధి నూతన సొగసులు, క్రొత్తకట్టు, క్రొత్తతీరు మున్నగున వెన్ని నేర్చి కొన్నను, నాటి కన్నింటికిని కారణ మొక్కటియేనై యుండెను. భర్త నెట్లయినను ప్రేమచే వశముజేసుకొనవలెననియే యీమె యుద్దేశ్యము. భర్తృని యోగముచే దినారాత్రములు యుగముల వలె గడుపుచుండుట వలన నామె మొగమున సదొక విధమగు దుఃఖాకృతి యగుపడుచుండెను. ఈడు వారిలో, సుఖముగను సంతోషముగను నుండక, దేదో విచారగ్రస్థయైన దానవలె ప్రతివారికిని పొడగట్టు చుండెను. అందును మిస్ ఇజబెల్ ప్రతినిత్యమును ఆమె నీవిషయమై తర్కించుచు, ‘సుగుణా, నీచింతకు కారణమేమియో దెలుపరాదా?’ యని కూడ నడుగుచుండెడిది. కాని, సుగుణ అది తన స్వభావమే యని జవాబిచ్చుచుండెడిది.

ప్రేమసింగు మొదటి వత్సరమంతయు తానే స్వయముగ సుగుణకును, ఆమె తండ్రికి, సొమ్మును మనియార్డరు చేయుచుండెడివాడు. కాని ఆపిమ్మట ఆతఁడ నొక ‘బేంకు’ మీద బెట్టెను. అప్పటినుండియు ‘బేంకు’ వారే సుగుణకును, విశ్వనాథుకును ప్రతినెలకు సొమ్మును ‘చెక్కు’ ద్వారా బంపుచుండెడివారు. ఈ కారణముచే సుగుణ విషయము ప్రేమసింగు క్రమముగా మఱచిపోవుట గూడ తటస్థించు నంతవఱకు వచ్చెను. కాని సుగుణమాత్రము మప్పుడప్పుడాతని కుత్తరములు వ్రాయుచుండెడిది. ప్రేమసింగు తనకు సావకాశ మున్నప్పుడేమో రెండుముక్కలు గొలికి జవాబిచ్చుచుండెను.

ఏకనాడు మిస్. ఇజబెల్ తన యుత్తరములను జదువుకొనుచుండ నందులో నొకదానియం దిట్లుండెను.

'మిస్. ఇజబెల్ గారికి —'

నాకు మీస్కూలునుండి యెవ్వరినైన నొక యువతెను పాఠకు రాలినిగా బంప ప్రార్థించుచుంటిని. ఇంతవరకును నా పెద్దకూతురు నాకు చేదోడు వాదోడుగా నుండెడిది. కాని యిప్పుడామె పెండ్లియై కాపురమునకు బోవుచుటచే నాకు నాతాలూకు నుత్తరములు, పుస్తక ములు, పేపర్లు చదువువా రెవ్వరును లేరు. నాకోరిక దప్పక దీర్తురని నమ్ముచుంటిని. జీతము విషయమై మీకోలవునకు బద్ధురాలను.

ఉదయపురి.



ఇట్లు విధేయురాలు,
మీరాబాయి

మీరాబాయికిని, మిస్. ఇజబెల్కును యీవరలో నెక్కుడు మైత్రి గలదు. కొంతకాలమామె కీమె విద్యగూడ గఱపెను. ఆకారణ ముచే ఇజబెల్కు మీరాబాయి యుత్తరమును వ్రాసెను.

'పాఠకురాలు' అనగా పఠించునది. మీరాబాయికి కావలసిన కాగితములు గాని, గ్రంథములుగాని యెవరేని యొకరు చదివి విను పించుచుండవలెను. ఇదివరలో పైవారెవ్వరును అవసరము లేకయే సరిగ చదివి వినిపించుచుండెడిది. యిప్పుడామె భర్తతో బోవుటచే నెవరైన నొక యువతి నీపనికి నియమించుకొనుటకు మీరాబాయి స్థిరపఱచుకొనెను.

ఒకనాడు ప్రస్తావనగ మిస్. ఇజబెల్ సుగుణతో మీరా బాయి యుత్తరమును గూర్చి ముచ్చటించెను. దానికి సుగుణ 'అమ్మా మీరాబాయి యనగా నెవ్వరు? పాఠకురాలి పనియనగా నేది? నాకు దానినిగూర్చి జెప్పరా' యని యడుగ.

ఇజబెల్ — సుగుణా! మీరాబాయి యొక జమీన్దారిణి. కాపురస్థలము, ఉదయపురి. ఆమె కొక కుమారుడును నిద్దరు కుమా ర్తెలును' గలరని జెప్పెను.

ఉదయపురి, జమీన్‌దారిణి యని యనుట తోడనే సుగుణ యింకను కుతూహలతతో 'అమ్మా! ఆమె కొమరుని పేరేమో యెఱుగుదురా?' యని యడిగెను. ఇంతలోను ప్రక్కనేయున్న ఇంకొక ఆడమేష్టరు 'ప్రేమ సింగ'ని సమాధానము చెప్పెను.

సుగుణ తన యాశ్చర్యమును పైకేమియు దెలియనీయకుండగ తిరిగి 'పాఠకురాలిపని యేమై యుండును? అని ప్రశ్నించెను. అంత.

ఇజబెల్—సుగుణా! యింత కుతూహలము పడుచుంటివేల? నీవుగాని ఆపనికై బోగోరెదవా యేమి?

సు—నిజముగ నాపనిలో నాక్షేపము లేవియు లేనియెడల నాకు బోవ నిష్టమే.

ఇజ—ఆక్షేపణము లేమున్నవి? ఏమియు లేవు పాఠకురాలిపని పుస్తకములుగాని, కాగితములుగాని, పేపర్లుగాని జదివి వినిపించుటే.

సు — అమ్మా! అట్లయినచో నేనాపనికి బోవసిద్ధముగా నున్నాను. మీరు శెలవిత్తురా? యని యతి దీనముగ నడిగెను.

ఇజబెల్, సుగుణవంటి తెలివితేటలుగల యువతెను విడుచుటకు మొదట యిష్టపడలేదు. కాని, పదే పదిగ నామె తనను బ్రార్థించుటచే తప్పక నొప్పుకొనవలసివచ్చెను.

'సుగుణా! సరే. నీయిష్టము. నీకంత కుతూహలము, ఉత్సాహము నున్నప్పుడు నీకు వ్యతిరేక మేల జేయవలెను? అట్లే గానిమ్ము. కాని నీవు బయలుదేరి ఉదయపురికి బోవుటకు ముందె మీరాబాయికి వ్రాయవలసియున్నది, ఆమె యొద్దనుండి జాబు వచ్చువరకును నీవాగవలెను.

సుగుణ, 'చిత్తమట్లే కానిమ్మ'నెను.

సుగుణకిప్పుడు భర్తృ పునస్సమాగపుటాస అధిక తరముగ నుండెను. తాను [illegible] తన యత్తగారి యొద్దకేయని తెలిసికొనెను. దాన నామె యుత్సాహ మొక్కటియే. ఎట్లయినను భర్తకంటె

ముందుగ తానే ఉదయపుపనికి బోవుట తలపెట్టించుట యొకటి. అతని రాకకు ముందు అతని తల్లిద (ండ్రు)లయొద్దను, చెల్లెం(డ్ర)యొద్దను మసలు విధానము, నేర్చుకొను ..... తనభర్త కాత్మబంధువులగు వారం దరి యొద్దను, శిక్షణపొంది యోగ్యురాలనిపించుకొని, అభిమానమును సంపాదించు కొనవచ్చును గదాయని యూహించెను.

ఇన్ని యూహాలలో మునిగిపోయిన దయ్యును, సుగుణ మొదట తనభర్తకిచ్చిన వాగ్దానము మఱువకుండెను. అతని యనుజ్ఞ లేనిదే, అతని వారికెవ్వరికిని వారిద్దర వివాహమును గూర్చి రవ్వంతయు బహిరంగపఱుపకుండుట సుగుణకు విధియైయున్నది. అట్టి విధిని, యెట్టి పరిస్థితు లందున్నను, ఆమె నిర్వహింపవలసినదే!

ప్రస్తుతము, పై కారణములను బట్టి సుగుణ, అత్తవారింటికి కోడలుగాబోయినట్లుగాక, అధికారిణి యొద్దకు, సేవకురాలు బోవలసినట్లే పోవలెను. ఈసంగతి సుగుణ అనేక విధముల నాలోచించి, జంకక వెనుకంజవేయక, మారువేషము మనస్సును బోనీయక, ధైర్యచిత్తముతో, అత్యుత్సాహముతో, తన గుట్టు నావంతయు దెలియపఱుపక మనసులోనే, శపథమును, పునస్స్మరణము జేసికొని అత్తవారింటికి సేవ కావృత్తికి బోనను వ్యవసాయించెను. భర్తను సంతోషపెట్టుటే ఆమె విధి. భర్తయొక్క ప్రేమ నెట్లయిన సంపాదించుటే ఆమె పూనిక. భర్తకు తగిన భార్యయాటయే ఆమె ముఖ్యోద్దేశము. వేయేల? తన భర్తకు తాను సహధర్మచారిణియై బ్రతుకవలెనేగాని లేకున్న బ్రతుకే లేదను తీర్మానమే ఆమె నిట్టి సేవకా వృత్తికి ప్రేరేపించినది.

పదమూడవ ప్రకరణము

సూతనానుభవము

వారమురినములలో మిస్ ఇజబెల్ కు మీరాబాయి యొద్ద నుండి జవాబువచ్చెను ఇజబెల్ కు వెంటనే పోయి రావలెనని బంధువులని

నదిగా గోరుచు నామె వ్రాసెను. అది అందగనే ఈమె, సుగుణకుదెలి యపఱచుచు 'సుగుణా నీవు వెంటనే ఉదయపురికి బోవుటకిదే యను జ్ఞనిచ్చుచున్నాను. కావున నీవు బొమ్ము. నీవిద్యాబుద్ధుల గూర్చి మీరాబాయి కిదివర కుత్తరములో నేవ్రాసితిని. ఆమెయు కడుసంతసించి నట్లే జవాబులో వ్రాసినది.' అనెను.

సుగుణసంతోష సముద్రములో నీదులాడెను. కొంతసేపటికి దుస్తులు, పుస్తకములు మున్నగునవి సవరించుకొని నాటిసాయంత్రమే పయనమైమఱునాటి మధ్యాహ్నమున కుదయపురికి బోయెను.

సుగుణ ఉదయపురికి జేరునప్పటికి మీరాబాయి అతిఆతురతతో నామెకై గనిపెట్టుకొని నట్లగపడెను. ఆమె తన భర్తతో 'అబ్బా, సరస ఉత్తవారింటికి వెళ్ళినప్పటినుండియు, కాగితములు నేనే చూసు కొనవలసివచ్చి యెంతో శ్రమపొందుచున్నాను. ఇజబెల్ యింకను యెన్నిదినములలో బంపునో పాఠకురాలినని చెప్పుచున్న సమయమునే, సుగుణ లోన కాలుపెట్టెను. మీరాబాయి వెంటనే ఆమె కొనకుర్చీ నియిచ్చి ఏమమ్మా నీవేనా సుగుణవు? నీకొఱకై యే నిరీక్షించుచుంటిని ఇజబెల్ అమ్మగారు కుశలమేకదా? నీవు ప్రయాణబడలిక బడినట్లు దోచుచున్నది. పోనీలెమ్మా ఈవేళకు శెలవిచ్చితినిలే రేపటినుంచి చదువుదువుగానిలెమ్మా. నకే నీకాగది యేర్పాటు చేయబడినది. అందు నీదుస్తులను పుస్తకములను వుంచుకొనవచ్చును, అని తన కుక్కతో తిరిగి శలగాట లాడుకొన జొచ్చెను.

'ఆహా, ఆమెవేసిన ప్రశ్నము లొకదాని వెంబడినొకటివేయుట టుండనిచ్చి, జవాబుకైన, ఆసించకతన దారిని తాను గుక్కను ముద్దా డుచున్నదే! వచ్చినదొక యదుగును రానిదొక యదుగునై యుండ

నీకోజుకు మాత్రము నాకు కలవిచ్చినదట. ఎంత నిర్లక్ష్యము? ఏమి దర్జా? ఎట్టి భోగాభిలాషి? ఓహో, ఈమె యేనా నాక త్తగారగుట? కానిమ్ము. ఇట్టివారి మెప్పు బడయుటకై బహు శ్రమయే ముందు ముందు రానించును.' అని సుగుణ తనలోతాను తృప్తిపడెను.

ఉదయముననే కోట యాథార్త్యము జూడగనే సుగుణ నిర్విణ్ణురాలయ్యెను. అచ్చటి ప్రాకారాలు, బురుజులు, తోటలు, దొడ్లు మున్నగునవి వారి ఐశ్వర్యమును జూపుచుండెను. లోన తూగుటుయ్యెలలు, విద్యుద్దీపములు, సేవకాజనము, వారి భోగపరాయణత్వము తెలియజేయుచుండెను. అట్టి రాజనివాసములో తాను గాపురము చేయగలుగుదునా యను సందియము కూడ నామెకు బొడమెను.

కొన్నాళ్ళవరకు పాతకురాలగు సుగుణకు యేకోవిధముగ భయము, క్రొత్తయు బోవనను, కోట నూతనము గనుపరికంతయు బరిచయమై దినదిన మొక్కింత భయముగా గనుపుచుండెను.

మీరాబాయి పనుపు విరామము లేని మహాయోగి. చదువంతగ రాకపోయినను యెప్పుడు నేదో చదివించుకొనవలెనను సరదా యెక్కువ. చదివినది విన్నను, వినకున్నను పాఠకురాలు చదువుటమాత్రము తప్పదు. ఆదమున సమయమందే స్నేహితులు వచ్చినను, ఏ నౌకరులు వచ్చినను పాఠకురాలి చదివెడిది మానమనక తాను మాత్రము వచ్చినవారితో మాట్లాడుచునే యుండును. రాత్రి సమయములందు ఆమెకు నిద్ర వచ్చువరకును సుగుణ చదువవలసినదే. ఆ నిద్రకు కూడ నిసలు కైము లేదు మాసామిగ? రాత్రి 1? గంటలకు పదుకొను సలవాటున్నను, బడలిక పడినప్పుడును, ఆలోచన పాలోచన లెక్కువైనప్పుడును పెందలకడనే పరుండును. ఆమె కన్నుమూత మూయనదని సుగుణ తెలిసుకొన్నపిమ్మట చదువు మాని తన గది లోనికి బోయి నిద్రించును.

మీరాబాయికి చాల చోట్ల స్నేహితురాండ్రు గలరు. వారు తరుచు ఉత్తరము లామెకు వ్రాయుచుందురు. వాటికన్నిటికి జబాబులు వ్రాయుట గూడ పనియే. ఆమెకు న్యూసుపేపరు జదివి తెలియని యంశములను దెలియబఱచుట గూడ సుగుణ పనియే చేయవలెను.

సుగుణను మీరాబాయి సగౌరవముగ కొన్నాళ్ళవరకు జూచినను, దినములు గడచినకొలది గౌరవము జూపుటమాని చనువును చూపమొదలిడెను. చనువును జూపుటలో హైన్యమును జూపకున్న నదికూడ గౌరవము వంటిదే కదాయని సుగుణ తృప్తి పడుచుకొనుచుండెను.

ఇట్లుండ నొకనాడు మీరాబాయికిని, జయసింగునకును ఒక చిన్నవిషయమై పట్టింపు వచ్చెను. ఒక ఫోటో యుండెను. దాని చట్రము విరుగుటచేతనని మరమ్మత్తునకై బంపబడి నాడే తిరిగివచ్చెను. ఆ ఫోటోను పడమటివైపు గోడకు గట్టవలెనని జయసింగుడు, తూర్పువైపు గోడకు గట్టవలెనని మీరాబాయియు వాదించుకొనుచుండ మీరాబాయి సుగుణను తీర్పుచెప్పవలసినదని కోరెను. అంత సుగుణ తూర్పువైపునకే కట్టిన బాగుండును. సంజకెంజాయలు ఫోటోపై బడి యొంతయు ప్రకాశించు' ననెను. దానికి జయసింగునకు కోపము రాక పోవుటయు మీరాబాయి మిగుల సంతసించుటయు జరిగె. సుగుణ 'నేను చాల యదృష్టవంతురాల' ననుకొనెను. అంతట మీరాబాయి 'సుగుణా! సరే. నీ తీర్పు ప్రకారము తూర్పువైపుగోడకే కట్టెదను. ఇంతలో తోటలోనికిపోయి మల్లెమొగ్గలు కొన్ని కోసుకొని రమ్ము. ఈఫోటోకు గట్టవలసియున్నదని యాజ్ఞాపించెను.

సుగుణ ఆమె యనుజ్ఞపై తోటలోనికి పోయి పూలు కోసి దండగ్రుచ్చి తెచ్చుసరికి మీరాబాయి తన కొడుకు ఫోటోను గోడకు గట్టి ఆతని యాకారాని సౌందర్యమును తిలకించుచుండెను. సుగుణ

వచ్చుటజూచి ఆదంతయు ఫొటోకి తగిలించవలెనని జెప్పెను. ఫోటో జూచునపుడే సుగుణ నిశ్చేష్టితయై యింక తగులుకొనుటకైనను శక్తిలేక నిజముగ బ్రేమసింగే తనయెదుట నిల్చెననురీతి భ్రమించి నేలంబడెను. 'అయ్యో! అదేమి-' యని మీరాబాయి ఆమెను లేవనెత్తెను. వెంటనే తెలివిదెచ్చుకొని జరిగినదానికి సిగ్గుపడి మీరాబాయితో నిజమును జెప్పుటకు వలనుగాక 'అమ్మా! గచ్చు యిప్పుడే కడిగియున్నారు కదా? తడి యింకను పోలేదు. కాలు జారుటచే బడితి"నని యెట్లనో దప్పించుకొనెను. అంతట మీరాబాయి 'సుగుణా! అంత హఠాత్తుగ బడుటచే నీకేదైన గుండెనొప్పి రోగముండునా యని భయపడు చున్నాను. ఏమైననూ, నాదగ్గర పనిచేయువారు దృఢకాయులును, నిరోగులును కావలెగాని రోగిష్టివారు, అల్పబలులు పనికిరారు.' అని మొండి తనముగను, ఖండితముగను ననెను. ఆక్షణమున సుగుణ 'ఆహా! నేనెవ్వరనుకొనుచుంటివమ్మా నీ కోడలను, కొన్నాళ్ళకు నీస్థానమునే అలంకరించుట కర్హురాలనైనదానను' అని చెప్పినచో మీరాబాయి యేమని యుండునని యూహించెను.

మొత్తముమీద సుగుణ కడు భయభక్తులతోడను అతి గుట్టుగను తన విధిని తాను నిర్వర్తించుకొనుచు యెట్టెటులో కాలము బుచ్చుచుండెను. మీరాబాయికన్నను జయసింగామెపై యెక్కువ జాలిని గరుణను గనుపఱిచెడివాడు. ఎవరెట్టిదయను గనుపఱిచిననేమి, తన మనోనాథుడు తనను ద్రోసియున్నంతకాలము సుగుణకు సౌఖ్యమనునది సున్న. ఆతని కొఱకయే మొన్న యిక్కట్టులైనను బడి, యెట్టి హైన్యమునైన బనులకు సిద్ధపడినది గావున ఆమె ఒకరి ప్రేమనుగాని, ఇంకొకరి ఆగ్రహమునుగాని లెక్కచేయకుండెను. దినమొక్కొక యుగమువలె గడుపుచు, ప్రేమసింగు చరణారవిందములపైననే ధ్యానముంచి పరమేశ్వరునిపై భారమువేసి, నాడు మాఱుపేరున విరటుని భార్యయొద్ద సైరంధ్రిగ పనిజేసిన పాండవపత్నియగు ద్రౌపదినిబోలె తన కృత్యములు జాగ్రత్తతో నిర్వహించుకొనుచు దినములు గడుపుచుండెను.

పదునాల్గవ ప్రకరణము.

సఖ్య మైత్రి

సరళకు పెండ్లియైనపిదప కొన్నాళ్ళవరకును తమ చెల్లెలు కమల అప్పగారి యింటనే యుండెను. సుగుణ మీరాబాయియొద్ద ప్రవేశించిన కొన్నిమాసములకు ఆమె తిరిగి తల్లియొద్దకు వచ్చెను. ఆమె వచ్చిన నాడు తల్లి కూతురుల న్యాయమును జూచి సుగుణ ఆశ్చర్యమునొందెను. మీరాబాయి యెంతో ప్రేమతో 'కమలా-వచ్చితివాయమ్మా!' యని కూతురును ముద్దాడునని సుగుణ తలంచెను. కాని అట్టి విధముగ జరుగలేదు. మీరాబాయి తన గదినుండి యీవలకే రాక కూతురు తగినదుస్తులను వేసుకొనినపిదప సమయమును గనిపెట్టి తనయొద్దకు రావించుకొనెను. వారిద్దరును మాటాడునప్పు డెవ్వరైన విన్నచో ఒక అధికారిణి, స్నేహితురాలు మాట్లాడుకొను నట్లుండెను గాని తల్లి, కూతురులువలె గన్పడియుండదు.

సుగుణ మిక్కిలి యచ్చెరువందెను. తల్లిని జూచుటకు ముందుగ కమల తెలియపఱచవలెను. కలసికొని నప్పుడును, తిరిగి విడిచి వెళ్ళునప్పుడును తల్లికి నమస్కరించవలెను. కూతురు గదివేరు, తల్లిగదివేఱు.

కమల ఉదయపురికి వచ్చినరాత్రే మీరాబాయి సుగుణ నామె కెఱింగించెను. సుగుణా కమలలిద్దరు నొకరితోనొకరు మాట్లాడుకొనిరి. తల్లియంతగర్వి గాకపోయినను కమలయు తన రాణివాస చిన్నెల గనపరుపకపోలేక, బెట్టుసరి చాలవరకు కనబఱచుచునే యుండెను. ఎంత చదువుకొన్నదైనను సుగుణ యొక జీతమునకు పొట్టపోసుకొను పాఠకురాలేగదా? ఆమెకు, తనకు సమానతరహా యెన్నడును గలిగి

యుండదను తలంపు కమలకు బూర్తిగా నుండెను. ఏమైనను గుట్టుగల యువతె గావున మీరాబాయికన్న కమల -వేయిరెట్లు మంచిదని చెప్ప వలసి యున్నది.

మఱికొన్నాళ్ళపి దప మీరాబాయి యాహ్వానముపై, ప్రియం వద యుగను పురికి రాన్తై యుండెను. దానికి కారణమేమియులేదు. మీరాబాయి కోరినది గావున ఆకోరిక కొనసాగవలసినదే.

ప్రియంవద వచ్చునని తిరిగి మేనారునుండి వర్తమానము రాగానే, మీరాబాయి యుత్సాహమునకు మేరలేకుండెను. ఆమెకై వేఱు 'హాలు' నిర్ణయింప బడి సుందరముగ నలంకరింపబడెను. 'కమ లా! ప్రియంవదనుజూచి యెంతకాలమైనదే! నిజముగ ఆమెకుసరి యగు చక్కదనము, విద్య, స్థితియెవ్వరికున్నది?' అని మీరాబాయి కొమార్తెతో జెప్పుచుండెడిది.

సుగుణ చాలసారు లామెనోటినుండి యానూతన యువతెను గూర్చి అతిగొప్పగా చెప్పెనూటల నాలకించి, ఆమె యెవరోధనికు రాలు, విద్యావతి, రూపవతి గానోలును లోలోన దలంచుచుండెడిది. కానన్ను మీరాబాయి అంతెగ పొగడునాయుని యు నూహించు నుండె డిది.

ఆపైని, నాల్గుదినములకే, ప్రియంవద వచ్చెను. ఆమెకు నిరుప మాన గౌరవమును జూపుచు, మీరాబాయియు కూతురును స్వాగత మిచ్చి లోనికి గొనిపోయిరి. చాలసేపటివరకు వారివారి కుశల ప్రశ్నల లోమునిగి, మీరాబాయి, సుగుణకు తెలిపెచ్చెను.

సుగుణ ప్రియంవదను జూచెను. ఆమె యుద్దేశ్యములో, నాయు వతె బహుసౌందర్యవతియని స్థిరపఱచుకొనెను. మీరాబాయి ఈయువతె పైజూపిన, ప్రేమలో లక్షవ వంతైనను, కన్న కూతురగు కమలపై జూపకుండుటకు సుగుణ మిక్కిలి యాశ్చర్యపడెను. కోటీశ్వరులైనను

లెక్క చేయని మీరాబాయి ప్రియంవద వచ్చియు రావడము తోడనే లేచి, కౌగిలించుకొనెను. చేయి, చేయిలో వైచి లోనికి గొనిపోయెను. అంతకు క్రితమే, తయారు చేసిన మల్లెపుష్పముల దండ నామెకు తానె స్వయముగ వైచెను ఒకరిద్దరు సేవకు రాండ్ర నామెకు సేవకై యేర్పాటు జేసెను. ఇవన్నియు జూచి సుగుణ. ప్రియంవద యొక్క చరిత్ర దెలిసి కొనవలయునని కుతూహల పడుచుండెను.

ఆనాడు చాలసేపటివరకు సుగుణను, మీరా, మొగమెత్తైనను జూడలేక, ప్రియంవదా సంభాషణములోనే గాలక్షేపమాయెను. ఇక సాయంకాల మగుసరికి, తలనొచ్చుచున్నదని వైశ్యోపచారములు సేవకు రాండ్రచే జేయించుకొనుచు తనగదిలోనే బరుండెను. ఆమెకబురు బంపకుండ తానే పోవలెనని సుగుణ తనగదిలోనే యేదో పుస్తకము చదువుకొనుచు కూర్చుండెను. అంతలో ప్రియంవద విశ్రాంతికై యొక్కతెయు తోటలోనికి బోవుచు, సుగుణ గది ప్రక్కనుండి నడచుచుండెను. ఆమె నడకలోని యొయ్యారమును జూచి సుగుణమిక్కిలి యచ్చెరువొందెను.

అట్లు పోవుచు, బోవుచున్న ప్రియంవద, సుగుణను జూచి అట్లే యాగి 'ఏమమ్మా, మీరును, మీరాబాయిని జూచుటకై యే వచ్చినట్లున్నారే,' వారికి మీకు నేమిబంధుత్వము? అని ప్రశ్నించెను.

సుగుణ. తానింతవరకును చదువుకొనుచున్న పుస్తకము వాకిల బెట్టి 'దయచేయు మమ్మాలోనికని యొకకుర్చీని ప్రియంవదకిచ్చెను.

ఒకరినొకరెరుగకుండ నొకేపురుషునికై పెనగులాడవలసి యున్న యాయిద్దరు యువతులు నొక్కచో గలసి కూర్చుని, సంభాషించు కొనట కదియే మొదటిసారి.

సుగుణ ప్రియంవదనట్లు సత్కరించి 'అమ్మా మీరు వచ్చుటచే మీరాబాయమ్మ కెక్కలేని యానందము గలిగినదిసుమాయనెను.

ఆమాటకుచిఱునవ్వు నవ్వుచు, 'ఔను, నేననిన యీకోటలోని వారందరికిని చాలగౌరవము అందును, మీరాబాయమ్మకు నాయందు మఱియు నెక్కుడుప్రేమ అమ్మా నీపేరేమి?

సు —'సుగుణ'

ప్ర —మీకును రాణిగారికిని యెట్టిబాంధవ్యమని తిరిగి ప్రశ్నించెను.

ఆ ప్రశ్నవేయబడుటతోడనే సుగుణ తనజీవితమంతయు నొక్కసారి మనోనేత్రముతో జూచుకొనెను. 'నాకును రాణిగారికిని యేమియు బాంధవ్యములేదు. ఆమెనుసేవించుసహకారిణినని నమ్రతతో జవాబిచ్చెను. ఆమాటలువినుటతోడనే, ప్రియంవద మొగమున నొక్కసారిగ నొకవిధమగు మార్పు కానవచ్చెను. అంతవఱకును రాణికిబంధువనుకొనుచున్నక ముంగోనచ్చిన నాగరికని కాని లేకున్న నాగరికపోయెడిదేమో ననుకొంచు న్నట్లుగ. 'ఆహా,గా' నని యించుక దీర్ఘముచేయుచు కొంచెమీసడింపుగ ననెను సుగుణకు మనస్సుచివుక్కుమనెను. ఆక్షణమున 'ఓ ప్రియంవదా, నీవెక్కడనుండియో జూడవచ్చిన చుట్టమవు నేవన్ననో, యీకోటకు, ముందు రాణిగా నైయున్న ప్రేమానుబంధము నర్థించినవా!' యనిన, ప్రియంవద సేవకురాలో యని ఆమె తలంచెను. కాని సుగుణకు కొన్నిరోజులైన పిదప, ప్రియంవదయే, మీరాబాయి, కమలలకన్న నెక్కుడు మైత్రి గనుపరచెనని తెలిసికొనగల్గెను. దీనికి గారణము, ఆమె విద్యావంతురాలగుటయే; సాధారణముగ, నెట్టి బెట్టుసరివారైనను, చదువుకొన్నవారు చదువుకొన్నవారితో సంభాషించుట సహజము గదా?

— —

పదునైదవ ప్రకరణము

రంటివార్త

ప్రియంవదను ప్రేమించి వరించిన యువకులలో విష్ణుకుమార్ అను నాతడొకడు. ఈతడన్ని విధముల యోగ్యుడును, ధనవంతుడునై యుండెను. పిత్రార్జితమెక్కువగ లేకున్నను దాయాదులనుండి యొకచిన్న ముఠాకు వారసుడై యుండెను. ప్రియంవదకు మాత్రమీతని మీదను, యితరులమీద వలెనే ప్రేమసున్న. ఇతడనేక విధముల నామెను వశపరచుకొన జూచినను. ఆమెస్పష్టముగా 'నాకై నీ వాసించుకొనుట నిష్ప్రయోజనము' అని వాఙ్మూలముగను, వ్రాతరూపముగను గూడ దెలియపఱచెను. ఐనను, స్నేహ సంపర్కము గాక్రు, నామెను బట్టే యాతడు ప్రకులాడుచుండి, యెల్లగో లేని సంబంధము గలు పుకొని, మీరాబాయి కోలకు జూడవచ్చెను. ప్రియంవద మొగ మైన నొకసారి చూడవలె నాతని కామె గనిపించుటకు గూడ నసహ్యపడుచుండెను.

మీరా, కోలకు వచ్చిన బంధువులందఱకును వేఱువేఱుగదులు కేటాయించబడెను. యెప్పుడు బంధుసమృద్ధిగో నుత్సాహము జూపు మీరాబాయి యెట్టిదూరపువారు వచ్చినను ఎనదర్శానంతను పెలిబుచ్చు చుండెడిది. కాని వచ్చినవారు స్థితిగతులుగల్గినవారై ధనికులై యుండి నచో మాత్రము తగిన సత్కారము నామెవల్ల బొందనర్హులు. మిగిలిన వారు 'కందా'లో భుజించు బంధువులే. వారితో సంభాషించుట గాని, ముచ్చటించుటగాని మీరాబాయి జరుపదు.

విష్ణుకుమారు మాత్రమట్టివాడుగాక, ఒకవిధముగు ముఠాదా రుడే గావున, మీరా ఆతనినిగూడ మిగుల సన్మానించెను. వలయు

సేవకులను నియమించెను. అన్నివిధముల నాతనిని తన యాత్మీయునిగ భావించెను. ఇన్నిచేసినను, విష్ణు హేమ ప్రియంవదను వరించి నట్లామె తెలిసికొనలేకపోయెను. అట్లు తెలిసికొనియే యున్నచో, నాతని నెట్లో విడుదల చేసికొనియే యుండెడిది. తన కుమారునకు పెండ్లి చేయ నుత్సహించిన ప్రియంవద నాతడే వరించెనని తెలిసికొన్నచో, మీరాబాయి కాతని విరోధము గదా!

విష్ణుకుమార్ వచ్చి నేటికి 2 రోజు లయ్యెను. ఎట్లనో వీలుజేసి కొని, అతడు ప్రియంవదతో, సరస సల్లాపముల నాడనెంచి ఆమెను గలసికొనెను. ఏకళనున్నదో, ప్రియంవదయు కూడ నాతనితో సరాగ్లా డుటకు నెనుకీనుక, కమలకు ... బరా, నాముప్పురును తోటలో సంభాషణము పోవుచుండిరి.

సుగుణ వారిని ముగ్గురిను తనగదిలోనుండియే జూచెను.

ప్రియంవద, విష్ణుకుమారుతో మాట్లాడ నిచ్చగించుటకు గారణ మారాతనితో నిమ్మళ్ళుగ తనను నమ్ముకొననలవని జెప్పుటకొఱకే యై యుండెను. తోటలోని, వారి సంభాషణవలన కమలకు బూర్తిగ స్పష్ట మున సంగతియే. కమల సుగుణతో 'అమ్మయ్యా! ప్రియంవద స్పష్టముగా నతనిని పెండ్లి యాడనని చెప్పినదిగదా. మా అంటుటే కోరికయు, ముఖ్య ముగ నా ... కోరికయు, నారాయణన్న ప్రియంవద భార్యయౌటయే. ఈ మియు నారాయణన్న నే ... కాని ... మరింగిమెను ... తో లేదో తెలియకున్నది. అని అనుకొన జొచ్చెను.

వచ్చిపోయెడి బంధువులను సత్కరించుటలో మీరాబాయి చాల అలసిపోవు చుండెను. ఒనాడామెకు తలనొప్పిగనూడ నుండుటచే సుగుణను పిలిచి, సుగుణా-నాకు తల నొచ్చుచున్నది. మంచి, హాస్య రసప్రధానమై, మనకో రంజకమగు గ్రంథమేదేని చదువుమా. యని యాజ్ఞాపించెను.

ఆట్లాజ్ఞాపింపబడినదై సుగుణ యొక హాస్య గ్రంథమును దీసికొని మీరాబాయికి జదివి, వినిపించుచుండెను. అమ్మగారికే యే హాస్యమును రుచింపక, నొప్పి యెక్కువై, పారము చాలింపుమని కోరెను. సుగుణయు పుస్తకము మూసి తలవుదీసికొని పోవుచుండ నంతలో నొక సేవకు డొక టెలిగ్రాము పట్టుకవచ్చి మీరాబాయి కందజేసెను. అంత నదియందుకొని మీరాబాయి సుగుణ కదియిచ్చి 'చింపి చదువుమనెను. సుగుణ చదివి యిట్లు అర్థము చెప్పెను. సాయంత్రము 6 గంటలకు ఉదయపురికి చేరుచున్నాను. ఆరోగ్యముగా నున్నాను. మీరందరు క్షేమమని తలతును. సుందరరావు నాక్షేమము.

ఇట్లు
ప్రముఖుడు

సుగుణకు క్షేమమని అనిపించుచుండెను. గుండెలు దడ దడ కొట్టుకొనుచుండెను చేతులు వణకుచు హస్తములందును. మొగమునందు చెమట బట్టెను. ఆమె మొదలామె యెరుగనట్టి స్థితిలో బడెను. అవన్నియు పరికించుటకు మీరాబాయి కేమి గానవలెను? కొడుకు వచ్చునని సంతోషములోనే, యెగిరి గంతులై చెనా యనునట్లు 'ఏమీ క్షేమముగా వచ్చునా? నేనే! నేనే!' యని రెండు మూడు సారులు బిగ్గరగా నవి మాటలనే 'సుగుణా సంతోషమా పోయి కమలను పిలిచికొని రమ్ము' అని యాజ్ఞాపించిన దయ్యెను.

సుగుణ, మీరాబాయి మాటలను వినగల్గుటకు గూడ శక్తిలేనట్లు, శిలా ప్రతిమవలె నట్లు కూర్చుండెను. రెప్పవాల్పక నా యుత్తరము పై తనచూపులన్నీ నిల్పుచుండగా చూచి, మీరాబాయి, ఆ సుగుణా సుగుణా అదేమి-దయ్యము పట్టినదానివలె నట్లు చూచెదవు? కమలను పిలువమని చెప్పితివిగదా? యని గద్దించి ప్రశ్నించు సాతమే నుంచు నట్లు

చెను. అంత సుగుణ కుర్చీపడి యమ్మా మీదియో పఠాధ్యాసముచే మ నివిత్రిని కపల విప్పుచే నిల్చుగొని వత్తువని గది వదలెను.

మీరాబాయి జవాబిచ్చులగాని, తాను గది వదలినట్లుగాని, యే మియు సుగుణ కుదెలికుకుండెను, నోరుజవాబిచ్చెను. కాళ్లు గదినివిడిచె నట్లున్ను భర్త్రుపరా మృతవిత్తమె యుండెను.

రెండుమూడు నిముషములకు గోడ ప్రక్కను నిలువబడి బాగుగ స్మృతికెచ్చినదనిపనప, కనులను గట్టిగొని కమలా, మీరాయమ్మ నిన్ను రమ్మనుచున్నారినది. పెంకె నామె కంగారుపడుచు, ఏమి? అమ్మగారె ల్లున్నారు తలనొప్పితగ్గినదా, లేదా, యని యాతురతతోనడుగ తలనొ ప్పి తగ్గినది, యిదిగో యీ వెళ్లుచున్నను వచ్చినది. అని అది ఆమెకెచ్చి వేసెను. కమల దానిని జూచి, ఓహో మా అన్న ప్రేమసింగు తిరిగివచ్చె ననియూ, ఆబ్బా 5 యేండ్లయి నేటికాయనగారికి దయపుట్టినని గాబోలునని సంతసించుచు తల్లినొద్దకు బోయెను.

సుగుణ, మీరాబాయియొద్ద పాటకురాలిగ ప్రవేశించుటలో త నకు ధనప్రాప్తి గలదనుట తలస్పిం మనని యూచించెను. ఆయాసనేటి కి ప్రించుచుండెను. కాని, మొదటి ఇట్టి ఫలితమునకై యెంతయుత్సా హముకలదో, సుగుణ యిప్పుడంత నిరుత్సాహమును, భయమును ప డుచుండెను. ప్రేమసింగు ప్రేమసింగునకె రాగానే నన్ను జూచి, తల్లి తో, అమ్మా, యీమె నాభాగ్యసుగుణయని, జెప్పును. ఆహా అప్పుడు నాభాగ్యమేమని చెప్పనూ! అట్టి యదృష్టమును నాకొసంగవా? యని య నుకొనెడిది. కాని యిప్పుడదేలనో కాని యీవిధముగ తలపోయుచో చ్చెను.

ఆయ్యో! ఏయదృష్టమునకై నేనిన్నాళ్ళును, ఆసించుచుంటినో అట్టి యదృష్టము చేయుబడక నాకదేలనో సందేహములపై సందేహములు ద్భుచున్నవి, నిజముగ ప్రేమసింగు నన్ను ప్రేమించి, ఈమెనాయర్ధాం

అట్లనుసుగుణ [illegible] వచ్చి[illegible], [illegible] విచార [illegible] యుండుట [illegible], [illegible] స్థిమితముగ నున్నావా? యేమి! యని యడిగెను. [illegible] బురుమాలులో తన [illegible] వచ్చునేమోయని [illegible] ఆలోచించి [illegible] నుండివచ్చు మాటలెల్లయు [illegible] యుంవదా? నాకువ[illegible] [illegible] లేదు. కాని [illegible] డప్పుడు తల [illegible] రుగుచుండును గాన. [illegible] బనియున్నచో చెల్పుము. నేనుతప్పక చేయుదును.

ప్రి — పోనిమ్ము, నీవుశాశ్వ[illegible] నేను [illegible] కొందునులే.

సు — భయములేదు. [illegible] నున్నది.

ప్రి — చెప్పు[illegible] కేమియునులేదు. నా[illegible] యల్లన బరాస్త ముకై వేసికొనవలయునని యున్నది. [illegible] వచ్చితిని. ఈవేళ [illegible] [illegible] యేవిధముగ [illegible] నేను [illegible] గోరుచున్నాను. [illegible]

సుగుణకామాటలు [illegible] ము [illegible] లోనగుచు, ప్రియంవద [illegible] యేల కలుగవలెను. ఆనాడే, ముత్యా[illegible] వలెను, దీనికేదియో కారణము లేకుండునా? తప్పకుండగ ప్రమసింగారా[illegible] వచ్చునట్టి యీమెముస్త్రాబునకు కారణము. (ఆలోచించి) ఛీ ఛీ అట్టితలంపేలకలుగవలెను? విష్ణుకుమా[illegible] సుకుసఖ్యముగదా. ఆతని రంజింపజేయు చున్నను

టక్కై గాబోలు నీవేషము. నిజముగ భగవంతునికెఱుక, ఇంతకును నన్ను కోరినది స్వల్పము. పోనిమ్ము. ఈమాత్రమునకు కాదననేల? యని వెంటనే ప్రియంవదతో గలసి యామె గదికి పోయెను. ఆగది, ప్రేమసింగు ఫొటో గట్టబడిన గోడ కెదురుగ నుండెను సుగుణ ప్రియంవదకు [illegible] ప్రియంవద ఆఫొటోను జూపించుచు సుగుణా! ఆతడ మీరాబాయి కొమారుడట? మొగముచూచితివా? అచ్చుగ చెల్లెండ్ర మొగమే. [illegible] నెను.

మనము సాధారణముగ యెవ్వరినెక్కువగ ప్రేమింతుమో, వారి [illegible] మన [illegible] వెలిబుచ్చు [illegible] అమ్మా నీకొడుకెంత తెలివితేట [illegible] తల్లి కొడుకునంగర [illegible] [illegible] తెలివి [illegible] [illegible] ఇదే [illegible] ప్రియంవదకూడ తనమనస్సును [illegible] ప్రేమసింగు [illegible] జూడగనే, తమాష [illegible] విలాసముగ [illegible]

[illegible] తెలియలేదు. తెలియకున్ననేమి? [illegible] సలుపనే [illegible] ప్రియంవదా [illegible] యనెను. [illegible] సుగుణా, ఏమట్లనెదవు? [illegible] ?

సు — ఔను. [illegible] చితివి?

ప్రి 5 సం॥ [illegible] నేనును కొన్నినాళ్ళుం [illegible] స్త్రీలన్న భయము."

పదునాఱవ ప్రకరణము.

అన్వేషణము

ప్రేమసింగు వచ్చునని తెలియుటతోడనే ప్రతి వ్యక్తియు అట నికి స్వాగతమిచ్చుటకు కుతూహలము పడుచుండెను. కోటలోని పుష్పములన్నియు దండలుగ గ్రుచ్చబడి స్తంభములకు గట్టబడెను. ఆతడు వచ్చుటతోడనే బడలియుండును గావున నలసిన యల్పాహారములు తయారు చేయబడెను. ఆతడుపరుండుగది యతివైభవముగ నలంకరింపబడెను. ఎలెక్ట్రిక్ దీపములతో కోటయంతయు ప్రకాశమానమై యుండెను.

ఈసంతోష సమయమున, ఒక్క సుగుణాత్మ యెవ్వరు నిరుత్సాహులై యుండరు? ఆమెను ప్రియుండు వచ్చు సంతోషమునకు మేరలేకుండెను. మాటిమాటికిని ప్రేమసింగును గూర్చియే ప్రసంగమే. మాటిమాటికిని ఆతని ఛాయాపటమునొద్దకుపోయి యేదోవిమర్శించుచుండెను. స్వవిషయమై కూడ ప్రియుండవ యెక్కువ శ్రద్ధ పుచ్చుకొనెను. లేతరంగు గులాబి పువ్వుల సిల్కుచీరెయు, సిల్కుజాకెట్టును, అతిమృదువముగను, లావణ్యముగను, దువ్వుకొనిన తలయును, విద్యుత్కాంతిని తళతళ మెరయు, వజ్రపుటుంగరములు గాజులు, గొలుసులు మొదలగు నగలును, అతి మనోహారమగు నడకయు,-ఆమె యొక దేవకాంతయో యనునట్లు చూపరులను భ్రమింప జేయుచుండెను. నవ్వినచో, దంతములాణి ముత్యములను వెక్కిరించును. పలికినచో చిలుకలు చిన్నబుచ్చుకొనుచుండెను. నడచినచో హంసలు పరిహసింపబడుచుండెను. ఆమె వాల్గనుల చూపులచే, లేళ్లు భీతిపడి యామెవైపు బోవ వెఱచుచుండెను.

ఇట్లు, అప్సరసనుబోలిన యామెయందమును జూచి, సుగుణావి ముతోగూడిన యాశ్చర్యమును పొందినదయ్యెను. నిజముగ చినచో, సుగుణయందము ప్రియంవదయందమున కెంతమాత్ర మును దీసిపోవుననుటకల్ల. ఆమెయందములో నొకవిధమగు విషాదముం డెను, ప్రియంవద యందములో ప్రమోదముండెను. ఆమె సొగసు సహజమైనది. ఈమె సొగసు తెచ్చిపెట్టుకొన్నది. మనోనేత్రమున కింపైనది ఆమె యందము. బాహ్యనేత్రమున కింపైన దీమెయందము. ఇట్టి వీరిద్దరు నొకరినొకరు తెలియకుండగ నొకే వ్యక్తిని ప్రేమించు చుండిరి. 'సుగుణా సుగుణా, వీధిలో గుఱ్ఱము వచ్చిన ట్లలికిడైనది. ఆయనవచ్చెను గాబోలును రా?' యని సుగుణతో ప్రియంవద పలికెను.

"తల్లియుండ, కొమార్తెయుండ, తండ్రియుండ, ఈయనకె కంపములకోగదా; ప్రేమసింగును బార్చి యింత యాతురత? ఆమె యుద్దేశ్యమేమియు నాకు గోచరముగాదు" అనుకొనెను. సుగుణా ప్రియంవద యావెంటనే తనగదిలోనికి బోయి యొకటి రెండుసారులు నిలువుటద్దములో తన వస్త్రములన్నియు సరిగనున్నవో లేవో యని జూచు కొనుచుండెను. అంత కొమారుడు వచ్చెనని యెవ్వరో జెప్ప మారో బాయమ్మగారు 'సుగుణ యేదె? సుగుణ యేది ? ఆమె నా ప్రక్కకు నిలువబడవలెనే' యనుచు కేకలువైన 'దైవమా' యని సుగుణ యొక నిట్టూర్పు విడిచి, త్వరితముగ నామెయొద్దకు బోయెను. సుగుణా నా కెప్పుడు సంతోషము వచ్చినను, దుఃఖము వచ్చినను, నా ప్రక్క నెవ్వరైన నుండవలె లేకున్న నేను నిలువజాలను. మఱచితిని' నేను చెప్పిన యారెండు పద్యములును పుస్తకములోని కెక్కించితివి గదా. సరిలెమ్ము సుగుణా- మఱి- మఱి- ఇదిగో జ్ఞాపకము వచ్చినది. రుక్మి

బాయిక, ప్రేమసింగు వచ్చునని యుత్తరము వ్రాసితివా లేదా?' యని తనకు తలపునకు వచ్చెడి సొదలన్నియు నొక్కసారి సుగుణ నెత్తిమీద వెళ్ళబుచ్చెను. సుగుణ అన్నిటికి 'ఊఁ' యనియుఁ ఆఁ'' అనియు సమాధాన మిచ్చెను.

ప్రేమసింగు వచ్చియు రావడముతో చెల్లెలిని కౌగిలించుకొని ముద్దిడెను. అపిదప సగౌరవముగ నడచుచు తల్లి గదినొద్దకు వచ్చి ఆమె తెలవుకై అచ్చటనే నిలబడెను. ఇంతలో కొడుకు వచ్చెనని దాసిచెప్ప మీరాబాయి ప్రక్కనున్న సుగుణతో సుగుణా ప్రేమసింగు వచ్చినా డట అనిదాసితో కొడుకును లోపలికిరావలసినది అనితెలవిచ్చెను. ఎంత ఆగర్భశ్రీమంతురాలగు తల్లియు నింత వింతగ ప్రవర్తించునా? అహా కొడుకునెడల కూడ నెంత కట్టుబాటు? అతడు కూడ తల్లి తెలవు పొందని లోనికి రాకూడదో యని సుగుణ మిక్కిలి యచ్చెరువందెను. ప్రేమ సింగు లోనికివచ్చు నడుగులచప్పుడు వినినతోడనే ఆమె గుండెలు దడ దడ కొట్టుకొన నారంభించెను. మీరాబాయిని వదలి, ఆ ప్రక్క గుమ్మమున కొక తెరయుండ, దాని ప్రక్కకుపోయి నిలబడెను. అదిజూచి, 'ఓహో నాకొమారునికి అంతమన్నన యక్కరలేదు. సాధువులగు వారే మన్ననజేయరు. పరయుఁ డెవ్వ డీకు ఘోషాయేమి ?'' అని సుగుణతో మీరాబాయి యనెను.

మ

ఇంతలో ప్రేమసింగు లోనికివచ్చితల్లికి నమస్కరించి కౌగిలించుకొనెను. మీరాబాయి లేచి ఆనంద బాష్పములతో పుత్త్రుని పునః పునః ఆలింగనము జేసికొని నాయనా యెన్నాళ్ళకు నాకగపడితివోయి. నేడెట్టి సుదినము! రమ్ము. కూర్చుండుము. నీవారోగ్యముగ నున్నావుకదా? ఎన్నాళ్ళు తెలవు వ్రాసితివి?' అని మిక్కిలి ప్రేమతో కుశలప్రశ్నములు వేసెను. ప్రేమసింగు వాటికన్నిటికిని ఆత్మప్రేమతో

సమాధానముజెప్పి, "యమ్మా మిమ్ములనందఱి నెప్పుడు జూతునాయని యెన్నిసార్లు చింతించితినమ్మా? సరళ సౌఖ్యముగ గాపురము జేసుకొనుచున్నదా? తండ్రిగారు క్షేమమా? అబ్బా! మెన్నాళ్ళకు నా స్వస్థలము జేరుకొంటిని. అమ్మా స్వదేశమునందు ప్రేమ, విదేశమునకు బోయినవారికే యెక్కువనుమాట నిక్కువము సుమా!" యని, యతి ఆప్యాయముగ తల్లితో ముచ్చటించెను.

అంత సుగుణ చాలసేపటినుండి బోవుటజూచి మీనాబాయి ఆమెను పరికించి 'ప్రేమసింధూ యిమెను గుర్తించితివా? నాకు పౌరకు రానిదిగ నియమించుకొంటిని. సరళ కాపురమునకు బోయినప్పటినుండియు, నాకు సాహాయ్యమెవ్వరును లేని కారణమున నీమెను దెచ్చుకొంటినని' తనయునితో జెప్పెను. ఆతడామె యెవ్వరైన తన కేమనవలె నిర్లక్ష్యముతో జూచెను. సుగుణ ఒకటి రెండు పర్యాయములు తన మొగమంతయు నాతని కనుపించునట్లు ప్రక్కకు తిరిగెను. ఆతడామెను జూచి మొగమునావలికి ద్రిప్పుకొనెను. 5 యేండ్ల కాలములో ఆతడామె నానవాలు పట్టలేనంతటి మార్పు తనలో గలిగెనని తలంపామెకు లేక, ఆతడు కేవలము మొగము నిర్లక్ష్యము జూపెనని చాలసేపు సుగుణ మిక్కిలి దుఃఖించెను. తననెపుడు జూచిన తక్షణము ప్రేమపొంగ మాటిమాటికిని మాటాడును. లేనిచో యెంతో ప్రేమగనైన మాటలాడునని మొదట యూహించెను. కాని అట్టి దేదియు జరుగలేదు. ఆమెను జూచినప్పుడాతనికే విధమగు చైతన్యము గలుగదయ్యెను. గడచిన యైదు సంవత్సరము లామె చేయు ప్రయత్నము లాక్షణమున భగ్నము లయ్యెననుకొనెను. తన బ్రతుకువృథ యనితలంచెను. ఆక్షణమామె యొడిలోగత్తియే యున్నచో పొడుచుకొని చచ్చుటకు వెనుదీసి యుండదు. ఆమె మరొకసారి ప్రేమ

సింగుపైపు చూపులు నిగిడ్చి చూడ అతని యందమునకు మేర లేకుండెను. ఐదేండ్ల క్రితము కన్న నిప్పుడాతడు పొడగరియై యించుక బలిష్ఠుడుగ నుండెను. శరీరచ్ఛాయయు యిదివరకుకన్నను ప్రకాశముగ నుండెను. ఆతని వక్షస్థలము విశాలమై రగరదేరిన సైనికోద్యోగియని ఋజువు చేయుచుండెను. సుగుణ కాంతుడు నిజముగ నవమన్మథునివలె నగుపడెననుటలో సందేహ మావంతయు లేదు. 'ఆహా' ఆ నాయనోహరు డొక్కసారి నావైపు జూచిన నేనెంత ధన్యాత్మురాలను? అయ్యో అందుకైనను నోచనైతినే, యని లోలోన కుందుచు నాగుమ్మము దాటినే, తన గదిలోనికి బోయి వైనమును కూర్చి తనకు తానై మొరబెట్టుకొనుచుండెను. "ప్రమీలా? ప్రియంవదను జూచితివా' ఆమె యీ యింత్యనే యిచ్చటకు వచ్చినదిసుమా.? యని మీరాబాయి నేమక తో నిచ్చు మాటలును, 'ఆహా యెచ్చటనున్నది నాకగు పడనేలేదే?' యని, మూతుందటను ప్రేమతోంగిచ్చిన జవాబును, సుగుణ హృదయమునకు బల్లెపు పోటువలె వినిపించినవి.

ఇంతలో ప్రియంవద అప్పటివరకును సుబ్బమ్మగదిలో జూచుకొని సంగతులు విప్పుకొనుచుండి, మీరాబాయి తనను పిల్చి ప్రసంగించుట తోడనే, యతి త్వరగ నామె గదిప్రక్కకు బోయి నిలుచబడెను ప్రమీలింగామె కొసరు వెడలి 'ప్రియంవదా — నేను చాలసుదినము. నీవు వచ్చియుంటివని అమ్మగారిప్పుడే చెప్పిరి. ఇంతసేపయి నేనువచ్చినను, నీవేమిచేయుచుంటివి? ఒకవేళ నన్ను మఱచిపోతివిగాబోలు నని, యతి సంతోషస్వాంతుడై చిఱునగవు పెదవులందాడ నామెను బలుకరించెను. 'మగవారు; మీకు మఱుపులుగాని, మాకేమి మఱుపులు. నన్ను మఱవక జ్ఞప్తికి దెచ్చుకొన్నందులకు మీకిదె నాకృతజ్ఞత 'యని జవాబిచ్చెను, ప్రియంవద.

ప్రేమసింగు ప్రియంవదను జూచినతోడనే, యేదేవాంగనయో స్వామికే తెంచెనని నమ్మినవాడయ్యెను. ఇంత క్రితము కన్నను ఆమె వేయిరెట్లధికతర సౌందర్యవతియై, అంగసౌష్ఠవము, అంగపోషణము గలిగి, సన్యాసినిపైఁ తము మోహపడుప జాలియుండెను.

మఱికొంతసేపటికి ప్రియంవదా ప్రేమసింగులు సరససల్లాపము లాడుకొనుచు, సుగుణ గది ప్రక్కనుండియే, పూదోటవైపు బోవు చుండిరి. సుగుణ వారెనిజూచిన దయ్యెను. ఆమె పరితాప మేమనిజెప్ప వచ్చును!

ఒక గంటవరకును తోటలో సంగీతసభ జరిగెను. అదియు ముగియుసరికి రాత్రి 8 గంటలయ్యెను. ఆవెంటనే, గంట మ్రోగనందఱును భోజనశాలకు బోయిరి, ప్రేమసింగు ప్రక్కనే ప్రియంవద కూర్చుండి భుజించెను. వివాహము జరుగుటమాత్రము లోటుగ వారిద్దరును భార్యాభర్తలేమో యనునట్లు ప్రవర్తించుచుండిరి. సుగుణ మీరా బాయి ప్రక్కనే కూర్చుండి భుజించెను.

భోజనానంతరము ప్రేమసింగు తల్లికొద్దకు వచ్చి,

'అమ్మా! నేను కొంతసేపు వెన్నెలలో యేటియొడ్డునకు బోవలెనని యున్నది. నాకు శలవిమ్మని యడిగెను.

మీరా—ఇప్పుడెందులకు నాయనా? రేపు పోవచ్చును లెమ్ము. అలసి సొలసి యిప్పుడిప్పుడే యూరికిచేరి వెంటనే యెందుకీ శ్రమ?

ప్రే—అలాగు కాదమ్మా! నామాటవిని, ఒక గంటసేపు విశ్రాంతి దీసికొనిమ్ము.

మీరాబాయి సమ్మతించెను. ఆమెతో నతడు మాట్లాడు నప్పుడు సుగుణ ఒకటి రెండుసార్లు అతని కగపడెను. అప్పటికిని ఆమె నతడానవాలు పట్టినట్లగపడలేదు. వెంటనే తల్లినొద్ద శలవు దీసికొని అతడు ఉదయపురి వెలుపల పాఱు సెలయేటి యొడ్డునకా వెన్నెల కాంతిలో నెమ్మదిగ నడచుచు బోవుచుండెను.

సుగుణ తిరిగి యాలోచనలో పడెను. 'ప్రేమసింగు విగ్రహము జూడ సన్మానవాలు పట్టలేనని నే నెంచెదను. ఈరాత్రి సమయము న, వచ్చియు రానిస యుయువాడు నన్ను మొదటిసారి జూచి ఆన వాలు పట్టలేకపోవుట సహజమే యైనను, రేపుమాపట, మరి రెండు మూడుసార్లు నన్ను జూచి, నాపేరు విని, నామాటవిని నన్నతడు తెలిసి కొనక మానడు. హఠాత్తుగ నన్నెరిగిన దో, చాల ప్రమాదము సంభ వింపవచ్చును. కావున అతడు నన్ను తెలిసికొనక ముందే, నేనాతనిని గలిసికొనుటమేలు. కావున సమయము చిక్కినదో నేను ప్రేమసింగు పోయిన సెలయేటిగొడ్డునకు బోయి నన్నాతని కౌగిలించుకొనెదను. అంతకు పక్క నేరుపాయము దోచదు. నిది యెరుకొనుచుండ నంతలో మీరాబాయి సుగుణా పోపున జనవిన, నపల నీరాత్రి బూర్తి చేయ వలయును. కావున వెంటనే బుస్తకము గైకొని నాగదికి రమ్ము, అనెను.

సుగుణ యింతవరకు తలచిన యుపాయములు, గగన సౌధము లన్ని నిష్ఫలము లయ్యెగదాయని దుఃఖించుచు మీరాబాయి యాజ్ఞ నుసార మామె గదికి బోయి చదువ నారంభించెను.

కొంతసేపు న చదువకముందే మీరాబాయి సుగుణను జూచి, సుగుణా ఇకొంతసేపు నేనేమిదో సంగతు పాటుపట్టున్నది. నాకంటెను నీవలసట బడినట్లుంటివే? పోనిమ్ము ఈరాత్రికి చాలునులే. పోయి బరుండుము." అనెను.

పులినోటినుండి బడిన కండవలె సుగుణ ఒక పెద్దనిట్టూర్పు విడిచి అమ్మయ్యా ఇప్పటికి సమయము చిక్కినది. ఇక నొక యరగం టలో వీరందరును నిద్రజెందెదరు. నెమ్మదిగ కోటను వదలి, యేటి యొడ్డుకు బోవలయును.'

పదునేడవ ప్రకరణము.

అంగీకారము

రాత్రి 10 గంటలు దాటెను. ఉదయపురి కోటలోని వారం దరు నిద్రించుచుండిరి. సుగుణ మెల్లన తన గదిలోనికి బోయి యొక నల్లని వస్త్రమును దీసి ముసుగువైచుకొనెను. గదినుండి పూదోట లోనికి నేరుగ నొక ద్వారముగుండ దారియుండెను. ఆదారిని బట్టి ఆమె మెల్లగ బోవనారంభించెను.

నాడు పూర్ణిమ యగుటచే నిండుచందురు కిరణములెల్లెడల ప్రసరించుచుండెను. ప్రదేశమంతయు ముగ్ధమైనట్లు ప్రకాశించు చుండెను. చల్లని పవనము లప్పుడప్పుడు వీచుచు సుగుణ ముసుగు బట్టను కదిలించుచుండెను.

తన జీవితమంతయు నేవ్యక్తిపై నాధారపడెనో అట్టి పురుషుని నెట్లయిన గలసికొనుటే ఆమె పరమావధి. అందులకై యెట్టి శ్రమములైన పడుటకామె సిద్ధపడెను

సుగుణ క్రమముగ నడచి, తోటను దాటి యెట్టకేలకు ఊరికి దక్షిణముగ బ్రవహించు సెలయేరును సమీపించెను. అదంతయు విశాలమగు ప్రదేశము ఏరు కొంచెము మొండిపోవుటచే నచ్చటచ్చట యిసుకతిన్నెలు యేర్పడియుండెను. సుగుణ అట్టి తిన్నెలలోనొక దానిపై నిలబడి తన కనుచూపు ఆనినంతవరకు జూడ నెక్కడను మానవ సంచారము లేకుండెను. కప్పలచ్చటచ్చట నఱచుచుండ, వాని యారావములు మాత్రము వినిపించుచుండెను. అవి లేకున్న నెల్లెడలను నిశ్శబ్దమే.

సుగుణ ఆపిమ్మట తిరిగి గట్టునుబట్టి కొంతదూరము బోయెను. అచ్చటనొక పురాతన వృక్షచ్ఛాయను నెవ్వరో గూర్చుండినట్లు అలికిడి

యయ్యెను. ఆమె యింకను దగ్గఱకుబోయి చూడ నొక పురుషుడు అవలకు మొగము ద్రిప్పుకొని, నేలపై యొరిగి బరుండెను. పరమేశ్వరునితో ముచ్చటించుచుండెనా యనునట్లు, దైవమా నీలీల లగమ్యములుగదా! యనుచు బల్కుచుండుననంతలో నామె యాతని సమీపించెను. వెనుకతట్టునుండి యామె వచ్చుటజేసి, ప్రేమసింగామెను జూడలేకుండెను.

అంత సుగుణ 'నాథా' యని బిలిచెను. ఆశబ్దము వినిపించుకొనక నేదియో యాలోచనలో నుండెను. తిరిగి 'ప్రాణేశ్వరా' యని బిలిచెను. అప్పటికిని యాతడు మాఱు బలుకలేదు. సుగుణ మూడవసారి యింకను దగ్గరకుబోయి 'నాథా నాథా' యని కొంచెము బిగ్గఱగ బిలుచుటతోడనే, ప్రేమసింగులికిపడినట్లు పడియుండిననాడు చటుకున లేచి 'యెవరువు?' యని ప్రశ్నించెను.

సుగుణ తన సన్నిధిమునకు నిలిచెను. అతి జాలిగనుకు మొగముతో బాష్పయుతమగు నేత్రములతో జూపబడిన దరధ్వయముతో ప్రేమపూరితమగు కంఠధ్వనితో 'నాథా! నేను సుగుణను' అని జవాబిచ్చెను.

ప్రేమసింగు కదలక మెదలక ఒక్కనిముసము నిర్భ్రాంతపడెను. ఆమెను కౌగిలింపడు; ముద్దిడుకొనడు; చేయి పట్టుకొనడు; దగ్గఱకునైన జేరడు; తాను గూర్చుండి యున్నచోటును విడువకయే 'సుగుణా! నీవే? ఆహా! యిప్పటికెట్లు రాగలిగితివి? యీ వేటియొక్కన నీకేమి పని? ఏమి యీ యాశ్చర్యము?

సు—నాథా! నేను మీభార్యనై మీప్రక్క నుండుటయు నాశ్చర్యమేనా?

ప్రే—నిన్నెన్నడేండ్ల క్రితముగదా కలిసికొనియుంటిని. ఇప్పటి పరికియు నన్ను వెంబడించితే 'యుంటివా? గ్రహములుచేయు పని మనుష్యమాత్రులు కూడచేయగలరా?

సు—ప్రాణనాథా! అయ్యో! యిప్పటికైననొక ప్రేమవాక్యము నను గానన్నైతివా? నాపై నీకు కరుణలేదా? నన్ను మఱచిపోతివా?' యని నామెపై తేఱి జూచుచు,

ప్రే—సుగుణా! 5 యేండ్ల క్రితముకంటె నీవు పెరిగితివి. నేనానాటి పట్టుగట్టుటయు గట్టముగ నున్నది. చెప్పుము-నీవిది వరకు నీ విప్పుడు నూతన సౌందర్యమును సంపాదించిన ట్లగపడుచుంటివి కాదా?

సు—నిజమేమియు నగునా?

ప్రే—ఏమియు ననను. చెప్పుము.

సు—నా యీ సౌభాగ్యమునకు తమను నాపై నాటించిన ప్రేమయే కారణము. ఈ యౌవనమును ఆ ప్రేమవలననే వచ్చెను. నా సౌభాగ్యమునకన్న నా ప్రేమను జూచి నన్ను ప్రేమింపరా?

ఇదివఱకెన్నడును సుగుణ ముఖతా, ప్రేమ యనుమాట వినని వాడు గాన నాశ్చర్యపడుచు,

ప్రే—సుగుణా నిజముగ నన్ను నీవు నిన్నటికిని ప్రేమించితివా? యని ప్రశ్నించెను.

సు—'అయ్యో! ఒకనాటి విలాసముచే నా బ్రతుకున కంత కును అప్రదిష్ట వచ్చునని గదా నన్ను మీరు పెండ్లియాడితిరి. ఇట్టి స్వార్థత్యాగులగు మీకంటె నాకు ప్రియులెవ్వరు?

ప్రే—నాకెన్నడు నట్టి యూహ పుట్టనే లేదు.

సు—ఎననో నది నా ప్రారబ్ధమే.

ప్రే—కాని, నీవిప్పు డెచ్చటనుండి వచ్చితి ?

సు—మీరు వచ్చిన చోటునుండియే. మీతల్లిగారు నన్ను జూపి 'ఈమెను నేను పాచకురాలిగ నియమించుకొంటి'నని మీతో జెప్పలేదా?

ప్రేమసింగామె వైపు పరికించి ఆశ్చర్యము నొందినవాడై 'ఏమీ, నిన్నేనా; మాయమ్మ జూపినది? సుగుణా! యెన్నాళ్ళనుండి ఆమెయొద్ద నుంటివి?

సు—కొన్ని మాసములైనది. మీరెప్పటికైన రాకుందురా యని స్వాతివానకు పుత్తెపురుగువలె కనిపెట్టుకొని మీయమ్మగారి యొద్దనే సేవ జేయుచుంటిని.

ప్రే—ఇట్లాయెన నన్ను వంచించితివి భార్యవై నన్ను మోసము ఎంతపని జేసితివి? ఇక నీయందు నాకెన్నడు నమ్మకముండదు' అని నన్ను లజ్జనజేసి కోపముతో ననెను.

సుగుణ భయపడెను. పిమ్మట గద్గదస్వరముతో తా నుదయపురికి రాకపూర్వము పడిన కష్టములును, నాపిదప యేయే యుద్యోగములతో మీరాబాయికి పాచకురాలిగ సేవించుచుండెనో, ఆ సంగతు లన్నియు బూసగ్రుచ్చినట్లు ప్రేమసింగునకు దెలియపఱచెను. ఆమె మాటలు వినునంతవరకును ఆతడు చలించని విధమున నిశ్శబ్దముతో నుండి తదుపరి,

'సుగుణా! నీవంటి తెలివితక్కువ యువతె యెచ్చటను బుట్టదు. నాతల్లి మెప్పునకై యాచించుట గగనసాధము వంటిది. ఆమెకు ధనమే ప్రధానము. దయ దాక్షిణ్యములు సున్న. అట్టి యామె మెప్పునా నీవుకోరి దాసీత్వము జేయుట?

సుగుణ కన్నులనుండి నీరు ప్రవింప, ప్రేమసింగు మొగమున కెదురుగ జాలిగొల్పు తన మొగమును త్రిప్పెను. 'నాధా! ఆమె యెట్టిస్త్రీ యైనదియు, మొదట నాకెట్లుదెలియును? క్రమముగ మీరు చెప్పిన స్వభావము గలదియని తెలిసికొంటిని. కాని యిప్పటికిని మీరామెకు నన్నుగూర్చి 'అమ్మా! ఈమె, నాభార్య' యని మనవి జేసి నచో' నామె యేమియు ననదనియే నాయూహ.

ప్రే — అది వట్టిభ్రమ. ముందు తోచలేనిపనిజేసి, నీజీవితమును నాజీవితమును గంగపాలు జేసితివి. ఉయ్యో-నాతల్లినొద్ద సేవకురాల నగు నిన్ను 'అమ్మా యీమె నాభార్య' యని యామెకు నేనెట్లు యెఱింగింతును? సుగుణా! నీకట్టి యాలోచన యెట్లు తట్టినది?

సు—చెప్పితినిగాదా? మీవారినెల్లను స్నేహితుల జేసికున్నచో, మిమ్ములను గలసికొను భాగ్యము నాకు లభించునని.

ప్రే—నిన్ను జూచినను, నీమాటలువినినను నవ్వువచ్చుచున్నది. చేసనపంత తెలివితక్కువ పనియైనను, పెండ్లిసంగతి యింతవరకైన రహస్యముగ నుంచినందులకు సంతసింపవలసినదే.

సు అయ్యో! నామాట నమ్మరా? నేను సత్యముగ మన పెండ్లివిషయ మావంతయు బయల్పఱుపలేదు. నామాట నమ్ముడు.

ప్రే — సరిలెమ్ము. బయల్పఱుపలేదనియే యనుము. కాని యిప్పుడీ ప్రచ్ఛన్న సేవకావృత్తికేల నొడబడితివి? ఔరా, యెంత ప్రమాదకరమగు విషయము? సరి. ఐనదేదో యైనది. నీవు శీఘ్రముగా బొమ్ము.

సుగుణ నిశ్చేష్టిత యయ్యెను. అంత నేడ్చుచు 'అయ్యో! నేను బోవలెనా? నాధా! మీహృదయమునుండి వచ్చిన మాటలే యివి? మఱియొకసారి యూహించుకొనరా? నన్ను పెండ్లిజేసికొనుట,

మీకు నేను భార్యనై మార్గమున నుండుటకా?' యని నలవల వాపోయెను.

శ్రే. సుగుణా! నేను పూర్తిగా నాలోచించినచో నిన్ను పోషించుచుంటిని. మా యమ్మగారి, మనమిల్లు ప్రసంగించినట్లు తెలిసెనా, కేవలము హ్రాత్యున్నపోటుబడుదును. ఒకవేళ నిన్నుజూడ గుహూహాల మయ్యెనేని నేనే ఖాండవ్యాసి వచ్చుచుంటిమ్మ.'

సుగుణ ఆతని మాటలు పూర్తిగ వినకముందే 'హా! దైవమా' యని స్పృహదప్పినదై నేలంబడెను.

శ్రే. మునింగు భయసంభ్రమములతో నామెను లేవనెత్తి యుపశమించెను. ఆమె ప్రాణములు నిలుచునో నిలువవో యనునట్లుండెను. ఎట్టకేలకు పదినిముసములైనపిమ్మట నామెకు స్పృహవచ్చెను. అంత నామెతో 'సుగుణా! ఏమి యీదారుణకృత్యము? నన్ను బ్రతుక నీయవా యేమి?' అనెను. అంత కన్నీరు గార్చుచు నామె 'నాధా! నిరాశపితము తరువాతనే నాకీపిలుపు. మీ యొకరి నా ప్రేమయే నా నైతిక్యము సెప్పించెను. నను మీరు పోషించుటయే నాజీవితమున కంతరాయము. పోయింపు నేనేమి చేయగలను?

శ్రే.— ఏమా? నన్ను నిక్క ప్రేమించితివా? నిన్ను నేనెన్నడైన ప్రేమించినట్లు నానుపడి యుంటినా? యుండెను మున్నెన్నడు విషయమే మేమనుచున్నను యడిగితివా? నిన్నే పలియుదును? నిజీవితము నకు గిల్గింపము గలుగకుండ నిన్ను మునివెట్టుకొంటినే కాని యంతకన్న వేరుగాదు. నీవే కొనుము. నిన్నొక్కసారియైన 'ప్రేయసీ' యని పిలిచిన పాపమునకు బోతినా?

సు.— సత్యమే. మీరు నన్ను ప్రేమించలేదనియే నేనును దలచుచుంటిని. కాని నేను మిమ్ములను త్రికరణముగ ప్రేమించుటచేతనే గదా, మీకై ప్రాకులాడుట? మీరు తిరిగి నన్ను ప్రేమింతురుగదా

యుండగదా యిట్టి నెపమును బాల్పడుట? స్త్రీపురుషు లిద్దఱికి సమాన ప్రేమలు గలిగినచో నింక యిక్కట్టులేలవచ్చును? నేను మిమ్ము ప్రేమించితిని. మీరే నాజీవితేశ్వరులు. నాధారమంతయు మీదే. రక్షించుడు; రక్షించు' డని యూతని పాదములపై బడి వేడుకొనెను?

ప్రేమపింగళ జాలినొందియు 'సుగుణా! ఇప్పటికిని నీపై నాకు ప్రేమ కలుగకయున్నది. ముందు కూడ గలుగునని నాకు దోచదు. అట్టిచో నిన్నెట్లు నేను జేబట్టుదును? నీవు నన్ను నిందించినను, నిందింతును. నివ్వా ప్రోడిమచే రానున్న విపత్తుల నాలోచింపక, నిన్ను నేను మెడనెట్టుకొన్నమాట సత్యమే. నీ యొంత్తక్ష తము నిపును చిన్న వయస్సువు. నేనును పిన్నవాడను. నిన్నుజూచి ప్రేమ గలుగకున్నను అనాడు నిన్ను వింటరిగ విలాసార్థము దీసికొనిపోయి సకాలమున కితరుల కెప్పటికిని తెలియకుండ నీయింట నిన్ను దిగబెట్టలేకపోయినందుకు నీకప్రదిష్ట వచ్చుననెడు జ్ఞానహీనమైన ధర్మబుద్ధితో నదిరాకుండ నిన్ను నాపాలనించి బ్రహ్మరాపతియము సంక్షిప్తమాడితిని. ఉద్దేశ్యము మంచిదైనచేని క్రమము తప్పుగిదా? అట్టితప్పు నిజముగ నావల్లనే జరిగినది. మనవల్ల యెవ్వరికిని దెలియకు. నీవారికి చెలిసినను అది యెంత లెక్కలోనిదకాదు. వారు నాపేరుగాని యూరుగాని యెఱుగరు. కావున నిట్టి బాల్యచాపల్యముచే జరిగినట్టియు, అవివేకము చేతను అజ్ఞానముచేతను జరిగిన మన వివాహమును బహిష్కరించుకొని నన్ను బాధించుట నీకు చాల ననుమంజసము.

సు—ఇప్పటికైన మీయావృష్బుద్ధిని నాకెఱింగించినందులకు మీ కనేక వందనములు.

ప్రే—వెఱ్ఱిదానా, నీకేమి యన్యాయము జేసితిని. అంతే దుఃఖించుటకు ?

సు — మీరన్యాయము చేయుదురు. ఆకలిమెయి యుండ మరుగ, పిడికిలితో రాస్తు చెప్పిరి. మీరు నన్ను ప్రేమించుటకన్నను చూపు మనరాదా' ప్రేమపిపాసయాతురం మిక్కిలిగ విలపించుచు, 'సుగుణా! నాయందు సత్యముగ నీకంతటి ప్రేమగలదా ?

సుగుణ ఆమాటకెన్నోవిధముల నచ్చచెప్పి ప్రమాణములపై ప్రమాణములు జేసి నమ్మునట్లు జేయనెంచెను

ప్రే — సుగుణా! నాపై నీకట్టి ప్రేమయుండుటకు నేను నీకు కృతజ్ఞుడను. ప్రేమకు దిరిగి ప్రేమనీయ లేను. గాని కృతజ్ఞతను మాత్రము దెల్పుకొనెదను. గావున నన్ను క్షమించి ..... అని నేనో యనబోవ,

సు — నాథా! మీరనబోవుపని నాకు తెలియును, నన్ను నా యింటికిబొమ్మని మీయుద్దేశ్యము. కాని నా ప్రార్థన నంగీకరించి మీ కోటలోనే కొంతకాలము నన్నుండనిచ్చెదరు. నను ప్రేమించి మీ యర్ధాంగిగ జేకొనుటకుగాకున్నను, మీదర్శనమాత్రముచే నైనను తృప్తి చెందియుండెదను.

ప్రే — సుగుణా. అదెంతమాత్రము నుచితము కాదు. మీకు కలిగిన మనోవ్యధకు బాధపడుచున్నాను. నాకిగ్గిరనే ముందే మారణము నేయుచున్నట్లున్నది. యెన్నడైనను నీకు మూర్ఖాశ కలిగినచో (ఇట్టి గాయములను సరికె ఆశను మనస్సునందు ప్రముదమున ప్రతిబింబించను గాబోలు) సుగుణా నీకు కష్టముగనుండును. ఏమందువు?

సు — అయ్యో ఏమందును; ఏమియుననను. మీకు ప్రాణప్రియురాలైననాతితో కలసి మెలసి యుండుడు. నేనేమాత్రమును జోక్యము జేసికొనను. మీమాటదలవెట్టను. మీకుదగ్గరగనడువను. మీయనుభావలోకనమునకై మాత్రము నన్ను మీకోటలో నుండనిండు.

ప్రేమసింగు హృదయము కలుగజొచ్చెను.

ప్రే—కాని సుగుణా. యెతటివారికిని మనోదౌర్బల్యము మెండు. ఆత్మనిగ్రహము గష్టము. కొన్నిసమయములందు యెట్టిగుట్టయినను బయట బెట్టుటకు మనస్సు వెనుకదీయును. కావున

సు—ప్రాణేశ్వరా-నాయందు మీకెట్టి యపనమ్మకమేదియు వలదు. తిరిగి ప్రమాణముచేసి చెప్పెదను. ఎట్టివిపరీత పరిస్థితులందు గాని, యెట్టిసంక్షోభ సమయములందుగాని, యెట్టిన్యదశయందు గాని మనపెండ్లి విషయముప రహస్యమును వెలిబుచ్చను. నానాలుక ముక్కలైపోయినను, నాగొంతుకోసినను, ఉత్తిత్యాన్నిపిండుడు, నాహృదయమును యీటెలతో పొడుచునా, నాజీవితము 'హరి' యనునంతను, మనరహస్యమును బయల్పఱుపను. ఈవందేనతయే సాక్షి, ఆచంద్రుడును నక్షత్రములు నేసాక్షి, పైనమేసాక్షి, నామనస్సేసాక్షి. ప్రాణేశ్వరా నామాటు నమ్ముము ప్రార్థన గోసిజేయుడు. మీకెదె పదివేల వందనములు. మీమాయా ఆనోనముచే నైనన మద్యుపఱచి కృతార్థురాలినిగ జేయుడు.

ప్రేమసింగు హృదయముపేరయ్యెను. అట్టి నిష్కల్మషహృదయురాలిని, పతివ్రతాతిలకమును, తానెట్టి యుసురుబెట్టుచుంటినో యని లోన గుంచజొచ్చెను. కాని ఆమెను ప్రేమించుటకు మాత్రము మన స్సెలనో యొప్పకుండను 'సుగుణా నీయందు నాకెట్టియనుమానమును లేదు. నిన్నుబూర్తిగనమ్మితిని. సరి, నీయిష్టము వచ్చినట్లుండుము తొందరపడి నిన్నేమైన. మనస్సు నొప్పించెడి మాటలాడితినా, నన్నుబూర్తిగ మన్నింపుము,

సు—'నాథా, [illegible] మీరేమియునొప్పింపలే[illegible]. నాయందుపకరిపూర్ణదయను జూపితిరి మీ కెంతయు గృతజ్ఞురాలను.

ప్రే—మంచిది. వెంటనే తిరిగి పొమ్ము. పైవారెవ్వరైన జూచిన మోసమగును.

సుగుణ యాతని పాదములను విడిచి మెల్లమెల్లగ గోటలోనికి బో[illegible] పరువెత్తెను.

ప్రేమసింగు నాందోళనమునకు మేరలేదు. సహజముగ దయార్ద్రహృదయుడగుటచే, నేరస్థురాలని తనవలన నుసురుసలుగుట కాతడొప్పడు. సుగుణను మొదట నానవాలు బట్టలేకపోయినందున నిక్కలి నొచ్చుకొనెను [illegible] పోయినను-కాక మఱచు [illegible] సుగుణ విషయము [illegible] [illegible] నానవాలు [illegible]

[illegible] విషమును. [illegible] కాని, ఆ [illegible] దయా [illegible] వచ్చి యుండును, [illegible]. [illegible] కు [illegible] వచ్చితినని [illegible]. [illegible] బోయినదో, నీయుత్తరము [illegible] వచ్చునుగదాయని యూహించెను. ఆవెంటనే, [illegible] ప్రేమించిన [illegible] నాయము జేసిన [illegible] సుగుణ [illegible] చెను.

రామన్న మొదల వీలులేదని జెప్పుము. నీపనియిప్పుడు నాకులేదు. పొమ్ము' అనినదున సుగుణ విధిలేక నాధునివైపు శోకమూరు దీనముగ జూచి గుమ్మమునొద్దకు పాకశాలాయుటకై పోయెను.

ప్రేమసింగు తనజాలి, కన్నులనుండి యామెకు దెలియపఱచెను.

పిమ్మట జాలసేపటివఱకు తనచరిత్రను జెప్పబోచ్చెను. ప్రియంవద యుత్సాహమున కంతులేదు. కొంకుసమాటల కాయువతెపదు నానందముగన, మీరాబాయి కొడలు వెలియతంతటి సమ్మోదము గలిగెడిది. గుమ్మముకడనున్న సుగుణ యొకటి రెండుసార్లు ప్రియంవదను, ప్రేమసింగును జూచి చిన్నబుచ్చుకొనెను. ఇక్కడైన్యము లెన్నియనుభవింపవలెనో యని కూడ చింతించుచుండెను.

కొంతసేపగుసరికి కొడుకుతో

మీరా — 'ప్రేమసింగా నలో కలిగిన మార్పు నీకందముకన్న నంద విశేషత మీ చెప్పినదిసుమా' యనెను.

ఇవి కేవలము, ప్రియంవద మనస్సు తెలిసికొనుటకై వేసిన ప్రశ్నయే.

'నాయనా అదియునగాక, యేదో గొప్ప నేరముచేసినవాని మొగముగంపుబలె సిగ్గుతో విచారముగా వదన గాన్పించుచున్నదిసుమా! నీసౌజన్యత నెఱిగియుండానను గావున సరిపోయియుండెగాని; అట్లైనగవితల్లి, కొడుకేదో నేరమునే జేసెనని తలంచును' అని ప్రియంవదను జూచి ప్రియంవదా యేమనుచున్నావు నేను చెప్పినది నిజమేనా! యని యడిగెను. అంత

ప్రే — ప్రియంవదా అమ్మ అట్లు చెప్పుచున్నారుగదా. నేను నేరస్థుడనని యనుమానమట? నీవు కూడ నేనట్లనే గన్పడుచుంటినా?

ప్రి — అమ్మ తమ రెండభిప్రాయములలోను పొఱబడియేయుండిరి, మీకు వచ్చినమార్పు నూతనతేజమును దెచ్చి, ఐదేండ్లక్రితము

తన్ను నిప్పుడే సౌందర్యవంతునిగ జేసినది రెండవవిషయమై, మీముఖ
మునందెట్టినేరమును గాన్పింపదు.

మీ —ఇకనేమి నీవాతనిపక్షమే యవలంభించితివి. ముసలిదా
నను నామాటమీకేమిలెక్క?

ప్రి —అమ్మా అట్లనకుము నామనస్సెట్టియుండియు నేదోరహ
స్యమును దాచిపెట్టితినందువేల?

మీ —సరిలెమ్మ-ఆ ప్రసంగముమాని. ప్రేమసింగూ. నేనడి
గినదానికి జవాబిమ్ము. నీవివాహమువిషయమేమిజేసితివి ?

ఈ ప్రశ్నవేయునప్పటికి ప్రియంవద తలవ్రుదీసికొని తన గదిలోనికిం
బోయెను.

ప్రేమసింగు కోపముతో కనుబొమ్మలు, ముడుచుకొని యొక
సారి సుగుణానైపుజూచి తల్లితో 'అమ్మా' నన్నువిషయమై ప్రస్తు
తమేమియు నడుగవద్దు.

మీ —ఇక నాజన్మములో నాముచ్చట గినెడియోగమెప్పుడు ?

ప్రే —దైవసంకల్పమెప్పుడో యప్పుడు ?

మీరాబాయి యిట్టిప్రశ్నవేయుటయు నట్టి జవాబునొసగుట
కును నదియే మొదటిసారి. ఆతనియందేదో మార్పుండి యుండెననియు
దానికి కారణమాతనికేగాని యొకరికి దెలియదనియు స్థిరపరచుకొని,
'యిప్పుడేమితొందర ప్రియంవదయింకను నిక్కడనే యుండును గదా.
ఆమెస్వస్థలమునకు లోపల ప్రేమసింగునెట్లయిన మోహపఱచి,
యామెను ప్రేమించునట్లు జేసెదనుగాక' యని నిశ్చయించెను.

అపుడపు నితరవిషయములేవో ముచ్చటించికొనిరి. తరువాత
ప్రేమసింగు ముందరహాలులోనికి బోయి యేదో పుస్తకమును చదువు
కొనుచునే కూర్చుండెను. ఇంతలో తోటకాపరి మంచి మంచి గులా
బిపూవులను అమ్మగారికి దెచ్చియిచ్చెను. మీరాబాయి వానిని

బొమ్మని, ముందరి సావడి గోనికివచ్చి, తనలో తానను కొనునట్లును, ప్రేమసింగుకు వినబడులాగునను, 'ఆహా యీపుష్పలనిన ప్రియంవద కెంతయో యిష్టము. వీటిని జూచినపుడెల్ల ఆమె తలంపునకువచ్చును.' అని. బిగ్గరగ 'సుగుణా' సుగుణా యన ఆమె మీరాబాయి యొద్దకు వచ్చెను. అంత నామె 'సుగుణా యీపెద్దపుష్పము దీసుకపోయి, ప్రియంవదకిచ్చి వత్తువా? ఇదిగో' భోజనమువేళకు ఆమె తలలో పెట్టు కొనినదో, నేనును నాకును చాల సంతసింతుమని ఆమెతో జెప్పుము. తెలిసినదా?'' యనెను. ప్రేమసింగా మాటలు వినుచునే యున్నవాడు కావున 'అమ్మా! నన్నుకూడ నేలగల్పెదవు? అదిగాకయే సేవకురాలికైన నిచ్చి వాటిని బంపకూడదా?' యనెను.

ఎంతగాకున్నను తనకు భార్యయే కదా సుగుణ? ఆమెచేతనా, యీమాదిగను జేయించుకొనుట? ప్రేమసింగు మనసు రగులుకొను చుండెను. తల్లిచే నెట్లుమాన్పింపగలడు? ఏమియు జేయలేక, దుదకు పై విధమున ననెను. అట్లనెనో లేదో, యవ, మీరాబాయి కోపదృష్టు లాతనిపై బరపి - తెలివితక్కువవాడా, సేవకురాలిచే బంపిన ప్రియం వద గౌరవమునకు భంగముకాదా? యెంత చదువుకొన్న వాడవైనను, మంచిచెడ్డలునీకు తెలియకున్నవే?

ప్రేమసింగు మఱిమాటాడలేక పోయెను. సుగుణ, ఆపుష్ప మందీసికొనెను. ప్రియంవద కది దీసికొనిబోవుటకన్న, క్రిందబడవైచి, త్రొక్కిముక్కలుజేసిన నెంత బాగుండునని యోజించెను. కాని యెట్లు? సేవకావృత్తిలో బౌరుషమునకు తావేది ?

సుగుణ, తిన్నగ ప్రియంవద గదినొద్దకుబోయి యమ్మగారి కోరిక నెఱింగించెను. పుష్పచేతి కందిచ్చుచు, విడువవలెననియే యెం

చి, యది జాఱవిడిచెను. క్రిందనెచ్చట బడెవదో యనునట్లు నటు నడచి దానిని ద్రొక్కవలెననియె ద్రొక్కివైచి యామెతో సుగుణ 'ప్రియంవదా! యెంతపని జరిగినది? అయ్యో అమ్మగారతి యాప్యాయతతో బంపినపుష్ప కాలి క్రిందబడెవదమ్మా" యని విచారముతో బలికెను. అంత నామె 'సుగుణా-అదెట్లు జరిగినది? అయ్యోచూచుకొననక్కఱలేదా 'యని యించుక మానముతో నన'

సుగుణ—నేను చెయ్యవలయునని జేతునా? పొఱబాటున కాలి క్రిందబడి నలిగినది. పోనిమ్ము మఱొకపుష్ప దెత్తునా? యని యడుగ నామె 'అక్కఱలేదని సమాధానమిచ్చెను.

ప్రేమసింగది యంతయు గనిపెట్టుచునే యుండెను. మనస్సులో సుగుణజేసిన దెల్లను సహజమే యనియు న్యాయమైనదనియు నూహించెను. ఆరాత్రి భోజనసమయమున నాతని గలిసికొనినప్పుడు ప్రియంవద 'ప్రేమసింగూ' మీారును మీాయమ్మయు బంపినపుష్పేల నేను దలపై బెట్టుకొనలేదో దెలియునా? అది సుగుణ కాలిక్రిందపడి నలిగిపోయినది అని చెప్పెను. ప్రేమసింగా మాటకేమియు బ్రత్యుత్తరము జెప్పక, వినియు, విననట్లూరకుండెను.

తెలియకున్న నేమోగాని, తెలిసినపిదప, సుగుణ యిట్టి హేయ్యమును తనకళ్ళయెదుట ననుభవించుట 'ప్రేమసింగున కిక్కిలిబాధగ నుండెను. తల్లినేమియు ననలేదు. పెండ్లామును నోరెత్తి బలుకరించినచో నది గొప్పనేఱమగును. ప్రియంవద యందలి ప్రేమను ద్రెంపుకొన లేడు. తన యట్టివ్యక్తి కేవిధమున జూచినను యేదారియు దొఱకదు. 'ఆహా నేనేమిచేయవలయును? ఏమియు బాల్పోవదే ముందుజూచిన నూయి వెనుకజూచిన గోయి? యెటుబోయిన ప్రాణ పాయమే' ఆలోచించి ' దీనికంతకు నొకటదారి ఏవిధముచేతనైన సుగుణకు విడాకు

లిచ్చినచో నేయుద్దును గలుగను. అది న్యాయమైనను, గాకున్నను; అదొక్కటేమార్గము." అని తలపోసెను. కాని అట్టివిడాకు లెంత వఱకు చెల్లునో యెంతవఱకుచెల్లదో అతనికి దెలియదు. ఏవకీలునైన నడిగి దెలిసికొనవలె కాని అట్టి ప్రయత్నము లేవియు జేయుటకు మాత్రము మనసొప్పకుండెను.



పందొమ్మిదవ ప్రకరణము.

భగవదేచ్ఛ



ఒకనాడు మీరాబాయి సుగుణను పిలిచి, సుగుణా నిన్నరాత్రి శాకుంతలనాటకమును జదివితివిగదా. అందులోని కొన్నిపద్యములు మార్కు చేయించితిని. వాటిని వేరు తెల్లకాగితములపై నెక్కించవలెను ఆపుస్తకము ప్రతిసారియు దీసి చదివిన 'బైండు' పాడగును. ఆపద్యములు రెండుమూడు సారులు జదివినచో కంఠస్థమగునను కొందును. తెలిసినదా ?' యనెను సుగుణ 'మంచిదని' యాపుస్తకము కొఱకు భాండాగారపుగదిలోనికి బోవనెంచు ప్రియంవదా ప్రేమసింగులు చెఱియొక కుర్చీపైనను గూర్చుని అతిప్రేమతో తారాశశాంకవిజయమును గాబోలు చదువుకొనుచు నాహ్లాదకరముగ నుండిరి.

ఆ సుగుణ లోనికి పోవుటకు మొదట జంకెను. పిదప 'ఛీ! నాకెట్టి బ్రతుకు. అగ్నిసాక్షిగ పెండ్లాడిన నాకేల, యీసిగ్గు? వేరువనితక్కు

లేని జంకునాకెంనుకు ?' అని తిన్నగ లోనికిబోయి బీరువాలోని పుస్త కముకై వెదుకజొచ్చెను.

సుగుణను మొదటజూచినది ప్రియంవద ప్రేమసింగామె తరు వాత జూచెను వారిద్దరును సుగుణ రాగానే ఒకరిమొగ మొకరు జూచుకొనిరి. ప్రేమసింగు మొగమునందొక మార్పుగలిగెను. అందొక విధమగు, చీకాకుభీతి, సిగ్గు గన్పట్టుచుండెను. ప్రియంవద కదియిష్టము లేకుండెను. ఎట్లయిన సుగుణ నావలకు బంపివేయ సమకట్టెను. సుగుణ పుస్తకమువెదుకుట యందే కాలక్షేపము జేయుచు, మరికొంతసేపా గదిలోనే యుండ నిశ్చయించుకొనెను.

ప్రి—సుగుణా - దేనికై నీవు వెదుకుచుంటివి ?

సు—శకుంతలనాటకముకొఱకు.

ప్రి—ఓహో, దానికొఱకా? అది యీచిన్నబీరువాలో తీసి కొనుము. దానితో నేమిపని?

సు—అమ్మగారు కొన్నివాక్యములు తెల్లకాగితములపై వ్రాసి దెమ్మనిరి.

ప్రి—మంచిది. తీసుకొనుము.

సుగుణ యిక నచ్చటనుండుట కవకాశములేక పుస్తకమును వెంటనే గైకొని యావలిచావడిలోని కేతెంచి అచ్చటనే యొకబల్లపై గూర్చుని పద్యములువ్రాయ నుద్యమించెను గదిలోనియిద్దఱును ఆమె వైపు జూచుచుండిరి. సుగుణయు, యేవిధముగ బాలిపోక, సమయము చిక్కినప్పుడు వారిద్దరివైపును జూపులు బ్రసరింపజేయుచుండెను. ప్రేమ సింగు నుద్రేకమధికమయ్యెను. ప్రియంవదకు బట్టరానికోపము జనిం చుచు, 'జీతబత్తెములకున్న యీయువతి కేమియు నెగ్గుసిగ్గులు యున్నవే? మేమిద్దఱమిచ్చటనుండ, నాహా! సిగ్గులేకుండ మొద్దు

టనే కూర్చుండెనుగదా! పల్లెటూరి పసుపు. ఏమున్నదు తెలిసికొన నేరదు. ఆమెలో నాకేలయుని "ప్రేమసింగువైపుజూడ నాతని మొగ మించుక నెత్తిబొత్తెను. అదిగని ప్రియంవద ఖిన్నురాలయ్యెను ఇంతలో నతడు కుర్చీపైనుండి లేచుచు ప్రియంవదా ప్రస్తుతము మనము ఘను ?ము ఛదువుట గట్టిపెట్టవలెను. నాకు పనియున్న" దనెను.

ప్రి—ఈ టక్కరిమాటలకేమి నీకేమిపనిగలదు?

ప్రే—నిజము. నామాట నమ్ముము.

ప్రి—నిజమైనచో నాకు దెలుపగూడదాయేమి?

ప్రే—స్నేహితుడు మోహనసింగు తనయింటికి విందుకు రావ లెనదిగ బిలిచెను. వైమయినది.

ప్రి—ఓహో జ్ఞప్తికివచ్చినది. నన్నుకూడ నాహ్వానించిరిగదా? నేనును రావలదు?

ప్రే—అట్లయిన రమ్ము. కాలయాపన యేల?

ఇట్లిరువురును సంభాషించుకొని యావెంటనే, యుచితవస్త్రముల ధరించి గుఱ్ఱపుబండి నెక్కిపోయిరి. వారిద్దరును గలిసిపోవునప్పుడు, మీరాబాయియు సుగుణయు వారిని జూచుచునేయుండిరి. అంత మీరాబాయి సుగుణనుజూచి 'సుగుణా, ఆయిరువురును భార్యాభర్తలైనచో, నాయదృష్టమేమని చెప్పుదును? ఆహా! వయోరూపవిద్యాదులందు సరిసమానులై దాంపత్యమునకెంత యనుకూలముగ నుందురు! నీ యభిప్రాయమేమందువు."

సుగుణకామాట పుండుపై రతువలెనుండెను. దానికిదోడు తన యభిప్రాయముకూడ నేలకావలసివచ్చెను? దైవమా నాకెట్టిగతిపట్టి ద్ధి? అని వగచుచుండ మీరా తిరిగి 'సుగుణా ఏమిటది? ఏవో ఆలో చన్మ మునిగిన ... ంటివే? ... తియే ... , ని ... నేకపర్యాయములీ

మూదిరిగ నుండుటజూచితిని. కారణమేమియు దెల్పవు. నేను నిన్నేమని యడిగితినో జ్ఞప్తి యున్నదా?

సు — ఆ. జ్ఞప్తి లేకేమి?

మీ — ఉన్నచో నేమియు జవాబీయవేల?

సు(తనలో) ఈలిత్త్రణమీామెతో 'నేను నీకోడలునై యుండ గోరుకొనుటకు వేఱుయునతెను గట్టనెంటునవ్వూ? యని జెప్ప నీమె యేమ నునోగదా. కాని, ప్రేమసింగు నానోరు పడగొట్టెనే! ఇక నేమిచేయు దును'? (ప్రకాశముగా) అమ్మా నిజముగనె ప్రియంవదా ప్రేమసింగు లొకరికొకరు తగినవారే. అదియుగాక ఒకరికొకరు గాఢముగ ప్రేమిం తురనియే దలతును.

మీ — అందులకు సందేహమేమి? ఒకను నాయందుకు వర్తి మూలము. తాను ప్రేమచిహ్నము ప్రేమ నిక్కము దోయించుచును ప్రియం వదకీవ కట్టుక. సుగుణా, అటను సదమొగ తప్పక ప్రియంవదయే తేవన్నచో, ప్రేమ సింగంతటి జమీాదారుడు వేఱొండు నావారిలో ప్రేమసునూ? నిర్భా గ్యుడు. సిరిరా మోకాలడ్డు మోా యను భయమునుచున్నది. అను నుచు మజిల సుగుణా జూచి 'శాకుంతలలోని పద్యములు వ్రాసితివా? యని యడుగ వ్రాసితినని యూామె జవాబిచ్చెను. ఆకాగితములుగూడ మీారాకిచ్చి, యూామె శలవు నుండి సుగుణ తిరిగి తనగదిలోనికి బోయెను.

ఇదివరకువలెనే! ఇమె మూడునాలుగుమాఱులు మె, ప్రియంవదా ప్రేమ సింగు లొకరితో నొకరు రహస్యముగా, చదువుకొనునపుడుగాని, సరస సల్లాపము లాడుచుండునపుడుగాని, చూచుట తటస్థించుచుండెడిది. ఇట్టి పరిస్థితులు చాలకాలము సంభవించుటకు సుగుణకుగాని ప్రేమసిం గునకుగాని, ప్రియంవదకుగాని యిష్టములేకుండెను. సుగుణ కెట్లయిన తననాథుని ప్రేమ సంపాదింపవలెనని యుండెను. ప్రియంవద కెట్లయిన

ప్రేమసింగును వివాహమాడి తీరవలయునని యుండెను, ప్రేమసింగు కెట్లు యిన మంచిమాటలచే సుగుణను విడుదల జేసికొనవలయుననియు, ప్రియంవదను వివాహము జేసికొనవలయుననియు నుండెను. ఏదియెట్లున్నను, సుగుణకుమాత్రము నిముసమొక యుగముగ నుండెను. తనకు నాధునిపై నున్న ప్రేమానుబంధము త్రెంపుకొనుటకు శక్తి జాలకుండెను. సవతి పోరునన్న ప్రియంవద తన ప్రాణేశ్వరునితో చెలిమిచేయుట తాను నోరుకట్టుకొని మూగదానివలె వారిద్దరిచెలిమి, కనులారజూచుట యీ రెండింటిని సహించుచు నూరకుండుటకు సహనము జాలకుండెను. ఏమైననుసరే. ప్రియంవదా ప్రేమసింగులు తన కన్నులయెదుటనే అట్లు చరించుట యెంతల యన్యాయము? కాని సుగుణ యేమిచేయగలదు? కూడదు రావద్దనిన నెత్తుకొనుమని యేడ్చినట్లు ప్రేమసింగు పొమ్మనిచెప్ప నప్పుడు తానేల నచ్చట నుండవలెను? అన్నింటిని సహింతునని ముందేల యాతనికి వాగ్దానము జేయవలెను? కావున యిప్పుడు సుగుణ చేయవలసినదేమున్నది? ఆమె యిట్లు తలపోసెను. 'నాపరిస్థితులు దినదిన మానసును ప్రాణసంకటముగ నున్నవి. నేనెట్లు వ్యథననుభవించుచుంటినో నానాధుడుకూడ నట్టె పరితపించుచున్నట్లు గన్పట్టుచున్నది. ఐనను నాయెడల మాత్రమాతడెంతమాత్రము నెనరుజూపకుండెను. ఎంతమాత్రమాడుటకైన కానేను లేకున్నను, నీగదిలోనికైన రానేరాదా? రహస్యముగనైన బలుకరింపరాదా? నేనేమి యపరాధముజేసితిని? ఈపారి యేమైననుసరి సమయము చిక్కినప్పుడాతనిని మఱియొకసారి గలిసికొని, "నాధా నాగతి యేమగునని? తుదిసారిగ నడిగెదనుగాక తరువాత భగవదేచ్ఛ'"

ఇరువదియవ ప్రకరణము

వా స్థా న ము.

అదిసాయంసమయము. భానుడపరాంబుధి గ్రుంకుచుండెను పక్షుల కిలకిలారవములచే నుదయపురి యంతయు మారుమ్రోగుచుం డెను. పొలములనుండి పాలేరులు చేతులనుట్టిలను, ముంతలును దాల్చి యాలమందల నిళ్ళకు దోలుచుండిరి. మందల నడకచే ధూళి చెలరేగి వీథుల చికాకు పఱచుచుండెను. సంజ కెంజాయలచే, కోటలోని తోటయందలి తేతమామిళ్ళు ప్రకాశమానమై జూడనతి సొంపుగ నుండెను. క్రమముగ సూర్యాస్తమయమగు వఱకు చీకటులు పురమంతయు నావరింపజొచ్చెను. సుగుణ హృదయమును, ప్రేమశూన్యమగు ప్రాణనాథుని హృదయాంధకారమునందు ప్రవేశింప నుద్యమించుచుండెను.

నాడు కోటలోని వారెల్లరు నల్పాహారవిందుకై యూరువెలు పలనున్న నొకతోటలోనికిబోయి తిరిగివచ్చునరికి రాత్రి యయ్యెను. సుగుణ వారితో బోక తనకస్వస్థముగ నున్నదని మిరాబాయిద్ద శెలవు దీసికొని తన గదిలోనే బరుండినట్లు నటించెను. ప్రేమసింగు విందుకు బోయి యుండవలసియు నాడేదయో క్రొత్తగుఱ్ఱమును కొను నుద్యమించి. పగలంతయు, దాని మంచిచెడ్డ లఱయుటకై చాల దూరము ప్రయాణముజేసి. సాయంసమయమగునరికి తిరిగి కోటకు చేరెను. సేవకు లెవ్వరును సమయమున కచ్చట లేకుండుటచే, తానే స్వయముగ నాయశ్వమును పసుశాలలో గట్టుచుండెను. అదియే సమయమని యాలేతకటిలో సుగుణ ముసుగువై చికొని ప్రేమసింగునొద్దకు బోయెను. అతడామెను జూచి 'సుగుణా. యిదేమి ? నీవు విందుకు బోలేదా? ' యని ప్రశ్నించెను.

సు—'శరీరమస్వస్థతగ నున్నదను వంకచే బోలేదు

ప్రే—అట్టివంకకు గారణమేమి ?

సు—మిమ్ముల నెట్లయిన నొంటరిగ నున్న సమయమున గలసికొనవలయుననియే యూహించి యట్లు జేసితిని. దైవము నాయందున్నవాడు గావున మిమ్ము గాంచుట తటస్థించినది.

ప్రే—నాతో నేమిపనియున్నది ?

సు—నాధా- 'నాతో నేమిపనియున్నదనియా' ప్రశ్నించుచుండిరి ? ఆహా ! ఇన్నికోట్ల జీవరాసులుండ, వేటితోనైన నాకుబని గలదా, మీతోదక్క ? నాహృదయ పూర్వకముగ మిమ్మునే ప్రేమించి' మిమ్మునే పెండ్లి గూడి, మీకొఱకయే యిన్ని యిడుములగుడుచు నాకు మీతోగాక మఱియేతితో పనియున్నది ? నా ప్రాణేశ్వరులై, నాజీవితమంతయు. చాల ముంచినను, సీటముంచినను భారము మీదే యైయుండ, మీతోగాక మఱియేఱితోబనియున్నది ? నిష్కళంకమై, నిష్కాపట్యమై, నిండుమనంబులో జూపి ననా ప్రేమను మీరే గ్రహించి, మీ చేమూఱగొన, నయ్యో మీతోగాక మఱివేనితో బనియున్నది ?

ప్రే—సుగుణా సరిలెమ్ము. ప్రస్తుతాంశమేమియో చెప్పగోరెదను.

సు—(కన్నీటితో) నాధా చరిత్ర చర్వణమేల ? మీరు నన్నొవలకు బొమ్మన్నను మీముఖారవిందావలోకనమైన గల్గునని గదా ! మీకోటలో నుంటిని ?

ప్రే—నిజమే.

సు—కాని, నన్నణుమాత్రమైన గణింపక, కరుణింపక, మీ ప్రేమామృత మావంతయైన బ్రసరింపక, గంటనైన జూడకుండుట, న్యాయమా? నాధా, నేను ప్రాణినో, శిలనో, యనుకొం

టిరా ? నాదియు ప్రాణమేకదా ? మీనోటనుండి రహస్యముగ నొక్క మాటకైన నోచనైతినా ? బహిరంగముగ నొక్క గంటికైన తగనా ? ఆహా, నాయందు మీకింత నిర్దయ గల్గుటకేమి పాపము జేసితిని ? నా మొగమెప్పుడు జూచిన నప్పుడు విసుగుకొనెద రేల ? నాతప్పేమి ?

ప్రే — (నిర్లక్ష్యముగ) నీమాటలు నాకర్థములుగావు. నీయెడ నేనెట్టి వైరమునుగాని యాగ్రహమునుగాని జూపలేదు.

సు — ఆగ్రహము, వైరము జూపకుండుట ప్రేమను జూపించుటయగునా ? అయ్యో యితరుల విషయమంతే ప్రాకులాటైనచో ? నీకే నాయంత నొట్టుకవచ్చినది ?

ప్రే — వెఱ్ఱిదానా మన పెండ్లి బొమ్మల పెండ్లినాటిదేగాని యంతకన్న నెక్కుడు గాదు. బాల్యవివాహములకు నాధ్యాభర్తలు బాధ్యులుగారు. ఏమంటివేని, అజ్ఞాన దశలో ప్రేమయనునది యెఱుగక, నిన్ను వివాహమాడితిని. అది పెండ్లివ్యాపహారికముపదేగాని స్వీకరణముగ ప్రేమపాశముచేబద్ధమైనది గాదు. కావున దానిని పురస్కరించుకొని నన్ను జిక్కులు బెట్టుట నీకు మంచిదిగాదు. ఇంతకును నీకు నేనే లోటును జేయలేదుగదా ?

సు — అయ్యో - మీప్రేమాస్పదత మొక్కటియేనాకు మహాభాగ్యమైయుండ, నాకక వేఱు సౌఖ్యములతో బనియేల ? నీకేమిలోటు జేసితి' నందురా ? యింతకన్న వేరేమి లోటుగావలె ? మీయర్థాంగిగనగు నాకు. మీనోటనుండిఒక్క మృదువాక్కునకు హక్కులేదా ? యని వెక్కి వెక్కి యేడ్చు నాతని చేతులను బట్టుకొని ముద్దిడుకొనెను.

ప్రేమసింగు పులకితాంగు డయ్యెను.

ప్రే—సుగుణా నీవేమన్నను నీకై బహిరంగముగ రోష్టుపడజాలను అనేకులనేక విధంబులుగ, ననెదరు

సు — ఏమనెదరు?

ప్రే—ఏమైన ననెదరు.

సు—నన్ను బట్టియేనా ?

ప్రే—ఔను. నిన్ను బట్టియే నీకును నాకును యేవిధమగు సంబంధమున్నట్లును, బ్రపంచమునకు వెల్లడియైనచో నామాన ప్రాణములు నిలువవు.

సు—ట్లుండు రే. మీరును ప్రియంవదయు గలసి మెలసిదిరుగాడ లోకులేమి జేయుచుండిరో దెలియుచున్నదా ? మీయిరువురివైపు జూచి, నవ్వుచు గుసగుసలాడుచున్నారే.

ప్రే — వారేమను కొన్నను నాకు నిమిత్తములేదు.

సు ఆహా యిప్పుడేగదా యదృష్టపాలగుమనని యంటిరి. ఆదిఒక్కనామూలమునేనా ? నాథా, యిట్లంటినని నాపై గోపమూనకుడు. ఆమెయెడల నాకట్టి ద్వేషమును లేదు. ఆమె జూపు ప్రేమలో వేయవవంతైనను నాపై జూపిన నాకదియే పదివేలు. నూటికొక్క నాపైన దయతో నన్ను జూచి. పలుకరింపుడు ఎంతగాకున్నను మీకు నేను భార్యనేగదా ?

ప్రేమసింగు నిరుత్తరుడై గుమ్మమువైపును, సాలవైపును జూచి తలవాల్చుకొనెను. ఎట్లకేలకు ' సుగుణా' పెండ్లియను వంకచే నీవు నాకు భార్యవుగాని ప్రేమయనుపాశముచే

—' యనుసరికె

సు—ప్రియంవదయే భార్యయై యుండెడిది. అంతేకదా ?

ప్రే —(మెల్లగ) అంతే.

సు— పోనిండు. ఏదో విధముగ భార్యయని యంగీకరించితి రంతేచాలును. నాధా ఒక్క సంగతి నడుగుచుంటిని. ప్రేమలేకున్న నాయందు నమ్మకమైనగలదా ?

ప్రి—ఊఁ.దానివలననీకు లాభమేమి ?

సు—లాభమసంగతి యటుండనిండు. నాయందు నమ్మకము న్నచో నీసంగతికూడ తెలవిండు.

ప్రి—ఏమది

సు—నన్ను బూర్తిగ విసర్జించి ప్రియంవదను పెండ్లాడవలెనని యేనా మీ సంకల్పము?

ప్రే— ఆ ప్రశ్నకు నీకు జవాబీయలేను.

సు— మఱి నాగతియేమి? తెలిసియో దెలియకయో, ప్రేమిం చియో, ప్రేమింపకయో వివాహమాడినది సత్యమేకదా? ఈయనుబంధ మిప్పుడు త్రెంపివైచుట న్యాయ్యమేనా? ఎట్టియిడుమలైన మీకై బడితినే! ఇంతకు వేయిరెట్లు యిక్కట్లు వచ్చినను, మీ ప్రక్కనుం డిన నవిలెక్కజేయునే? మీతోడిది మహాభోగ మవనింపు. మహాదరిద్ర మవనిండు, యేదైనను మహాదృష్టమని శిరమున బూనదలచితినే! అట్టి నాకు మీరేమి గతి నిశ్చయించితిరి.

ప్రే— ఇంతవఱకడుగుచుంటివిగావున జెప్పుచుంటిని. సుగుణా మన యిక్కట్లు విడాకులవలనగాని పొందుపడవు.

విడాకులనుసరికి సుగుణ గడగడ వణంకెను. అశ్రువులు జలజలరాలెను. గుండెలు దడదడగొట్టుకొనెను. మాటలు తడబడజొచ్చెను. మొగము వెలవెలబోయెను.

సు—'హా, నానాధుడేనా నన్ను విడనాడుట! నాధా నాథా చచ్చుటకైకూడ మీశెలవు నేగోరెదను. అప్పటివఱకును మిమ్ము ప్రే మించుచునే యుందును. నన్ను జాప్యమనెదరా, లేక, నాకోర్కె దీర్చ

దరా? మిమ్ములను మణిమాణిక్యములడుగను, అన్నవస్త్రము లడుగను, వస్తువాహనములడుగను, మీయింట నూడిగముజేసియైన మీదర్శనము జేయుచుండనిండు. నాముఖముజూచిన తామసింపకుము. ఎట్టి చిన్న యవకాశమున్నను నాతో నొక్కసారి బలుకరించుము. ప్రియురాండ్రతో మీరెట్టి సల్లాపమాడినను నాకు నిమిత్తములేకున్నను, దయయుంచి నాయెదుటమాత్ర మావిధముగ జేయకుండుము. నేను భరింపజాల భరింపజాల. ఈమాత్రముకైనను నోచనా? నాధా! నాధా!" యని హృదయము పగులునట్లేడ్వజొచ్చెను.

ప్రేమసింగు కన్నులనుండి అప్రయత్నముగనే బాష్పములు రాలెను. తనలో 'అహా, ప్రియుండనని నేనెంత ప్రేమించినను యీమాత్రమునకేమి యర్హురాలు గాకుండునా?' యని తలంచి సుగుణవైపు జూచి 'సుగుణా నీకెట్టి దప్పక నేనెరుగను ఏడ్వకుము. యేమాత్రము విలువున్నను, నీయెదుట ప్రియురాండ్రతో మసలుటగాని, భాషించుటగాని, నీకుదోసము గలిగించు చేష్టగాని జరిగింపకుండుటకు ప్రయత్నింతునులెమ్ము. అవకాశమున్నపుడెప్పుడైన నీతో బలుకరించుటకుగూడ యత్నించెదనులే. ఇప్పుడు నీకుశాంతి గలిగెనా? లెమ్ము. చాలసేపైనది. విందునుండి వారు వచ్చుసమయమైనది మనము శీఘ్రముగ లోనికేగవలయును.

సుగుణ యానందమునకు మేరలేదు. తనశిరము నాతని చేతులలో నుంచి తనచేతులాతని భుజములపై వ్రాల్చెను. పిదప మెల్లగ తన పెదవుల నాతని పెదవులపైకెత్తి నాతడును కరుణారసము వెలిబుచ్చుచు నామెకొక ముద్దిడెను.

సుగుణ యిట్లు కాలయాపనజేయక శిరోముసుగు వెదకొని మెల్లగ తన గదిలోనికి [illegible]

ప్రేమసింగచ్చటినుండి యాలోచనా నిమగ్నుడై క్రమముగ తన భవనమునకు బోయెను. "నేనేమిచేయవలయునో తెలియకున్నది. తప్పిపోవుటచే, సుగుణకిట్టి వాగ్దానము చేసితిని. ఏమైననుసరే యికముందిట్టి విధముగ నామెతో చనవుగ నుండరాదు.' అని తన మనస్సునందు సంకల్పించుకొనెను.

నాటిరాత్రి భోజనసమయమున మిహారాణాయును, ప్రియంవదయు కూడ నాతని ముఖమునందలి వైవర్ణ్యమును గనిపెట్టిరి. [illegible] సారు నాతనితో ప్రియంవద బలుకరించినను. ఆతడేమియు సరిగా వానివలె నవ్వెను. [illegible] నాతనితల్లి ప్రేమసింహా, నీదేమి ప్రవర్తనము? పిచ్చివానివలె చేయుచుంటివి. [illegible] డవా?' అని కంగారుపడుచు నడుగ 'అమ్మా, యూరకయే [illegible] గ్రామము [illegible] నే గనిపెట్టి [illegible] వేరేమియు లేదు. [illegible]' అని యాతడు జవాబిచ్చెను. ప్రియంవదయు నాతని [illegible] రిక్షించుకొనుచుండెను.

— —

ఇరువదియొకటవ ప్రకరణము.

సంధియ నిశ్చయము.

——

ప్రియంవదకు, దినదినము ప్రేమసింగునందెవరకున్న నమ్మకము తగ్గుచుండెను. దీనికి బలవత్కారణ మాతడేదో యాలోచనలోనే మునుగుచుండుటే. అట్లని యామెతో పూర్వపువిధమున చనవుగనుండక పోవుటలేదు. కాని యామె యతనిగూర్చి [illegible] తన [illegible] నామె కేమియు తెలియలేదనిమాత్రము ప్రియంవద విచారించుచుండెను

ప్రియంవదా ప్రేమసింగులప్రేమ నొకరికొకరెఱుగుదురను. కన్న ప్రియంవద యొక్క రీతే యెఱుగనని సంజనము. తానాతనిని ప్రేమించినది యనుచుండ, ఆతడు తనను ప్రేమించినట్లును యెఱుగదు. ప్రేమ సింగన్ననో—ఆమెను ప్రేమించెను. కాని ఆమె తనను ప్యారము ముగ ప్రేమించెనా యను సందియము పడుచు

లలో నచ్చటినుండి తనగదికి

ఒకనాడు వారిద్దరును కోటలో

నుండుటయు పై నొక చెట్టుక్రిందను గు నే యుండెను.

కొనుచుండిరి. ప్రియంవద ప్రేమసింగు

మ ఘుమగు సంభాషణలోనికి దింపనా కేమున్నది? ప్రియంవద నన్ను

'ప్రియంవదా నన్ను నీవు పూర్ణిమ అంను కావంతయు సంశ

కెంతయు గింతయుమరచి నిపుమా' యనెను ఆమె ? (తలోసంచి) రెండు

ప్రే—నన్నట్లనుచుంటివి? నేనేమియు నీయెడయమై మాటల ప్రియం

ప్రి—నీ యేంత కృతము మఱచితివను ఒకనాటి వెన్నెలరాత్రి యెక్కడను చేయునున్న కొండపై గూర్చుండి ప్రకృతిసౌందర్యము నవ లోకించుచుం జ్ఞప్తి యున్నదా?

ప్రే—ప్రియంవదా! జ్ఞప్తిలేకేమి. పూర్ణిమనాటివెన్నెల నెప్పుడు చూచిన నమ్మటినెల్లను నిన్ను జ్ఞప్తికి దెచ్చుకొందునని కూడ జెప్పితిని గదా, నీకా సందేహమేమి? .

ప్రి—(తలవంచుకొని) సందేహమేమియు లేదు. నాటి మనచెలిమిని మరచితివేమో యని యడిగితిని. వేఱులేదు.

ప్రేమసింగు తల క్రిందికివాల్చుకొని దీర్ఘాలోచనాపరుడయ్యెను. ఆ చెలిమి క్రమ మామెకు దెలియును. అతనికింకను సందేహమే. సందేహమునకుదోడు నభిమానము ఈరెండును ప్రియంవదకు గిట్టనివే. ఆనాటిట్లయి ఆతనిచేత నను ప్రేమించునట్లొప్పింప నామె సమకట్టెను. కాని

మొన్నటికిని ఆమె చేతనే, మొనట[illegible]రియొక్పింపవలెనని అతడు సంకల్పించు కొని, ఆమె యెన్నితరుణములిచ్చినను, సరియగు జవాబీయకుండెను విధముగ . యుండవద ప్రేమసింగుకన్న నేవాకులెక్కువచనుపుకొన్నజాణ. సంకల్పించుకొనెను... లాతనిని ప్రేమవిషయమై ప్రశ్నించెను అతడు నాటిరాత్రి భోజనము దెలియపఅచడయ్యెను. చివఱకు మొగము యుఁగూడ నాతని ముఖమును[illegible]తని నెపుజూచి 'ప్రేమసింగూ, నీయాలో సారు [illegible]తో [illegible] [illegible]బలు[illegible]చో[illegible]ను, శరీరమింకొక చోటనుంచి వానివలె గన్పట్టెను. [illegible] మనము త్సాహముగ సంభాషించు పిచ్చివానివలె [illegible], నీయాలో వదనిది నాయాలో వన డెనా?' అని [illegible] గటకుబోవుదమా?' అనెను

గు[illegible] మొగమును జూచెను. అతిరోషపూరితమై యుం వే[illegible] ఆమె నోటినుండి మే యెట్లయిన నామెవలపునుగూర్చి పలికింత జ[illegible]మనియెంతయో [illegible]మెకు సరియైన జవాబీయడాయెను అతనికంత బెట్టుసరియేలనని సహజగర్వి[illegible] నామె, వలపుసంభాషణనూర్చి యిక గోటలోనికి బోవుదమని యనెను. అట్లని నప్పు డు కొంచము కినుకను బూని స[illegible] మె కనుబొమలు చెప్పక చెప్పుచున్నను, [illegible]లోనే [illegible]నవదనయై, యే యుద్రేకముతో దానివలె గనుపట్టెను. ఆమె [illegible]. నిరుద్రేకము, స్వాభిమానము-అన్నియు జూచి ఆశ్చర్యపడుచు నెట్టకేలకు '

'ప్రియుండవదా- నేనొక్కటడిగెదను. చెప్పెదవా' యన

ప్రి—[illegible]ది ?

ప్రే— 5 యేండ్ల క్రితము మనము గలిసికొనిన పిదప నింత కాలము వరకును నీవేల బెండ్లిచేసి కొనవైతివి ?

ప్ర—అది నాస్వవిషయము దానితో నీకేల ? రమ్ము. చాల నాలస్యమైనది. వేగముగ గోటలోనికి బోవుదము.

ప్రేమసింగు తనమాట సాగదని నిశ్చయించుకొని, తిరిగి- ' అట్లయిన నాకు జవాబీయవుగా ? '

ప్రియంవద జవాబీయదయ్యెను. కాని, ఇచ్చినయే యున్నవో నెట్టిదవాబిచ్చెడిదో, ఆనిరుత్తరువునుండి ఆకంఠమునుండి ఆమె హ్యారమగు సనకనుండి. అతడు గ్రహించెను.

ప్రియంవద మఱికొన్ని నిముషములలో నచ్చటినుండి తనగదికి బోయెను.

ప్రేమసింగు మాత్రమచ్చటనే యుండెను.

' ఆహా! నేనిప్పుడు చేయునదేమున్నది ? ప్రియంవద నన్ను ప్రేమించెననుమాట జెప్పక చెప్పుచున్నది. అందు కావంతయు సంశయములేదు. ఐనచో నేనిప్పుడేమి చేయవలెను ? (ఆలోచించి) రెండు మార్గములు మాత్రము గాన్పించుచున్నవి. ప్రియంవదతో ' ప్రియంవదా ! నకిద్దఱకెట్టి ప్రేమానుబంధమున్నను నట్టి వ్యర్థమైనది. నేనన్యస్త్రీ ప్రేమబద్ధుడను. కావున మనకిక నే యాశయువలదు. నీదారిని నీవు ? నిన్ను ప్రేమించు ' అభిప్రాయమైన చెప్పవలయును. లేదా ' సుగుణతో ప్రయించితి ... ఆ ... చే బద్ధులమైతిమిగాని, ప్రేమచే గాదు. ప్రేమ కల్గెని. ... ప్రయాన ... మైనను విచ్ఛిన్నముగాక మానదు. మనదియు ... ఛవా గాదారెనాది " అని మైన జెప్పవలెను. ఏనాడు ... మించుకొనియుంటిమో నాటినుండియు నీవై ... మూర్ఛిలంపక నాకై యాపించు కొనియున్న ... మాఱాముద్దకై కాక, పెండ్లియైన మఱుక్షణమునుండియు ... యంవదా, ... ఆవింపకున్నను, నన్నే స్మరించుచు, నష్ట ... విడనాడుట ? భగవంతుడా! యెట్టి ... ఒకవైపు ప్రేమ, ఇంకొకవైపు ... ? "

ఇట్లు క్షేమమునందలి యీగవలె నాతడెంత మోసేపు ఒకోవేరన నను భావించుటయ్యెను. చిరకాల [illegible] చే నిగ్రహింపబడిన నా [illegible] ప్రియంవదను మోహ [illegible] వేరు పాపకృత్యము లేదని యెంచెను.

[illegible] విష [illegible] విశేషమునందు విహారము లిచ్చుటకు ప్రయత్నించెను కాని విశేషముగా విహార [illegible] యాతని [illegible] దెలియకుండెను. ? నాయకు [illegible] స్త్రీ [illegible] యెరుగడు. [illegible] గాని, యుండెనకే, [illegible] విడు [illegible] చెప్పరు కాని అట్టి యేమి [illegible] చేసియ్యెను. ఆమె నెం విడుదల [illegible] ? [illegible] యందు నాతనికెక్కు [illegible] ముగాని [illegible] ? విడుదలయిచ్చెను, ఆమె మనస్సు [illegible] నొప్పించుట [illegible] ?

[illegible] విశేషముగా నాలో [illegible] నాతి [illegible] ప్రియంవదపై మనస్సు తిరిగెను. ఆమెను [illegible] నా [illegible] సూచ్చె మాటల [illegible] తనయం [illegible] నా [illegible] నో లేదో యను సందేహము తిరిగి [illegible] ఆ [illegible] విధముగా ని [illegible] ? [illegible] స్పష్టముగా ' నన్ను సిద్ధ [illegible] ' యని [illegible] సమయమేయని దృష్టి [illegible] చుకొనెను.

ఆవెంటనే, [illegible] లోనికిబోయి తన [illegible] డెను. కొంతసేపటికే ప్రియంవద ఆగది ప్రక్కనుండి బోవుట దటస్థించెను, ఆమెను వెంటనే బిలిచి ' ప్ర [illegible] కవిషయ మడిగెదను. జవాబిత్తువా ?

ఈసారి ఆమె [illegible] నిష్టపడక

'ప్రేమా—ఏమది? యిట్లేవలపిన దో నన్నీయిచ్చెద'

ప్రియసఖుడు కొంతసేపటివరకును మిక్కిలి కోపముపడెను. ఎట్టకే లకు దప్పనిసరిగ

ప్రియంవదా యిదియే తుదిప్రశ్న నాకొప్పనసరి నేను జంపుకొంటిని. చెప్పుము నీవు నన్ను ప్రకరముగ ప్రేమించితివా?

ప్రియంవద 5 నిముసముల వరకును జవాబేమియు నీయలేకుండెను. ఆమె సంతోషముచేతనే [illegible]. ఆనందభాష్పములు నేలరాలెను. [illegible] గట్టిపడిచెను [illegible] యీరామెను వత్సరములను [illegible] నపించుచున్నదో [illegible] 'నీవు నన్ను ప్రేమించితివా?' యనియడు [illegible] నాకు [illegible] నా [illegible] నామెకు [illegible] [illegible] తెలిపికొనుటకేగదా? ఏమి [illegible] నన్నుగు. నన్ను [illegible], నాముగో నా [illegible] చేసిన్ని ప్రేమించితిని [illegible] నాకుచం [illegible]. [illegible] నిన్నేనియని [illegible] చెప్పు [illegible] నుచు న్నదు [illegible] నీకేరా [illegible] సత్యము బలుక [illegible]? నిన్నే [illegible]చితిని నిన్నే ప్రేమించితిని నిన్నే వివాహమాడ నిశ్చయించితిని. ఈ కారణమువనే [illegible] మెను వత్సరములకును పెండ్లి జేసి [illegible] తిని.

ఇరువదిరెండవ ప్రకరణము

స్వవిషయము.

[illegible] ముత్తెవాన్ని దినములకు నీతో వ్రాయ వింత జరుపబడెను. నాము [illegible] పుట్టినదినము [illegible]చే స్నేహితులు, బంధువులు మిరాభాగ్యము

నొద్దకు వచ్చిరి. ఆమె బంధు బృందములో తనకుదాను తెలియనంతటి పరమోత్సాహము ననుభవించుచుండెను. వచ్చినవారినెల్లను సత్కరించుచు నాడామె తెలివిలేకయే యుండెను

విందుజరిగినపిదప నందరును రాణిగారిమందిరములో సంగీతసభ జరుగుచుండ నక్కడకు బోయిరి. ప్రియంవదయందరితోడను బోక, మేలువస్త్రములు ధరించుకొనుట కాలస్యముజేసెను. ఆమె సుగుణను బిలిచి తనసిల్కుచీరతో 'నూడిపోయినదనియు దీని నామెచక్కగ నుట్టగ లదు గావున నొక్కసారి శ్రమ దీసుకొనవలెనని జెప్పెను. ఆసరికే చీర నామె కట్టుకొని నిలబడియుండెను. చీరవిప్పి తిరిగి కట్టుకొనుట కాలస్య మగునని యట్లనే నిలబడియుండ, సుగుణ క్రిందనే కూర్చుని ఆచీర యంచున 'లేసు' కుట్టుచుండెను. ఇంతలో ప్రేమసింగా గదిలో ప్రవేశించుచు, ప్రియంవదను, ఆమె కాళ్ళవొద్దకూర్చుండి లేసుపని జేయుచున్న సుగుణను జూచుచు తటస్థించెను. ఆదృశ్యమాతనికి చాల కఠోర ముగ గాన్పించెను. సుగుణపై జాలియు నెనరును మిక్కిలిగ గలిగెను. తనభార్యయై యుండియు నిట్టి హైన్యము ననుభవింప వలెనుగదాయని దుఃఖించెను.

సంగీతసభ ముగిసిన పిదప నిక్కడివారిలో నొకరు యువకుడో ఉద్యోగస్థుడు మిక్కిలి ధనవంతుడై యుండియు నొక పిల్లను పెండ్లాడెనను వార్త దెలిపిరి. అంత నెవరికిదోచిన యభిప్రాయములు వారీయ సాగిరి. మీరా తన యభిప్రాయమును, దెలియబఱచుచు, 'మతవిషయ మట్టుండనిండు. మాలలైనను, బ్రాహ్మణులైనను, క్షత్రియులైనను నొకే మతము దాని ప్రశంస మనకక్కరలేదు. కాని, ఆ తెలివితక్కువ నిర్భాగ్యుడు కోరికోరి దరిద్రపు ముండను గోరనేల ఛీఛీ యిట్టివారి జీవితము గాల్చనా ? పాడుముండకొడుకులు గాకపోయిన, యిట్టివింతలు బుట్టవు.

యేతాహాతు కాతాహాతు దాంపత్యమువలదా ? అనెను. అంతకొక
యామె మీరాబాయితో అమ్మా పూర్వము దుష్యంతుడు, నిరుపేద
యగు శకుంతలను, శంతనుడు పల్లెవాని కూతురగు సత్యవతిని, వివాహ
మాడరా ? అందు దప్పేమి ? పెండ్లికి ప్రేమప్రధానమా ? ధనము
ప్రధానమా ?

మీ—ప్రేమసంగతి యటుండనిండు. సమాన తరహా కలుగని
భార్యభర్తల గాపురమెన్నటికిని బాగుపడదు. అదియటుండ దరిద్రులతో
పొత్తుగొనుట దరిద్రహేతువనియే నాయభిప్రాయము. పోనిమ్మ
వారి ప్రసంగము మనకేల ? ఇట్టి సంభాషణ చాలదోషము. నేటికా
లపు జదువే యీతుచ్ఛపుపెండ్లిండ్లకు గారణము. పూర్వపుమర్యాదయు
దర్పాయును, నశింపుజేయుచున్నది చదువే."

ఈమాటలన్నియు సుగుణయొక మూలనుండియు ప్రేమసింగు
వేరొకమూలనుండియు వినియొకరి మొగమొకరతిదీనముగ జూచుకొనిరి.

పిదప ప్రేమసింగు తనగదికి బోయెను. సంగీత సభ ముగింప
బడినయొక గంటకెవరిస్థలములకు వారుబోయిరి. సుగుణ, తనగదిలోకి
బోవుచు ప్రేమసింగొంటరిగనున్నసంగతి గనిపెట్టి యాతని గదిని
జొచ్చెను. ఆతడు చాల భీతిల్లెను.

సు—'నాధా- మీరుభయపడ నవసరములేదు. యెవ్వరును
యీప్రక్కనులేరు గావుననే యిచ్చటకు వచ్చుటకు జంకనైతిని,

ప్రే—ఇప్పుడేమి బనియున్నది ?

సు—ఇంతకు క్రితమే మీయమ్మగారి మాటలను వినియు
న్నాగ్రదుదా ? ఆవిషయమై మీతో నొక్కమాట జెప్పవచ్చితిని.

ప్రే—యేమని ?

సు—మీక్షేమమే యెల్లప్పుడును నేను గోరెదను. నాప్రాణ
మైన బోయినసరిగాని, మీరక్షణదృష్టి నొందుట కిచ్ఛగింపను. మనపెండ్లి

నిర్ణూర్చిన రహస్యము, నాప్రాణాపాయస్థితి నైనను యెవ్వరికిని జెప్పను. దాని విషయము మీ కేమియు భయము వలదు. మరి శెలవు"

ఆమె యిక నచ్చట నిలువలేదు. ప్రేమసింగు నామె మాటలు హృదయశూలములయ్యెను. అతిదుఃఖముగ యోచింప నారంభించెను. కాని యెంతకును సమస్య పూర్తి చేసికొన లేకపోయెను. ఒక్క స్త్రీని దుఃఖ పఱచుట కన్నను, పురుషుడు తాను ప్రత్యక్షముగ వాతబడుట సమంజస మనుకొనెను. ప్రయత్నపడెను పెండ్లి జేసికొనెనా సుగుణాగతి యధోగతి. సుగుణను అంగీకరించి, ఈమె నాభార్యయని బహిరంగపరచెనా, ప్రియుండవదను తగని శిక్షను గ్రహించుచు, తన కామెపై నున్న ప్రేమా గ్నిని ఒక్కసారిగ చల్లార్చుకొని [illegible] కాంతాహృదయ [illegible], తండ్రిచే నిందను పొందును, [illegible] యివన్నియు పట్టించుకొన [illegible].

తత్క్షణము ప్రేమసింగు చీటి [illegible], [illegible] పుస్తకములో నదియుంచి, యెవ్వరికి తెలియకుండ సుగుణ గదిలో నుంచి తనదారిని బోయెను.

అటుపైనొక యరగంటకు సుగుణ తనగదిలోనికి వచ్చెను. పుస్తకమును దీసి దానిలోని చీటిని జూచి చదువుకొనెను.

'రాత్రి 10 గంటలకు యిదివరలో మనము గలసికొన్న సెలయేటి యొద్దకు రావలెను. నీతో మాట్లాడవలసియున్నది.

ప్రే॥ సిం॥

దీనికి గారణమేమై యుండునని సుగుణ తలపోయసాగెను. ఏమైనను రాత్రి యెప్పుడు వచ్చునా, ప్రేమసింగు నెప్పుడు గలసికొందునా యని యువ్విళ్ళూరజొచ్చెను. నాథుని కింత యిష్టము గలుగుట తనయదృష్టమేయని యుప్పొంగెను.

రాత్రి యయ్యెను. కోటలోని యూబాల గోపాలమును నిద్రజెం దెను. సుగుణ మెల్లగ నదివిడిచి యెవరకును తెలిసే నల్లమును గొకటి వైచి కొని నేరుగ యేటియొడ్డునకు బయలు వెడలెను.

ప్రేమసింగంతకు ముందే గమ్యస్థానమును జేరుకొని సుగుణకై నిరీక్షించుచుండెను. తారామెతో నెమ్మెదుగాగాలతో యని నిమిష నిమిషమునకు తొందరపడుచుండ నంతలో సుగుణ కాళ్ళచప్పుడు వినన య్యెను.

ఆకాశమున చంద్రుడు లేడు. నక్షత్రములు మాత్రము మినుకు మినుకుమనుచుండెను. పిల్లవాయువు లప్పుడప్పుడు వీచుచుండెను. పైకి జూచినచో నక్షత్రముల కాంతిగాని ప్రక్కలకు జూచిన నంతయు గాఢాంధకారబంధురమే. కీచురాయిధ్వనితప్ప నెల్లెడలనిశ్శబ్దముగ నుం డెను. సుగుణ తన నాథుని సమీపించగనే యీ క్రింద సంభాషణము జరిగెను.

సు — ఏమి ? నన్నురమ్మని యూహించితిరి ?

ప్రే — (కొంతసేపాగి) సుగుణా — (యని యూరకుండెను.)

సు — నాథా సందేహమెందుకేల. చెప్పవలదినవేదో చెప్పరాదా.

ప్రే — చెప్పవలసినదేమున్నది? కాని, అది చెప్పుటకు గూడ కొంతబిడియము వేయుచున్నను.

సు — పోనిమ్ము చాలును. ఈ రాత్రి యంతయు. రాత్రియన నేల - నా జీవితమంతయు నూడ మీ పాదసేవను చేసుకొన్నను, నాకిష్టమే అదెట్టి విషయము ?

ప్రే — నాస్వవిషయమే- నా పవిత్ర నీక్షీరాత్రి చెప్పుటకు నిశ్చయించితిని.

సు — మంచిది. శెలవిమ్ము, అని ఆతని కింకను దగ్గఱకు జేరి యాతని జేతులు తనచేతులలో వైచుకొని కూర్చుండెను.

ప్రే—సుగుణా-నేజెప్పబోవు మాటలు ... ...

అని యూరకుండుట జూచి సుగుణ భయభ్రాంతయై 'నాథా-అదేమి? మీ చేతులు వణకుచున్నవేల? అయ్యో! మీ మాటలు కూడ తొట్రుపడుచున్నవే!' యని గద్గదస్వరముతో బలికెను.

ప్రే—సుగుణా-నేను చెప్పబోవు సంగతికి ముందు, మనయెడ్లనాటిచెలిమిని కూర్చి జెప్పవలసియున్నది. మొదటిసారి నిన్ను జూచిన దినము మిక్కిలి కష్టదినముసుమా మనకు.

సు—అట్లనకుడు. నాకు మాత్రము కష్టదినము కాదేరా. అదినా యదృష్టపు దినమనియే నా యూహ.

ప్రే—నీవు పొరబడుచుంటివి. మనయిద్దరకును గూడ నది దురదృష్టదినమే. ఏమందువా నిన్నానాడు గలసికొనియుండనిచో నిప్పు స్వేచ్ఛానువర్తినివై నీయిచ్చవచ్చిన వానిని వివాహముజేసికొని సుఖించుచుండెడి దానవు 'నెమ్మెలను వివాహమాడితిగదా' యందువేమో కాని, సుగుణా మొదటినుండి నీపై నాకు ప్రేమయించుకంతయు లేదు సుమా నీపైని జూపినదంతయు, జాలియే కాని, యేమోహముగాని, ప్రేమగాని లేనేలేదు.

సు—ఆసంగతి నిజమే.

ప్రే—ఆజాలిచేతనే నిన్ను గూర్చి విచారపడి ఒక్కదినముగదా. విలాసార్థము దీసుకుబోయిన దప్పునకు కృష్ణానదికి గొంపోయితిని. అంత దైవికముగ మనరాక యాలస్యమయ్యె. నీకాజన్మాంతము నావలన నిందవచ్చునను భీతిచే, నిన్ను ముడివెట్టుకొంటిని. నాడు మొదలు మనకు గష్టదశ సంప్రాప్తమైనది.'

సుగుణ యాతని ప్రతి ఒక్కమాటయు 'తూ' 'చ' దప్పకుండ నతిశ్రద్ధతో మౌనవతియై వినుచుండెను ప్రేమసింగు తిరిగి "సుగుణా

మన పెండ్లినిగూర్చి జెప్పితినిగదా. దానికిని ప్రేమకును నెట్టిసంబంధమును లేదని నీకే దెలియును. మన మెన్నడును భార్యాభర్తలమై ప్రవర్తింప లేదు. కలసియుండిన కొలదిదినములు స్నేహితులమై యుంటిమి.

సు—సరి. ఆ తరువాత?

ప్రే—ఆతరువాత నేమున్నది? నేను తిరిగి నాచర్యను విచారించుకొన, నేజేసినదంతయు జాల తెలివితక్కువపనియని గ్రహించితిని. ఈవిషయము నావారికి దెలిసినా, నాకెట్టి ముప్పయిన వాపురించునని నీవే యెఱుగుదువు. మాతల్లినిగూర్చి నీకు జెప్పనవసరములేదు.

సు—అవును. నే నెఱుగుదును.

ప్రే—పెండ్లియైనపిదప, నీకెట్టికష్టమును గలుగనీయక వలసిన ధనము నొసంగి యన్నవస్త్రములకు లోటులేకుండ జేసితిని. నీకు సంతోషముకై, నీతలిదండ్రులయొద్ద నున్నుంచితిని నీ మెప్పునకై వారికిగూడ దగిన యుపాధి గలుగజేసితిని.

సు—సత్యమే. వారితరపున నేను కృతజ్ఞత దెలుపుచుంటిని.

ప్రే—అట్లు నిన్ను నీపుట్టినింట దిగవిడిచి, నాయింటికి నేను వచ్చితిని. వచ్చినది తడవుగ ప్రియురాలను జూచుటయు బలుకరించుటయు ప్రేమించుటయు జరిగెను.

సుగుణ మొగమునందు మిక్కిలి దైన్యము పొడసూపెను. ఆమె నొక పెద్దనిట్టూర్పు విడిచి, యాతనివైపునుండి తన మొగము క్రిందికి వాల్చెను.

ఇరువదిమూడవ ప్రకరణము.

ప్రశ్నోత్తరములు.

ప్రేమసంగారిక నాలుగైదు నిమిషములాగి, తిరిగి సుగుణతో నిట్లనియెను.

'సుగుణా, ప్రియుడవను నేను ప్రేమించిన తీరు యెట్లుండెనో ఆమె కును నాకును పెద్ద యక్షరముగలపని యొకటిగయుండెను.?

సు—సరె. మీరా నామెను ప్రేమించియుండుడు. ఆమెయు మిమ్ములను ప్రేమించెనా?

ప్రే—అప్పటికి నాకామె మనస్సు తెలియకుండెను. నేను సిద్ధాంతము చేయునప్పటి నామె సేవ [illegible] నాకేమాత్రమును [illegible] యుంచుకొనలేదు. నాది యీ ముఖసంతోషమునుపైన [illegible] తిరిగి వచ్చునప్పటికి ఆమె, మొదట నాయందె ప్రేమగలిగియుండెనో, యిప్పటికిని ప్రేమతో నడిచికొనుచున్నది.

సు—మీరామెకు నా ప్రియమనగు [illegible] దా?

ఆ ప్రశ్నకు కాంతిమయి సమాధానమీయలేదు, [illegible]

[illegible]—'సు [illegible] [illegible] నాటకీతము [illegible] [illegible] కే. [illegible] యు [illegible] నన్ను [illegible] తపన [illegible] దేవ్వ [illegible] నా [illegible] ను. [illegible] కలయు [illegible] తులలో యున్నావు ఏమందువు?' అని ప్రశ్నించు సుగుణ నేలరాలిన పుష్పములభంగి యొక్క లు పులుచుకొని క్రిందపడి 'ప్రియమా' యని యేడ్వసాగెను. పట్టకేలకు తెప్పిరిలి 'నాథా అట్టి పట్టిదంపుబలుకులు నాతో బలుకుట మీకు భావ్యమేనా?' యనెను.

ప్రే—'సుగుణా, నీవు నన్ను మాట్లాడవద్దనినచో నేమియు బలుకను. కాని యేదో యొక తెగ తెంపుగావలెగదా?

సు — నిజమే. అది యెట్లు పరిష్కరింపనై యుంటిరి?

ప్రే — మన మొకరికొకరు విడాకులు పుచ్చుకొనుటయే.

ఆమాట యనుసరికె సుగుణకు ముచ్చెమటలు పోసెను. అశ్రువులు జలజల రాలెను. వళ్లు గడగడ వణంకెను. పిమ్మట 'హా దైవ మాయని' పెద్దపెట్టున నేడ్వసాగెను.

ప్రేమసింగా మెను గని జాలిపొంది సుగుణా, సుగుణా. ఇది నీకు మంచిదికాదు. తప్పంతయు నాదే. నన్ను క్షమించి, నీయేడ్పు మానవా?' యని దగ్గరకు వచ్చి [illegible] తలవాల్చుకొను సుగుణను లేవనెత్త కొన

సు — అయ్యో! నేను నీ స్త్రీని, నన్ను ముట్టబోకుడు. ముట్టినచో నాకు [illegible] నాకును నీకును సంబంధము [illegible] గా' యనెను

ప్రేమసింగాయన [illegible] చేయునది [illegible], 'సుగుణా, [illegible] నేనేమియు [illegible] కావున నేమందువు?

సుగుణ తన మొగము నొకసారి చెంగుతో తుడుచుకొని, కానున్న [illegible] యభిప్రాయము నొక్కటికటి తెలిసికొనవలెనని యిట్లు ప్రశ్నించెను

సు — ప్రాణముల నంతె [illegible] తగినకారణము లేకుండ, భర్త, భార్యను విడచుటకు [illegible] చెప్పుడా?

ప్రే — సుగుణా! నిజము చెప్పుచుంటిని. విడుదలవిషయమై న్యాయశాస్త్రము నాకేమియు దెలియదు. వట్టి యజ్ఞానుడను. పెద్దలు నన్ను యడుగుచుండ్రు. నీయిష్టము మొదట దెలిసికొనవలెనని నిన్నిప్పు డిటకు రావించితిని.

సుగుణ కొంతసేపాలోచించి 'నేనంగీకరింపనిచో నేమిజేసెదరు?

ప్రే — (అతిదీనముగ) ఏమిచేతును? విమదలవిషయమై యేవకీ లుతోడను సలహా జేతును. నీయిష్టమే లేకున్న నా ప్రశంసయే యెత్తను

సు—ఏనచో, మీజీవితసౌఖ్యము నంతయు గోల్పోవవలయునే మోకదా ? ప్రియంవదయు మిక్కిలి దుఃఖింపవలయునే ?

'అంతే' యని సూచించునట్లు ప్రేమసింగుతలనూపెను. సుగుణ యాతనికి పుష్పహారములు పరుప నాతడు సిగ్గున దలవంచుకొని యామె మాటకు జవాబీయడయ్యెను. అంత సుగుణ యాతని మనస్సు నేల నొప్పింపవలయునని

' సరిలెండు. తద్విషయమై నేనును కొంతవరకు కాలోచించు కొని సమాధాన మిచ్చెదను.' అని ' హా దైవమా యీపాడు ప్రాణి నేలబుట్టించితివి ఆహా' ఈక్షణమున మృత్యువు వాతబడితినా, నేనెంత యదృష్టవంతురాలను అని విచారించి తిరిగి ధైర్యము దెచ్చుకొని ప్రే మసింగుతోఁ స్వామీ - అగ్ని సాక్షిగ పెండ్లాడిన భార్యనుగదా నేను నన్నిట్లు విడిచిపుచ్చుటకు మానవకల్పితమైన న్యాయ శాస్త్రమునకు మాత్రము హక్కుండునా ?

ప్రేమసింగతిదీనవదనుడై కన్నులనుండి బాష్పములు రాల, సుగుణా, సుగుణా - దైవసాక్షిగ నీయందు నాకుద్వేష మావంతయు లేదు.' ముందుజూచిన నూయి, వెనుక జూచిన గోయి, యనునట్లుం టిని. నేనిదివఱకే జెప్పినట్లు నాజీవిత మీక్షణమున నీచేతులలోనే బెట్టి తిని. నీయిష్టమువచ్చినట్లు చేయుము

సు—అయ్యా నేనొక్కటి యడిగెదను. తెలపిండు. నన్నువదలి ప్రియంవదతో నెక్కువగ సుఖింతురా ? లేకున్న, తరుణమునకు వేచి యుండి 'సుగుణ నాభార్యయని చెప్పగల్గిన పరిస్థితులుగల్గిన పిదప నాతో నెక్కుడుగ సుఖింతురా ?

ప్రే—నీకట్టి ప్రశ్నవేయు టనవసరము. ప్రియుండవనే ప్రేమిం
చితినని చెప్పలేదా? సుగుణ తన మనోవేదన నాపుకొనలేక, కాలితో త్రొ
క్కిన త్రాచువలె లేచియు, కొంతవఱకు శాంతించి

'పురుష శ్రేష్ఠా! నేను మీకు ధర్మపత్నిని. దైవసాక్షిగ పెండ్లి
యాడబడిన భార్యను. నన్ను విడుచుటకు మీకావంతయు న్యాయము
లేదు. అయ్యో! ప్రియుండవనే మీవెంట నుండిన నన్ను ప్రేమింపక
పోగూడదా? నేనామె యంత యందముగ లేకున్నను, మీయర్ధాంగినే
కానా? ప్రపంచమునందు భార్యకు భర్తయే కదా గతి. అట్టి భార్యను గాని
నన్ను వదలించిన నాకు కేదిదిక్కు?

ప్రేమనేమియు [illegible] ఉంచి
సు—ఓ స్వామీ, స్త్రీలయందు దయ చూపించుట తెలిసికొనరాదు.
[illegible] వ్యర్ధమనుకొని [illegible]
ఏమందురు?

ప్రే—సరి అటులనే

సు—ఆపైని నేను నల్లగానని స్థిరపఱచుకొన్నచో?

ప్రే—(చపలముగ) ఏమిచేయుదు ఇది? మోమూరస్థలమునకే
పోవుదును. ఎవరికనేని, మన వివాహ విషయము మాయమ్మకు
తెలిసినచో నేమి కీడుమూడునో నాకే తెలియదు

సు—మఱి ప్రియుండవదగతి?

ప్రే—ఏమో? నాకేమి తెలియును? నాయమూహంకారమే కొంతకా
లమునకు వేఱుబుద్ధిపుట్టి వివాహమాడుదని యున్నది

సు—సరి. ఒకవేళ నేను విడువలె నంగీకరించితినను కొనుము.

ప్రే—అప్పుడేమున్నది? నీకు కృతజ్ఞతకు వెలుపుట. పిదప నా తల్లిదండ్రుల సంతోషమునకుగాను, నాకు గలిగియున్న ప్రేమఫలితము గాను, ప్రియంవదను బెండ్లియాడుట.

సుగుణ యిక మాఱు ప్రశ్న వేయలేదు. 'నాకొకదినము వ్యవధి నీయవలయునని కోరితినిగదా. ఈలోపున నేదో యొకటి స్థిరపఱచుకొని మీకు సమాధానము జెప్పెదను సెలవిండ'ని యామె తిరిగి కోటను బయలు దేరి వచ్చెను.

ప్రేమసింగు సుగుణవిషయమై యాలోచించినకొలదియు నామె యందనురాగము హెచ్చుచుండెను. ఆమె యందతనికి భక్తి, విశ్వాసము, నెనరు, దయ, జాలి గౌరవము, యిష్టము, మొదలగునవన్నియే యుండెను. ఇవియుగాక, ప్రేమయనుదానికి వేఱ్పాటుచ్చినదో నదియు గూడ నెన్నో కల్గియుండెను. సోదరియెడల జూపునదియు. ప్రేమయే. స్నేహితునియెడల జూపునదియు ప్రేమయే. పితృకాంత ప్రహ్లాదపర్యంతము జూపునదియు ప్రేమయే భార్యయెడల భర్త జూపునదియు, భర్త యెడల భార్య జూపునదియు ప్రేమయే. ఈ చివరజెప్పిన ప్రేమయొక్క, సుగుణయెడల ప్రేమసింగునకు మఱి యితరవిధములగు ప్రేమ యెంతేని గలదు. అన్నియు గలిసి దైవవశమున యొక్కటేలోటనునట్లు యేదైయున్న నేమిఫలితము? సుగుణను వివాహమాడుట తప్పనిసరియని యాతడు నిశ్చయించుకొనెను. తన్నామె వదలనిచో, తనగతి యధోగతి యగునని యెఱిగియుండెను. పవిత్రమునగాని. సుగుణతో గలియుట తన జీవితాంతమువఱకును జరుగనిపనియే.

'సుగుణ యేమనునో?

ఇరువదినాల్గవ ప్రకరణము.

అంత్యానుబంధము

సుగుణ క్రమముగ కోటలోనికి జొచ్చి తన గదిని సమీపించు చుండగనే, అప్పుడే నిద్రనుండి మేల్కొని యేదియో నాలోచించు చున్న కనుల యామె కంటబడెను. సుగుణ నిలువెల్ల నీరయ్యెను కాని యెట్లో ధైర్యము దెచ్చుకొని యిక భయమననేమి? నేనెవ్వరికేని యేల జంకవలెను? అని యనుకొనుచుండ గనుల యామెతో, సుగుణా ఇంత యర్ధరాత్రమున ఇకేల నిద్రపోనైతివి?' యని యడిగెను.

సు—ఏమియు లేదు. ఏదో పుస్తకము జదువుకొనుచు మేల్కొని యుంటిని.

క—ఎచ్చటినుండి వచ్చుచుంటివి?

సు—ఎచ్చటినుండియు వచ్చుటలేదు. ముందఱహాలులో గడి యారమునూచి టైము దెలిసికొనుటకై వచ్చితిని. ఏమట్లడిగెదవు?

క—ఎందుకనెదవా? అందరును నిద్రించిన పిదప నీబోటి యువతి యిటునటు తిరుగుట యనుమానాస్పదముగ నుండును. అది గౌరవమైన నడవడికాదు.

సు—నాకది తెలియక లేచితిని? ఇకనెప్పుడు నట్లులేవనులెమ్ము' అని తనగదిలోనికిపోయి గూడ వెనుకవైపు తలుపు తెఱచియుండెను. దీనికిఁ గారణమే మని యామె యూహించెను. కాని యాథూహాకన్న, తన యప్పటి పరిస్థితులను గూర్చిన తలంపులే యెక్కువగుటచే, నావిష యమై యెక్కువసేపు యోచించదయ్యెను.

సుగుణ కారాత్రి యేమియు నిద్దుఱ లేదనుటనవసరము. తెల్ల వారినపిదప ప్రేమసింగునకెట్టి సమాధానము జెప్పవలయును?' అని

సంకటపడుచుండెను. రాత్రి చాలసేపటివఱకును ఆయాలోచనలోనే యుండి యెట్టకేలకు తెలతెల వాఱుననగ గాఢనిద్ర జెందెను. ఆకారణముచే మఱునాడు చాల ప్రొద్దుపోవువఱకు లేవకుండెను. లేచినపిదప గూడ నామెమొగమంతో నిద్దురమత్తుగ నుండెను. 'ఇక నేను జేయవలసినదేది? విడువలకు నాయంగీకారము నిచ్చుటా, యూరకుండుటా? యనువిషయమై తర్కించుకొనజొచ్చి, సుగుణ దీర్ఘకాలము సందిగ్ధములో పడెను. తనయంగీకారములేకున్నను ప్రేమసింహ విడువల సంపాదింపగలడా యను సంగతి యామె యెఱుగదు. కొదువసంగతులామెకు దేటతెల్లమే. అతడు యేదేశమునకోపోయి యెవ్వరికిని గానివాడగును. తనకు గాని ఆతని తలిదండ్రులకు గాని, ప్రియంవదకు గాని, యెవ్వరికిని సహాయభూతుడు కాజాలడు. తనకేవిధముచేగాని స్వాధీనుడు అవడను సంగతి యాతని మాటలనూలమునననే తెలిసినది. మిగుమిక్కిలి ప్రియంవదనుగూడ క్షోభ పెట్టుట తటస్థించును. తల్లిదండ్రులకు దుఃఖపఱచుట తటస్థించును ఆతనిమట్టు కాతనినిగూడ నెందునుబొందని సన్న్యాసినిజేయుట తటస్థించును. అట్టి పరిస్థితులను కలుగజేయుట న్యాయమా సుగుణకు? ఒకవేళ ఆమె తనయంగీకారమునే యిచ్చినదనుకొందము. అప్పుడు? అప్పుడేమున్నది? ప్రేమసింగునకంతయు స్వేచ్ఛయే. అచిరకాలములోనే, తన తల్లిదండ్రులు కన్నులు చల్లగ, ప్రియంవదనే పెండ్లాడును సుగుణ యనాథ యగును. అనాథ యైననేమి? తానెవ్వరినతిగాఢముగ ప్రేమించెనో యతడు సుఖమై, సంతోషియై, మనుటకామె యనాథయైననేమి? ప్రేమసింగు సుఖించుటకంటెను, ప్రేమసింగు సంతోషించుటకంటెను, సుగుణకు ప్రియతరమైనదిలేదు. అందులకై యామె యనాథయైన నగుటకు శంకింపదు. అంతేల? తన జీవితమునైన యాతనిసంతృప్తికై ధారవోయుట కామె సిద్ధపడును.

ఈ విధముగా వితర్కించుకొని, ఆగి, తిరిగి యిట్లు తలపోయ మొదలిడెను సుగుణ.

'అయ్యో! నా నాథునికొఱకై నేనెట్టి యిడుమలపాలైన పడితినే? అట్టి నాథుని నా వదలుకొనుట? అందును నన్నుపేక్షించి యింకొక యువతెను పెండ్లాడుటకా వదలుట? ఏమి యన్యాయము. దైవమా, నేనేమి చేయుదును? నాకు దిక్కెవ్వరు? తండ్రీ! యేదేని యుపాయము నీవే యాలోచింపుము.' అనుచు జాలసేపటివఱకు లోలోపల దుఃఖించెను. ఎట్టకేలకు మనస్సు దృఢపఱచుకొని యొక కాగితముపై నేమో వ్రాసి యిది సమయము చిక్కినప్పుడు ప్రేమసింగు కందజేయవలెనని నిశ్చయించుకొనెను.

నాటి మధ్యాహ్నము మీరాబాయి కొడుకుతో నేదో ముచ్చటించుచు ప్రియంవదా సమేతయై యేతెంచి సుగుణకు గబురంపెను. సుగుణయు దదాజ్ఞానువర్తినియై మీరాబాయి యొద్దకు బోయెను. అప్పటి ప్రసంగము. మీరాబాయి ప్రేమసింగు నెట్లైనను శీఘ్రకాలములో వివాహము జేసికొని తన తల్లిదండ్రుల ముచ్చటను దీర్పవలసిన దని కోరుట. ప్రేమసింగు నుత్తరమేమియు నీయక మౌనముగ నుండుట, సుగుణ కనిపెట్టెను. అంతట మీరాబాయి యెవ్వరితోడనో మాట్లాడుచుండ ప్రేమసింగు సుగుణవైపు కనుసన్నజేసి, 'సుగుణా! నీజబాబు నెప్పుడిత్తువు?' అనునట్లు దెలియజెప్పెను. సుగుణయు నాటి కెల్ల నాతనికి తన జబాబు నందజేయుటకు వీలులేక యాలస్యము వలసివచ్చెను. కొంతసేపటికి ప్రియంవదయు, ప్రేమసింగును, నవారును నచ్చటినుంచి లేచి వెడలిరి. సుగుణ మీరాబాయికో కాగితములును, పుత్తరములును చదువవలసివచ్చి సాయంసమయమువరకును ఆమెను వదలుటకు వీలుకాలేదు. తదుపరి యామె

తన గదికిపోయి ప్రేమసింగు కేవిధముగ తన జవాబు నందియ్యగల్గు దునా యని యాలోచించు చుండెను.

రాత్రి గూడ నయ్యెను. నాడదేలనో గాని ప్రేమసింగునకు దెలుపిలేనట్లు స్నేహితులతోడ గొంతసేపును, తల్లితో గొంతసేపును, ప్రియంవదతో గొంతసేపును ముచ్చటించుటయ్యెను. ఇట్లు సుగుణకు దీరికలేక గొంతవరకును, ప్రేమసింగునకు దీరికలేక గొంతవరకును ఒకరినొకరు రహస్యముగ గలసికొనుట తటస్థింపలేదు.

సుగుణ యెంత త్వరితములో తన జవాబు ప్రేమసింగు కంద జేసిన నంత యెక్కువగ మనశ్శాంతి గల్గునని యెంచుచుండెను. రాత్రి 10 గంట లయ్యెను. 11 గంటలుకూడ సమీపించుచుండెను. అప్పటి కందఱును నిద్రజెందిరి. అంతలో ప్రేమసింగు గదివెలుపల నెవ్వరో తలుపు గ్రుద్దు చప్పుడు వినవచ్చెను. ఆతడు దబ్బునతీసిజూడ తపాలా వాడొక టెలిగ్రాము దీసి యాతని కందిచ్చెను. అది ప్రేమసింగున కాప్తుడైన యొక స్నేహితునొద్దనుండి వచ్చినదై యాతని నర్జంటుగా నేనో పనిమీద రావలసినదిగ వ్రాయబడెను. ప్రేమసింగు టెలిగ్రాము పుచ్చుకొనిన వెంటనే తిరిగి తలుపుమూసుకొని గదిలో పఱుండెను.

సుగుణ ప్రేమసింగు మేల్కొని గదితలుపు దీయుట యెరిగినదై యదే యదనని గ్రహించి యాతని గదవైపు మెల్లగ నడచిపోయెను. కాని, ఆమె అతని గదిని సమీపించుసరి కాతడు తంతిని బుచ్చు కొనుట, తపాలావానిని బంపివేయుట, తలుపులు మూయుట-అన్నియు జరిగెను. సుగుణ కేమి జేయుటకును దోచకపోవదయ్యెను. పిలిచినచో యెవ్వరేని విందురన్న భయము. తలుపు గ్రుద్దినచో జప్పుడగునని భీతి! పోనిమ్ము. తెల్లవారినపిదప జూడవచ్చునని యనుకొనిన, ప్రేమ సింగువారికి బోవునేమో యను సందేహము. ఇట్టి విషమావస్థలో బడి

నద్దై యేమైనను సరిగాని, క్షణముననే తన జవాబు నాతని కందజేయ వలెనని యెట్టకేలకు స్థిరపఱచుకొనెను.

సుగుణ ఒకసారి నిట్టూర్పు విడిచి, మెల్లగ దలుపుదట్టెను. తండ్రి విషయము నాలోచించుకొనుచు పరధ్యానములో నున్న ప్రేమసింగుకది వినపడలేదు. సుగుణ తిరిగి తలుపు తట్టెను. ఈసారి ఆతడది విని ఎవరు వారని యించుక బిగ్గరగ నడిగెను. సుగుణ 'నేనని మెల్లగ జవాబిచ్చెను. ప్రేమసింగు తలుపు దెఱచెను. ఆమె యతనికి దన యుత్తరమందిచ్చెను. 'సుగుణా! యింత యర్ధరాత్రముననే వచ్చితివా! యెంత పని? ఇంతవఱకును మేల్కొనియే యుంటివా?' యని యేవేవో యనబోయెను. అంత సుగుణ 'నాకై మీరేమియు విచారము వలదు. ఈ నా యుత్తరమువే మీకు మనశ్శాంతి గలుగుగాక యని భగవంతుని నేనెల్లప్పుడు ప్రార్థించుచుంటిని. ఇదియే నాకడసారి వందనము. ఇక శలవని' వెడలిపోయెను. ప్రేమసింగుగాని, సుగుణగాని తామిద్దఱు మాట్లాడుకొను సంగతి ప్రక్కగదిలో మేల్కొనియున్న కమల గనిపెట్టుచుండెనని దెలిసికొనరైరి.

సుగుణ తిరిగి తన గది వైపు బోవుట ప్రేమసింగు జూచుచునే యుండెను. ఆమె యింక నగుపడకనుపరికి తలుపు వేసుకొని లాంతరునొద్ద నామె వ్రాసిన యుత్తరము జదువుకొన నందిల్లుండెను.

'ప్రియమైన నాధునికి గడసారి వాక్యము. మీ శెలవుకు వ్యతిరేకము జెప్ప నిష్టపడక మీ విమదలకు నాయంగీకారము దెల్పుచుంటిని. మీరు నాకిప్పించెడి యుపాధి నేటినుండి యాపుజేయించ ప్రార్థించుచున్నాను. నాతో గప్పకాపుర మెవ్వరికిదునో ఆ పరమేశ్వరుడే నాకు నిత్తు నాశయము, ఈ స్త్రీకి నా జీవము కావలెగ

మేలు? బ్రతికిన నంతకాలము నా కెవ్వరు? ఇదియే నాగరకపతి వనుసారా-
రము. అచిరకాలములోనే మీకొకఖండసౌఖ్యము కల్గుగాక.

ఒకప్పటి మీయర్ధాంగి,
సుగుణ.

ప్రేమపిం గుత్తరము చదివినంతసేపు బాలగోపాల కన్నీళ్ళు వరదలు నుండే యుండెను. భావగర్భితముత్తైన యాతని బుద్ధి విహీనతచే ననాథగా బడు నాయువిద వ్రాసిన యుత్తరములోని మాటలకు గడుం గడు గుందుచు నతడు జాలసేపటివఱకును గూర్చుండి కన్నులు దెఱచు కొని యల్లపడియుండి తన జీవితమును దాని నిందించుకొనెను.

సుగుణ యీరీతినిచ్చును జవాబని నేననుకొనలేదు, ఆమె మాటలలో నేవిధమగు ద్వేషము నగుపడదు. నిజముగ పతివ్రత యగు నామె యీ గదా? కాని నేనేమి జేయుదును? [illegible] నాకు [illegible] నేనే నాయుద్దేశ [illegible] ఆమె నిల్లు వెడల [illegible] యొకల భర్తకు [illegible] నాకు [illegible]. [illegible] ప్రియురాల [illegible] సుగుణయొక్క నాకెట్టిద్వేషమును లేదుగదా? (ఆలోచించి) ఓహో! జేసినదేమి' నామూలమున గదా ఆమె యనాథయగుట. నాయుద్దేశము [illegible] నామె ద్రోహి నదే? ఇంతవరకు నా ప్రేమ [illegible] బ్రాంతులు నాయుద [illegible] బని యేమి? సుగుణా! సుగుణా! నీవెంతటి [illegible] మహాపురాలవు నేను నీచుడను, పాపాత్ముడను, ద్రోహిని, అస్వతంత్రుడను, [illegible]' యని తనలో తాను జాలసేపు దలపోసెను.

— —

ఇరువదియైదవ ప్రకరణము.

భగవదేచ్ఛ

నాటిరాత్రి సుగుణ ప్రేమసింగును వీడి తన గదిని జేరినపిదప, జాలసేపటివఱకును దీర్ఘాలోచనలో మునిగి, యట్టుపై నిద్రజెందెను. అల్పముగ నిద్రపోవుటచే తెల్లవాఱిన పిదప జాల ప్రొద్దెక్కువరకును లేవనయ్యెను. లేచినతరువాత 'అయ్యో యెంత ప్రొద్దెక్కినది? మీరా యేమనుకొనునో యని' మామూలువరుసను మొదట భయపడి యుప్పరినుండి క్రిందికి దిగియుండవలయునా? యనుకొనెను. ఇంతలో మొగము నెవ్వను స్తవలె కండ, తాపోక్తిపర్యను కమల యామె నొద్దకు వచ్చి 'సుగుణా మీ రాప్రొద్దున మీయమ్మగారు నన్ను రానవసరములేదని నీతో చెప్పమని' రనెను.

ఆమాట వినగనే, ఓహో నే నాలస్యముగ లేచితినని కోపము వచ్చినది గాబోలునని యనుకొనెను. ఐనను కారణమడిగి తెలిసికొనవలెనని 'కమలా, అమ్మగారు నేడస్వస్థతగ నుండిరనుకొందురా యేమి? యని యడిగెను అంత

క—లేదు అని జవాబిచ్చెను.

సు—ఆమె గాని సుస్థిగా నున్నారా?

క—అదియునుగాదు.

సు—మఱియెందు చేత నన్ను రానవసరములేదనిరి? కమలా నీ వంతకోపము వహించి యుంటివేల?' యని యించుక కోపముగా నామెతో నడిగెను.

కమల 'సుగుణా తరువాత మాట్లాడెదను. మాయమ్మగారే, కారణము చెప్పినను చెప్పుదురు నాకాయన యచ్చటనుండి నీవిన్నోయను,

గుణ మె . చ . . . గు నాశ్చర్యకరముగ నోచె ను. కారణమెల్లయును దెలిసికొనవలయునని యెంచి తానే వెంటనే పోయి మీరాను గలసికొనవలయునని యనుకొనుచుండ నంతలోనే కమల తిరిగివచ్చి యతిదీనముగ యామె కెదురుగ నిలుచెను.

సు — కమలా, విశేషమేమి? క్షణములోనే తిరిగివచ్చితివేల? నను రావద్దనుట కు గారణము జెప్పవా?

క — సుగుణా నీతో . నేజెప్పబోవువిషయము చాల విచారకర మైనది.

సు — (తన లో, ఓహో గోప్యము బయట పోకలిపోయెనా? (ప్రకాశ ముగ) కమలా అదేమిటి?

క — మా యన్న నీ మాటలు వినుచు . . . . నీదాక చెప్పి జూచుకొమ్మనెను

ఈమాటలు వినుచు సుగుణ . . . . ముయ్యెను. మీరాకీ మా . . . . వలసినంత చేయవలెనని . . . . . . లతో 'గమలా' కారణమేమిటో జెప్పి . . . . . . జెప్పితివే? నావలనదోషమేమి?

కమల 'సుగుణా, నీకోపము నీకేమి యగుచున్నది. నా . . మా యన్నగారికదియెంతయు . . . . మా . . దుబ, అదిగాక . . . . వలు . . . . . డాలో బచారు చేయు . . . . ము. . . . . . మా . . . . . . స్మరింపజేయుచు . . . . నీవు . . . . మా . . . . ఆకారణముచే నీవు పనిమనిషి . . . . జెప్పవా?' యనెను.

సుగుణ కొంచెముసేపటివరకు నేమియు మాట్లాడదయ్యెను. కమలమాటలయందలి యథార్థమామె యెఱుగును కాని యేమని చెప్పగలదు? తన పెండ్లి కూర్చిన రహస్యము దైవమునకును, తన పెనిమిటియును ప్రేమసింగునకును తప్ప నేరికిని దెలియదు. అదియుగాక తానావిషయ మెట్టివిషమస్థితియందును గాని బహిరంగపఱుపనని తన నాథునితో జేసిన వాగ్దానము నిలబెట్టుకొనవలసి యున్నది. సుగుణ యేమిసమాధానము జెప్పగలదు?

ఆమె నిరుత్తరాలగుటచే కమల తిరిగి యామెతో ఏమి? నేను చెప్పినదంతయు వాస్తవమేనా?

సు — వాస్తవమే.

క — దీనికి నీవేమైన సమజాయిషీ నీయగలవా?

సుగుణ యేమియు సమజాయిషీ నీయలేదు. అంతలోనొక సేవకుడువచ్చి 'అమ్మగారు' పిలచెనది. మీరాబాయి దగ్గరకురా వలసినదని జెప్పిరనెను.

తక్షణము సుగుణ సమీపమైన కమల గారి యొద్దకు బోయెను.

కమల సుగుణ మొగముజూచి నప్పుడు ఎక్కలి జాలిని దెలుపుచుండెడిది. ఆమె దుష్టురాలని కమలకు బూర్తియైననమ్మకముండెను. ఉన్నను, సుగుణచర్యల ప్రదర్శనకు గారణము నని పూర్తిగి నమ్మి తల్లితో జెప్పెను. తల్లియొక ప్రక్కన త్రాచువలె యుండిపడి, సుగుణను పనినుండి తొలగించవలసినదిగ నాజ్ఞాపించెను. ఇంతవఱకగునని దెలిసి యేయుండిన, కమల యావిషయమైతల్లితో జెప్పకయే యుండెడిది.

మీరాబాయి దగ్గరకు సుగుణవచ్చినతోడనే, మీరా, యాగది తలుపులు మూయించెను. సుగుణ ఆమె కెదురుగ నిలబడెను. తల్లియు గూతురును చెఱియొకకుర్చీపైనను గూర్చుండిరి.

సుగుణకా యువయను నుండియు మనోవేదన యెక్కువగనుండెను ప్రేమించువనకు మాఱుత్తరముగాని, నోటిమాటగాని యీయక చే నస్నేహితుని జూడరాదాయెనని తెలిసినపిదప, ఆమెవేదన మరియు హెచ్చెను. ఆపిదప మీరాబాయి తననాయకుడు రావక్కర లేదనుట తోడనే యింకను మనోవేదన యెక్కువయ్యెను ఆవెనుక తాను కారణముగ నాకుటుంబమునకు ప్రతిష్ఠవచ్చెనను నేరముపై విచారణకొఱకు మీరాబాయి రొప్పురావింపబడుటచే నింకను వేదన యెక్కువయ్యెను.

అట్లు సుగుణ తన కెదురుగ నిలబడియుండ నామె నుద్దేశించి

మీ—సుగుణా నీ మొదలనే నింతకాలమును గౌరవముజూపితి నని యెఱుగుదువా?

సు—యెఱుగుదును.

మీ—యెఱిగియుండియు నాకును, నాకుటుంబమునకును నప్రతిష్ఠ దెచ్చుంటకై నీవు జేసిన పనులు, నీ నీచచరిత్రము నీ మార్గమును, నీబుద్ధిహీనతను వెల్లడిజేయుచున్నది. నీవువట్టి ద్రోహివి పాపాత్మురాలవు తుచ్ఛురాలవు నగుదువు?

సు—ఏమియు ననను.

మీ—నీవు రాత్రి నాకొడుకుతో సంభాషించి యాతనిని నీవలలో వేసికొన ప్రయత్నించితివి. నిజమేనా?

సు—నే ప్రయత్నము నేమియు జేయలేదు.

మీ—ప్రయత్నముసంగతటుండనిమ్ము. అర్ధరాత్రమున నాతనితో నేల మాట్లాడవలసివచ్చెను?

ఆమాటలకు కమలయడ్డువచ్చి తల్లితో 'అమ్మా ఆవిషయములన్నియు నన్నయుండిననేగాని తెలియదు. ఆతడుకూడ నీవిషయములో నేరస్థుడే.'

యనెను. సుగుణను జూచి మిక్కిలిగ జాలినొందిన కమల పైవిధముగ ననగనే మీరాకెక్కడలేని యాగ్రహమువచ్చి 'ఛీ నీచురాలా? నీకే మైన జ్ఞానమున్నదా? ప్రేమసింగునా, నేజ్ఞష్టుడను చుంటివి? సుగుణ వంటి వేయి జారిణులుమోసము జేయనెంచినను ఆతడు మోసపడు వాడుగాడ' ని ఒక్కకేక వైచెను. కమల లేడిపిల్లవలె భీతిల్లి మాటు మాటాడుటకు జంకెను.

'మీరాబాయి తిరిగి సుగుణతో

' సుగుణా- నీనామమును సార్థకముజేసుకొనుటకు మాఋవ్యర్థము జేసెకొంటివి ? ఇట్టి తుచ్ఛప్రవర్తన నీయొద్దయుండునని దెలిసియే యున్నచో నాకోటలో నిన్నడుగు బెట్టనిత్తునా ? చూడుము. ఇదివరలో సెలయేటియొద్దను నాకుమారునితో నొకటి రెండుసార్లు ప్రస్తావించినట్లు నానౌకరులు జెప్పిరి, నిజమేనా ?

సు—నిజమే

మీ—నిన్నరాత్రి ఆతనితో నర్ధరాత్రమున మాట్లాడుచుండుట గమల జూచినదట నిజమేనా ?

సు—నిజమే.

మీ—దీనికి నీవేమైన సమజాయిషి నీయగలవా?

సు—ఏమియు నీయలేను.

మీ—మంచిది నీవేమియు నీయనక్కఱలేదు. నీపనిని యీక్షణమునుండి మానివేయవలసినది ఇదిగాక ఇరువది నాల్గుగంటలలో నా కోటవదలిపోవలసినది తెలిసినదా.

సు—తెలిసినది.

మీ—ఇదిగాక నీవెన్నడును నాకొడుకు వద్దనుండి యేవిధమైన నష్టపరిహారమును గోరనని ప్రమాణికము జేయవలసినది.

ఈకోరికకు గారణము, ముందు ముందు సుగుణ ప్రేమసింగు నేవిధమైన ధనమునేని గోరునని మీరాబాయికిగలిగిన భయమే. దానికి సమాధానముగ సుగుణ అల్లెన్నడును ప్రేమసింగు నేవిధమైన సహాయ హారమును గోరనని ప్రమాణముజేసెను

మీ—సరి ఇకబొమ్ము. నీకువిధించిన శిక్ష బహు స్వల్పము. దీనికి గారణము కమలయే కమలకేలనో గాని నీయందభిమానము మెండు ఆమె ప్రోద్బలముచే నీయందు జాలికలిగి యీమాత్రముతో విడిచితిని. సుగుణా మరియొక సంగతి అదియు నీక్షేమమునకే జెప్పుచుంటిని ఇంతలోనే నిన్ను పని నుండి తొలగించుటలోనేదో విశేషముండునని ప్రతివారును సందేహింతురు గాన్ని సందేహ మెవ్వరికిని గలుగకుండ నొక్కసంగతిని కోటలో వెల్లడిచేయుచుంటిని. నీవాకేవో పనిమీద నున్న దానవువున్న ట్లీక్షణమునసే నిన్నునుబవే నీవు పోవుచుంటి వని తెలియజేతును అది నీకిష్టమేనా ?

సు—అంతకన్నను గావలసినదేమున్నది. నీకు నేను విధముల గృతజ్ఞురాలను.

మీరాబాయి యావెంటనే సుగుణకు సెలవిచ్చెను. ఆమెను స్టేషనుకు సాగనంపుటకు నొకరిద్దరు పరిచారికల నియమించి సుగుణ వెంటనే యామె గదికి బంపించెను. సుగుణము, సుఖమునొంది తమనస్కయై తన వొడలు తాను దెలియ సాగిన శక్తి హీనతతో మెల్లమెల్లగ తన గదిలోనికి బోయి యించుకసేపటి వఱకు గివలక బరుండెను.

సుగుణ తాను మగనికి జేసిన వాగ్దానమును గోసిపుచ్చుటే మేలనుకొనినదో గోటలోని బ్రతివ్యక్తికిని, తననిజచరిత్ర జెప్పి, భయాశ్చర్యములలో ముంచి యుండెడిది. కాని తనకెట్టి యాపత్తురానై యున్నను, మగనికిచ్చిన మాటను జవదాటుట కామె యంగీకరింపక,

యెట్టినీచత్వమైనను ఎట్టి నిరాపనిందమైనను, యెట్టి యవమానమైనను భరించుటయే ధర్మమని యెంచి, వాటి నన్నిటిని భగవదేచ్ఛ యనునట్లు భరించెను.



ఇరువదియాఱవ ప్రకరణము

మనోనిశ్చయము



‘కమలా, కమలా! ఇదేమి! సుగుణ తనయూరికి బోవుచున్న దిలాగా? ఆమె [illegible]కేమైన జబ్బుగానుండెనా యేమి?’ అని ప్రియంవద కమలను పిలిచి యడిగెను

క—అంతే యనుకొందును ఆమె స్వగ్రామమునుంచి యేదో యుత్తరము వచ్చినది. సుగుణ యిప్పుడే ప్రయాణమునకు సిద్ధముగు చున్నది.

ప్రి—అలాగా! అయ్యో! పాపము సుగుణ బోవుట నాకెంతయో జాలిగ నున్నది. ఎంతో స్నేహితురాలుసుమా, కమలా.

అని కమలతోగూడ సుగుణను జూచుటకామె గదియొద్దకు ప్రయాణము చేసెను.

అప్పటికి సుగుణ తన వస్తువులను పెట్టెను సవరించుకొని ప్రయాణాయత్తయై యుండెను. ప్రియంవదవచ్చుట జూచి సుగుణ మొగము క్రిం[illegible] వంచుకొనెను. అంత ప్రియంవద యామె నుద్దేశించి

‘సుగుణా! నీవింత శీఘ్రకాలములో మమ్మందరిని విడిచి పోదువని యనుకొనలేదుసుమా.

సు — నిజమే. ... ...టియొద్దనుండి నన్ను వెంటనే రావలసి నదిగ నుత్తరము వచ్చినది.

ప్రి — ఔనౌను. తెలిసినది కాని సుగుణా నన్ను మఱచిపోకు సుమా ? నావలని సహాయ మేదిగావలసినను నాకు దప్పక వ్రాయుచో రెదను.

సు నీకెంతయు కృతజ్ఞురాలను' అని ప్రియంవద యౌదార్య మున కెంతయు సంతసించెను. అచిరకాలములోనే తన స్థానము నలంక రించి ప్రేమసింగుకు భార్యకాబోవు ప్రియంవద సాహాయ్యము తనకే విధముగను నవసరము లేదని గూడ తలంచెను.

ప్రియంవద మనఃపూర్వకముగు తనవీడుకోలునిచ్చి సుగుణ నొకసారి కౌగిలించుకొని, తిరిగి తన గదికేగెను.

అంత సుగు , కమల నుద్దేశించి కమలా నాకెక తెలవియ్యు కాని ఒక్క కోర్కె యున్నది. అది నీవలనగాని జరుగదు.

క . . దేని ?

సు — మీ యమ్మగారి నొక సారి కలిసికొనవలెనని యున్నది

క — సుగుణా. ఆమె యొప్పుకోదని భయమగుచున్నది.

సు — అట్లనకుము ఏలాగైన నొక్కసారి మామె దర్శనముజేసి యొకమాట జెప్పవలసియున్నది.

క — ఆమాట ఆమెతోనే జెప్పవలెనా?

సు — ఔను.

కమల భయపడుచునే సరే రమ్ము అని సుగుణను తల్లియొద్దకు దీసుకొని పోయెను.

మీరాబాయి సుగుణను జూచి యావెంటనే కమలతో గమలా, ఈమెనేలదెచ్చితి విచ్చటకు? ఇంకను పోవనేలేదా ? యనెను. అంత సుగుణ మీరాబాయి నుద్దేశించి ' మీతో నాకడసారి మాటనొకటి జెప్పదలచి వచ్చితిని.

మీ — సరే జెప్పుము.

సు—నన్నుగురించి మీరు మిక్కిలి యన్యాయముగ నపోహ పడిరి. సరి దాని ఫలితము నేనే యనుభవింతునుగాన నందువిషయమై మియు జెప్పనవసరములేదు. కాని ప్రేమసింగునుగూర్చి యీమొక్క మాటను జెప్పుచున్నాను. ప్రేమసింగువంటి ధార్మికుడు ప్రపంచములో నెవ్వరునులేరు. అతడేవిధముగను నేరస్థుడుగాడు, నన్నెప్పుడును అతడు ప్రేమించలేదు. ముందెప్పుడును ప్రేమించడు.

మీ—ఆమాట నీవు జెప్పనక్కఱలేదు. నాకీవఱకే దెలుసును.

సు—ఐన మరియు మంచిది.

మీ—సుగుణా నీవు చెప్పిన మాటలను బట్టి అతనిని నీవే వ్యామోహపఱచితివని స్పష్టమగుచున్నది. ఇప్పటికైన నాకన్ను తెరచి నందుకు నీకెంతయో కృతజ్ఞురాలను. సరి యిక బొమ్ము.

సుగుణ యిక నచ్చట నొక్క నిమిషమైన నిలువరాదని తలంచి నిలబ ...క్రమముగ గోటను దాటి వీధిలోనికి బోయెను. ఆమె బావినెక్క నై యుండ కమల యతి యాతురతతో బరుగిడివచ్చి 'సుగుణా సుగు ణా-నాతప్పును నీవు మన్నించి నన్ను క్షమింప బ్రార్థించుచుంటిని. ఇంత వఱకును జరుగునని యెరిగితినేని మాయమ్మతో నీసంగతి జెప్పకుందు దాననుసుమా. నిన్ను విడుచుటకు నాకు గలిగెడి దుఃఖము భరింప రానిదై యున్నది. నమ్ముము నామాట యని యామె రెండుచేతులను బట్టుకొని యతిదీనముగ బ్రతిమాలుకొన జొచ్చెను.

సుగుణ యశ్రువులు రాల్చుచు కమలా! నాకన్నను నీవు క కావు. నీయందు నాకెట్టిద్వేషమును లేదు. నిన్ను మన్నించుటనవసర నేరమంతయు నాదే.

క—దైవసాక్షిగ జెప్పుచుంటిని. సుగుణా నీవు వట్టి అపాయ కవని నాకు దృఢవిశ్వాసమున్నది. నీ ప్రవర్తన మొదట యను మానము

గల్గించుటచే నాతల్లికి దెలియపఱచితినిగాని లేకున్ననట్లు జేసియుండను సుమా.

సు—మంచిది. నాకు శెలవిమ్ము. వేగిరపడి నీవు కూడ తల్లిగారి నొద్దకు బొమ్ము. లేకున్న మాటవచ్చును.

సుగుణ వెంటనే బండినెక్కెను. ఇరువురు సేవకు లామెకూడ స్టేషనుకు బోయిరి. ఆమె యెక్కడకు టిక్కెట్టుగొనమన్న నక్కడకు గొని యామెకిచ్చి రైలునెక్కించి మరియు రావలసినదిగ వారాజ్ఞాపింపబడి మీరాబాయిచే బంపబడిరి.

సుగుణ యిప్పుడెచ్చటకు బోవును? తల్లికిగాని, తండ్రికిగాని, మేనమామకుగాని దెలియకుండగ స్వతంత్రము చెండ్లిజేసుకొని, మగనిచే విడువబడి యిప్పుడేమొగము బెట్టుకొని వారియొద్దకు బోగలదు. పుట్టినింటికిగాని మేనమామయొద్దకుగాని బోవుట నక్కర్లేని యాలోచన.

మరియింకెక్కడకు బోవుట ?

చాల సేపటివరకు సుగుణ కేదారియు గోచరింపలేదు. ఎట్టకేలకు మనస్సు స్థిరపరచుకొని మహేంద్రపురమునకు టిక్కెట్టును దీసికొనెను. అచ్చటనే యొకట ప్రేమసింగు నామె గలసికొనినది. దానికి సమీపమున నున్న కృష్ణధార కే ఆతడామెను తీసుకొనిపోయినది. కృష్ణధార పుట్టిన కొండలలోనే నాటి నాయుంత్రమామె యాతనిలో గలసి యా ప్రకృతి సౌందర్యము దిలకించినది. అచ్చటి పూలుజెట్ల పూవుల నే ఆతడామెకు గోసి యిచ్చినది ప్రేమసింగు నెడబాసినను ఆతనిగూర్చి జ్ఞప్తికిదెచ్చు నవ్వేటికి బోయిన గొంత మనోవేదన తగ్గునని యామె యాశ. ఉదయపురము స్టేషనులో రైలెక్కి మహేంద్రపురములో దిగువరకు నామె యీ ప్రపంచములో లేకుండెను. నాథవిషాదవహ్నిచే దహింపబడు నామె, పకృతి సారు లాస్మహోన్నత్యపాయమును గూర్చి విమర్శించుకొనజొచ్చెను. భర్తలేని భార్యయొంతవరకు జీవించుట ధర్మ

మని యాలోచించి అంకును తాను నాథునిచే నిర్హేతుకముగ విడువబడుటచే దప్పక నేవిధమునను యసువులు బాయుటయుత్తమమని స్థిరపరచుకొనెను. ఒక్కసారి కృష్ణధారకు బోయి తనజీవితేశ్వరుని దలంపునకు దెచ్చి నాకొంక యాధార, యాదనము_మున్నగునవి జూచి తన యశ్రుధారలచే వాటిని దడిపి, హెచ్చించి, పోషించి- ఆపిదప- యాపిదప-ఆపిదప శాశ్వత సౌఖ్యదాయకమగు భగవత్సన్నిధానము జేరెదను గాక యని నిశ్చయించుకొనెను.

ఇరువదియేడవ ప్రకరణము.

సత్యస్ఫురణ.

ప్రేమసింగు సుగుణయుత్తరముజూచిననాటి తెల్లవారుజాముననే ఉదయపురమువిడిచి తన స్నేహితునియూరికి బోయెను. ఆతని ప్రయాణమంతయు సుగుణను గూర్చిన తలంపులతోనే గడచిపోయెను. ఏస్త్రీగాని, సుగుణయట్టి గాఢమగు ప్రేమ నొక పురుషునికె జూపియుండదని దృఢముగ నమ్మియుండెను. తాను పురమును వదలినప్పుడామెతో జెప్పనైన జెప్పలేదే యని విచారింపజొచ్చెను

స్నేహితునియూరికి బోయిననాడే యక్కడ పనిపూర్తియై యాతనితో మాట్లాడవలసియున్న సంగతులు ముగించినపిమ్మట ప్రేమసింగు మఱునాడే బయలుదేరి యుదయపురమునకు వచ్చెను.

కోటవదలినదిమొదలు తిరిగి గోటకు వచ్చువరకును సుగుణగతి యేమగుననియే యాతని తలంపు. కోటలో నడుగిడినక్షణమందే ప్రియంవద యాతనికి స్వాగతమిచ్చెను. ఆక్షణమువరకును ప్రియంవ

దనుగూర్చిన తలంపేల గలుగకుండెనని అతనిమనస్సునందతనే యాశ్చర్యము నొందజొచ్చెను.

ప్రి— ప్రేమసింగూ, నీవీదినమునకే తిరిగివస్తునని మేమనుకొన లేదుసుమా?

ప్రే—అలాగా. ఐనచో తిరిగిపోయి, రేపువత్తునా యే 'మని నవ్వులాటలుగ నామెతో ననెను.

వారిద్దఱును ఆ కొనిస్నేహితునిగూర్చియు, వెళ్ళిన పనినిగూర్చియు జాలసేపు ముచ్చటించుకొనిరి. ఆ ప్రస్తావనలో గాని, పిదపగాని, సుగుణ తన యూరికి బోయెననుసంగతి ప్రేమసింగునకు చెప్పనేలేదయ్యె. ఆమె సుగుణనుగూర్చిన ప్రసంశ మెత్తకుండినప్పుడు తానేల యెత్తవలెనని ప్రేమసింగూరకుండెను.

మఱికొంతసేపటికి నిర్మలవచ్చి 'అన్నయ్యా, యెప్పుడు వచ్చితి వని' ప్రక్కకు వచ్చెను. ప్రేమసింగాతని ముద్దిడి, 'కమలా అమ్మయె క్కడ నున్నారు?' అని అడిగి తల్లినిజూచుటకు ప్రయత్నించుచుండెను. ఇంతలో నొకసేవకుడు ప్రవేశించి 'బాబూ అమ్మగారి పిలచెదరని' పోయెను.

ప్రేమసింగు ఏదేలనోగాని సుగుణనుగూర్చిన సంగతియేమియు దెలియక జాల నాతురతగా నుండెను. తల్లికి, ప్రేమసింగునకుగాని, కమలగాని ఆమెనుగూర్చి ప్రసంగించలేదు అతడు సుగుణ గదివైపై పోకసాగి బోయెను. గది యూపల గొళ్ళము వైచి యుండెను. ఒకవేళ తల్లిదగ్గరకు బోయెనేమో యని సంశయించెను. తినబోవుచు దుమతేల యని యతడు వెంటనే తల్లియొద్దకుబోయెను. అక్కడను సుగుణ గానరాదయ్యె. తారా అతనిజూడగనే, మొగమదోకలాగున బెట్టుకొని యాక్రందరీతి కఠినతతో బలుకరించెను.

మీరా—నాయనా నీవు వెళ్ళినపని యైనదా?

ప్రే—ఆ. అయినది.

మీరా—ఎంతసేపయి వచ్చితివి?

ప్రే—ఒక అరగంట అయినది. అమ్మా మనస్సు స్థిమితముగా లేనట్లగుపించుచున్నారేమీ?

మీరా—అదంతయు నిన్ను గూర్చియే. ప్రేమసింగూ, నాకన్నను నీకు బాంధవ్యులెవ్వరును లేరని యెఱుగుదువుకదా?

ప్రే—అదేమి అట్లనుచుంటిరి? యెన్నడైన, దానికి వ్యతిరేకము గాదలచితినా?

మీరా—లేదు. ఐనను నామనోవిశ్చయముకై యట్లంటిని. ఒక్క సంగతినడుగదలచితిని కోపగింపవుకద.

ప్రేమసింగామాట వినుసరికి భయసంభ్రముల నొందుచు, 'అమ్మా కోపగించుటకేమున్నది? అదెట్టివిషయము?

మీరా—నాకు పాఠికురాలగు సుగుణతో నీకెట్టి పరిచయము గలదు?

ప్రేమసింగు నిర్ఘాంతపోయెను. ఆమెతో దనకుగల బరిచయము ను గూర్చి మీరాకెట్లు తెలిసెను? తత్క్షణ మాతడు మీరావైపు సూక్ష్మదృష్టులు బరపి 'అమ్మా మీమాటలు నాకర్థమగుటలేదు. నాకుసరిగ తెలియపఱుప గోరెదను.

మీరా—సరిగ దెలుపుటకేమున్నది. సుగుణకును నీకును గలపరిచయమెట్టిది?

ప్రే—ఆవిషయము మీకేల గావలసి వచ్చెను?

మీరా—నీతల్లిని గావున నాకన్న నీకాప్తు లెవ్వరును లేరుగనుక.

ప్రేమసింగు యుకతగిన సమాధాన మీయనిచో తల్లికిగోపము వచ్చునని యనుకొనెను. ఐనను తిరిగి తల్లినిజూచి 'అమ్మా, ఆమెకును నాకును అసలు పరిచయమే యుండెనని మీకేలదోచవలెను.?

మీ—తోఁచుటేగాదు. కన్నులార మిమ్ములనిద్దఱను. సంభాషించుచుండ, జూచి, విన్నవారు జెప్పిరి.

ప్రేమసింగు కన్నులు నిప్పులవలె పొడసూపెను.

ప్రే— ఆ జెప్పినవారెవరు?

మీ—నీచెల్లెలు కమలయే.

ప్రే—ఏమని చెప్పినది?

మీ—నీవు మొన్న రాత్రి సుమారు పదకొండుగంటలకు సుగుణతో మాట్లాడితివనియు, ఆమె నీ కేదియోచీటిని నిచ్చినదనియు జెప్పినది. నిజమేనా?

ప్రేమసింగయిదు నిమిషములవరకును జవాబీయలేదు. పిదప 'అమ్మా అందు దప్పేమియు లేదే. ఆమెను నేనొకవిషయమై యడిగితిని. దానినిగూర్చి ఆమె చీటినొకటి వ్రాసి నాకందిచ్చినది. నేచెప్పునది యదార్థము.

మీ—సరి 'ఆ యొక సారియేగాక, నెలయేఁటి మొదలున నిదివఱలో నొకటి రెండుసారులు నీవును సుగుణయు మాట్లాడుకొనిన సంగతి మనసేవకు లొకరిద్దరు తెలుగుదురట. ఆసమయమున, సుగుణగదిలో నామెలేకుండెను నిజమేనా?

ప్రేమసింగున కేమియుసమాధాన మిచ్చుటకును దోచకుండెను.

ప్రే—'సరి! సుగుణ యిప్పు డెచ్చటనున్నది?

మీ—ఏమో యెచ్చటనున్నదో నాకు దెలియదు నీవు వూరికి బోయిన మరునాడే, ఆమెతో నీవిషయమై యడిగితిని ఏమియు సమాధాన మీయలేదు ఆమె దుర్నడతకు నేనెంతయేని కోపించి, పనిమాన్పించి యిరువది నాల్గుగంటలలో కోటనుండి బంపివైచితిని.

ప్రేమసింగు నాశ్చర్యదుఃఖములకు మేరలేదు. కన్నులనుండి ఒకటి రెండు చుక్కలు రాలినను ఆతడవి గప్పిపుచ్చుకొనెను. తిరిగి దల్లి వైపు మొగమిడి,

'ఏనచో నిప్పుడామె యెచ్చటకుబోయినదో తెలియదన్న మాట?

మీ—ఒకవేళ బుట్టినింటికి బోవునేమో?

ప్రే—పోవునప్పుడేమైన నామె జెప్పెనా?

మీ—మొదట నామె యేమియు జెప్పలేదు. ఇక బండిలో నెక్కబోవనగా, 'అమ్మా నేను బోవుచుంటిని. నావిషయమై మీరు నిష్కారణముగ దురూహపడితిరి. పోనిందు దానికేమిగాని, ప్రేమసింగు విషయ మావంతయు ననుమానపడకుడు. అతడు నన్నిదివరలో ప్రేమించలేదు. ఇక ముందును ప్రేమించడు."

ప్రే—మీరేమైన నామెను దూలనాడిరా?

మీ—దూలనాడకుందునా, మాకుటుంబమున కంతకు నప్రతిష్ఠ దెచ్చిన దుష్టబుద్ధిని. వెంటనే నాకోటను వీడిపొమ్మని నిందించితిని.

ప్రే—దానికేమియు సమాధాన మీయలేదు?

మీ—లేదు.

ప్రేమసింగొకపక్క, దుఃఖావేదనచే క్రిందనె చదికిలబడెను. అంత మీరాబాయి కుర్చీ నొకదానిని దెచ్చి యాతని ప్రక్కవైచెను. కాని దాని నాతడు గొనకయే గాఢాలోచనలో మునిగెను. తనవంటి నీచుడు, ద్రోహి, యీ ప్రపంచములో లేడని దూషించుకొనెను. తనంత భీరుతోనేగాని వేరెవ్వరు గారని నిశ్చయించుకొనెను. ఏవనితనుగాని తనంత యుసురుబెట్టిన తుచ్ఛుడుండియుండడని వాపోయెను.

మీరాబాయి కాతని జూడజూడ ననుమానము హెచ్చెను. అంతగా నతడేలవా పోనవలెనో దెలియకుండెను. నిజముగ తనబాసిని యగు సుగుణను ప్రేమించెనాయని సందియపడజొచ్చెను.

కొంతసేపటికి ప్రేమసింగు తిరిగి తల్లినిజూచి, అమ్మా. సుగుణ యికనేమియు జెప్పలేదా. తాను నిర్దోషినని ఋజువు పరచుకొనుటకైన బ్రయత్నించదయ్యెనా ?

మీరా—ఏమియునట్టి బ్రయత్నము జేయలేదు.

'ప్రేమసింగువంటి ధార్మికుడు మెవ్వరును లేరనియే నొక్క వక్కాణించినది. అదిదక్క వేరుమాట బలుకలేదు.

ప్రేమసింగిక దల్లితో నే విషయము జర్చింపలేదు. అమ్మా నాన్నగారికొక్కసారి యిక్కడకు రప్పించెదరా యని మాత్రమడిగెను. నాగ నామేనమరదియైన సుగుణకు మీరాబాయియే భర్తను గుదిర్చి పంపెను. జయ సింగును గొలచి పంపులోనే పంపి మొక్క కొన్నిదినము లాగినను ఆ నాటనే ప్రేమసింగు లేచి తన తల్లి కాళ్ళపై బడి యిట్లు చెప్పసాగెను.

'అమ్మా, మీకును నాకు నింతవరకే విషయమునందుగాని వాదనరాలేదు. మీకెప్పుడును విధేయుడనైయే, యుంటిని చిన్నాళ్ళ వఱకును నేను మీకిష్టమును దాచియుంచిన నా నేరమును జెప్పవలదివిని నన్ను క్షమింతునని శరణేయుడబెను.

మీరాబాయి యాశ్చర్యముతో చూచుచుండెను. జయసింగు కొడుకును లేవనెత్తి 'నాయనా; నీ చేదేం నేరమును జేసినవన్న నేను నమ్మను. కాని నీయంతట నీవే జెప్పుచుంటివిగాన వినగోరెద నదెట్టిదో జెప్పుము.

ప్రే — చిన్నాళ్ళనుండియు మమ్మగారికి పాదకురాలిగనుండి, నిన్న నే మన కోటనుండి గెంటింపబడిన యామె నిన్నది సుగుణ-నాభార్య. ఆమె

నేడేండ్లక్రితమే పెండ్లాడితిని. ఇంతవరకును మీయుందలి భయముచే చెప్పక దాచితిని.

మీరా, ఆమాటవినగనే కొయ్యవలె తన కుర్చీపై జాఱబడి, దయ్యముపట్టినదానివలె జూచుచుండెను. జయసింగు, ఆశ్చర్యమును, ఖేదమును బొందెను.

"అట్టి తెలివితక్కువపని నేలజేసితివోయి?" యని యొకటిరెండు సారులు జయసింగు విసుగుతో ననెను.

ప్రేమసింగు జరిగినదంతయు బూసగ్రుచ్చినట్లు జెప్పి, సుగుణ రెండురాత్రులక్రితము వ్రాసియిచ్చినయుత్తరముగూడ తలిదండ్రులకు జూపెను. అదిజూచి మీరా చాలసంతసించి, 'నాయనా, జరిగిన తెలివి తక్కువతనమేదో జరిగినదే యున్నది. ఇకనైన నీయుత్తరము బలముపై నామెకు విడాకులిచ్చివేయుము.' అనెను. జయసింగుమాత్ర మట్లనక 'ప్రేమసింగూ, వివాహమనునది తేలికవిషయము గాదు. నీవేమిచేయదల చుకొన్నను, ఆలోచించి జేయుము. సుగుణను వదలివేయుటగాని, వద లకుండుటగాని, బహు న్యాయబుద్ధితో, పెద్దవారు ఆలోచించి జేయవలయునేగాని, దుడుకుతనము జూపకుము. ఈవిషయమై నేను ట్టిసలహాయునీయజాలను. నీవుచేసిన తెలివితక్కువతనమునకు మాత్ర ము విచారించుచుంటిని. మీయమ్మ దుఃఖమునకు మేరయేలేదు."

మీరా చాలసేపటివరకును కొడుకు నెట్లయిన సుగుణనువదలి వేయుమని బలవంతపెట్టెను. కాని ప్రేమసింగు ఆమె ననేకవిధముల బ్రతి మాలుకొని 'అమ్మా, నన్ను క్షమింపుము. మొదట నేను సుగుణపై నెంత ప్రేమసూన్యుడనై యుంటినో యిప్పుడామెనంతగాఢముగ బ్రే మింపనేర్చితిని. ఆమెవంటియువతీలలామను జేపట్టుటకు నేను నిజముగ నదృష్టవంతుడను. అట్టిదానిని నన్నామెను వీడమనుట యధర్మము. ఏవిధముచేత నైన సాధించి ఆమెను నచ్చించి నీయొద్దకు దెచ్చెదను

మీ—'ప్రేమకింగా, నీపై నేనెట్టియాశలు పెట్టుకొంటినోయీ అవన్నియు నిరాశలయ్యెనే?
నీపేరు ప్రతిష్టలకు భంగము వచ్చునని భయపడితివా, నన్ను వేలు కోటికి బొమ్మనుము. నేనుపోయెదను తల్లీ నాకనుజ్ఞ సిమ్ము.

మీ— ఆహా తల్లిదండ్రులను ద్రోహముజేసి యెంతకీడు దెచ్చితివిరా నాయనా!

ప్రే— అమ్మా, ఇదంతయు నా తెలివితక్కువతనమే యనుము. నన్ను మన్నింపుము. అని యెన్నోసారులామెను బ్రతిమాలుకొనెను. మీరా, కోపమును పట్టజాలకను, కొమారునిదూషించుట కిష్టములేకను యిక నచ్చట నిలువక తన పడకగదిలోనికిపోయి, యించుక బిగ్గరగ గూడ నేడ్వసాగెను [illegible] యోదార్చ జూచెను గాని, ఆమె కోపమును, దుఃఖము నానాటియు శాంతింపజేయ లేకపోయెను. 'అయ్యో! అయ్యో! ఎట్టిసంశయము! ఎట్టిసంప్రదాయము! ఎట్టిగౌరవము! కొడుకా, వాటినన్నిటిని మంటగల్పితివే! నిన్ను జూచి నేనెంత గర్వించితినో! అంతనగుబాటు గావించితివిగా నా బ్రతుకు! ఇకన మా, ప్రపంచమును నేనేమొగముతో నెల్లు జూడగలను? ఆపాడుపీను గెల్లు దాపురించినదిరా నాకు! ఏమి! నాకామె కోడలా? హరహరా! యేయువరాజ్ఞయో నాకు కోడలగుటకు బదులు, నిరుపేద ఆకెయు నా సేవకురాలా, నాకు కోడలగుట!' యని మీరా పెద్దయుం బ్రొద్దు వగచెను.

ఇరువదియేనిమిదవ ప్రకరణము

సహనము.

'ప్రేమసింగు తల్లిగదినివిడిచి వెంటనే ప్రియంవదను జూడ బోయెను. ప్రియంవదయు నాతడును తత్క్షణమా తోటలోనికిబోయిరి. అచ్చటి శాలిదిమ్మపై ప్రేమసింగుకూర్చుండ, ప్రియంవదయాతనికి గొంతదూరములో కూర్చుండెను.

క్రమముగ నాతడామెతో తనకథనంతయు జెప్పి యామెను క్షమింపమని కోరెను.ఆతనివదనమునందు దుఃఖమును, పశ్చాత్తాపమును ప్రియంవద పూర్తిగ దెలిసికొనెను. ఆతనిచరిత్ర వినుచున్నంతసేపు నామెయేమియు ననదయ్యెను. పిదప నతనివైపు జూచి 'ప్రేమసింగా, ఇప్పుడు నీవీసంగతి జెప్పుటకు బూర్వమునుండియు నీవిషయమై నాక నుమానముగనేయుండెను. నేను నిన్నింతగాఢముగ ప్రేమింప, నీవుగనుక నట్లు చేయనట్లయిన నీవాపలేదుగాని, యికేపురుషుడైనయెనచో నన్నీవలకే వివాహమాడియుండనునుసునూ.

ప్రే—ప్రియంవదా, ఆసంగతినిజమే. నేనేమిచేతును? అంతయు నాదేతప్పు.

ప్రి—తప్పుకోటకుగాదు. ఆమాటట్లుండనిమ్ము. నీవు నిజము జెప్పుట కంత భయపడుటేల? మొదటనే, నీవామెను వివాహమాడి నట్లు తెలిపినచో, నీవిషయమై యింత ప్రేమతో బ్రాకులాడుదునా? నిన్ను బ్రాకులాడనీయుదునా?

ప్రే—ఏమిజేసియుందువు?

ప్రి—'ప్రేమసింగూ, ఒకయువతి నీవఱకే పెండ్లియాడినచో నిక మన మొకతెకొకరొకము ప్రాకులాడుట వ్యర్థమని నీతో స్పష్టముగ జెప్పి నీకై నిరాశజెంది నాయూరు నేను బోయియుంటిని.

ప్రే—ప్రియంవదా. నామూలమున నీకెంతయేని ద్రోహము జరిగెనదనుకొందును?

ప్రి—నిజము జెప్పవలసినచో నట్లే కాని అందుకై నీపై నేక్రోధమును నాకులేదు. ఇప్పటికైన ధర్మమార్గమునుబోవ నుద్దేశించితి వంతియేచాలును.

ప్రే—నేను బోవనున్న మార్గము మంచిదేయందువా?

ప్రి—యింకనుసందేహమా? అహా! సుగుణబుద్ధి నేమనివొగడ గలను? ఎంతగుట్టు, ఎంతసాహసము, యెంతియోర్పు, నిజముగ నామె సుగుణయే. ప్రేమసింగూ, సుగుణ నాకు గన్నను గట్టినట్లున్నదిసుమా. అయ్యో, నీకై యెట్లుబ్రాకులాడినది!

ప్రే—ప్రియంవదా, నేనామెనెంతో యుసురుబెట్టితినిసుమా?

ప్రి—నిశ్చయముగ నట్లే. అట్టి స్త్రీరత్నము నెందునుగానము. పాపమామె యెక్కడనున్నదియో?

ప్రే—ఎక్కడనున్నను నామెను గలసికొని తప్పు మన్నింపుమని ప్రార్థింతును. మొదట నన్ను క్షమింపవ?

ప్రి—ప్రేమసింగూ నిన్నుక్షమించుటవలన కేందుకులెమ్ము' అని తలవంచుకొనెను

ప్రే—అట్లనకుము. నీతో నానిజస్థితిసదాచి, యిన్నాళ్ళవరకు నాకై నిన్ను వ్యర్థమగు నాశలో బెట్టినందుకు.

ప్రి—నీవు నిజముగ నన్ను మోసగించినట్లే యైనది. ప్రేమసింగూ అట్లంటినని గినియవుకద. మొదటనే నీవు నిజమును జెప్పినచో నింతవఱకు జరుగకపోను.

ప్రే—ప్రియంవదా- సుగుణను వివాహము జేసుకొనుటలో నేనెంతవరకు తెలివితక్కువగ బ్రవర్తించితినంటువు ?

ప్రి —అడిగితివిగాన జెప్పుచుంటిని. వయస్సులోనున్న యువతెను వయస్సులో నున్న యువకుడు బలుకరించనేరాదు.

ప్రేమ—నిజమే నేనట్టి తప్పునుజేసితిని.

ప్రి—అటుపై, నామెను సంతోషపెట్టుటకై యొంటరిగ గృష్ణ ధారకు దీసుకొనిబోవుట రెండవతప్పు.

ప్రే—నిజమే అదియు నాదప్పే

ప్రే—అటుపిదప- యిట్లనుచుంటినని గోపగింపవుకద-ప్రేమసింగూ ముందాలోచనలేక దుడుంగుమని, యొకయువతెను బెండ్లాడుట మిక్కిలి సాహసమైన కార్యము. అన్నిటికంటెను నింద్యమైనది... ..అనబోవ

ప్రే—ప్రియంవదా-చెప్పుము. చెప్పుము. నాకేమియు గష్టము గలుగదు. నాచేసినతప్పులు తెలిసికొనుట నాకే శ్రేయస్కరముగదా.

ప్రి—యింతవరకును నీపెండ్లివిషయము గప్పివుచ్చుట.

ప్రే మసింగు వాల్చిన తలజాలసేపటివరకు వాల్చియే యుంచెను. ఇరువురును నిశ్శబ్దముగ నుండిరి. అంత

ప్రి—ప్రేమసింగూ జరిగినదేదో జరిగినది. యిప్పటికైనను మంచి బుద్ధిగలిగి నిభార్యను జేకొనుట కుత్సహించుచుంటివి. అదియే పరమసంతోషము. కాలయాపనవలదు, నీవును నేనును యీనిముసము నుండి, చనవుగనుండుట సమంజసముగాదు. నాకిక శలవిమ్ము. ఇదేనా నమస్కారము. అని దిగ్గునలేచిపోయెను.

ప్రేమసింగామె నమస్కారమందుకొనెనో లేదో ఆతనికే దెలియదు. [illegible] పశ్చాత్తాప మగ్న హృదయుడై చాల సేపటివఱకు నాటో [illegible] గాలక్షేపము జేసెను.

ప్రేమసింగాపిదప తన గదికిబోయెను. నాడెట్లో కాలము గడిపి మరునాడు పెందలకడలేచి భార్యాన్వేషణార్థై బయలుదేరెను.

మొదట అతని కేచోటికి బోవుటకును దోచకుండెను. ' ఒకవేళ పుట్టింటికి బోవునేమో సుగుణ, అని యనుకొని ప్రధమమున నతడు గాంఢ్వాకు ప్రయాణమయ్యెను. అచ్చట నామె యుండకపోయినను, ఆమెను గూర్చిన వృత్తాంతము, కుముదా విశ్వనాధులకు దెలియకుండు నాయని యాతడాసించెను. ' చివరకు సుగుణయే గానకుండిన, దైవ మాయిక నేనెవరిభర్తను? అని మిగుల దుఃఖించెను.

ఇరువదితొమ్మిదవ ప్రకరణము.

ఉపసంహారము

ప్రేమసింగు ఖాండ్వాకు వచ్చుసరికి, యిదివరకే సుగుణయు తాను నచ్చటికిజేరిన తలంపులు మనస్సునకుజొచ్చి మిక్కిలి ఖేదప డెను. దానికి దోడుగ సుగుణ తన తలిదండ్రులనొద్ద లేకపోవుట యాతడు మరియు మిక్కిలిగ దుఃఖించెను. ఆమెను గూర్చిన విశేషము లేమియు నామె తలిదండ్రులకు దెలియువామెను.

అంత ప్రేమసింగు వారికెల్లరకును తన నిజవృత్తాంతమును జెప్పి, సుగుణ నాతడు బెట్టినయుసురు ఆమె తనతల్లి మీరాబాయిచే వెళ్ళగొట్టబడిన వృత్తాంతము, పూసగ్రుచ్చినట్లుగాజెప్పి వారి కెంతో విచారమును కలుగజేసిన వాడయ్యెను.

ఇక నాతడు శేయవలసిన దేదియో దెలియకుండెను. సుగుణ వెన మాతని కెట్లు దెలియును? తల్లిదండ్రులకేనియు తన గుర్తి జెప్పియు

కుండ నాకు వచ్చుటకే పోయి యుండును. ఒకవేళ బలవన్మరణమునకు గాని పాల్పడుదుగదా ? దుఃఖము చేకూరుగదు. ఏమో? అని యతడు తలంచెను.

ఖాండ్వాలోనిక నొకనిముసమైన నాతడుండుట కోర్వలేక, తిరిగి మరియెచ్చట కైన పోవ నుద్యుక్తుడయ్యెను. అతడును వీధిలో నడుగు పెట్టుసరికి తపాలావాడొక టెలిగ్రాము దెచ్చి ప్రేమసింగు కిచ్చెను. అందు తనతండ్రి సంతకముండెను. 'నీవు నీగురువుగారగు ప్రసాదుచే నాహ్వానింపబడితివి. ఆతనికి వష్టిపూర్తి యని నీపేరనిచ్చుటకు తంతి వచ్చెను.

జయసింగు.

ప్రసాదు- ప్రేమసింగుపేర ఉదయపురి యద్రస్సుకు టెలిగ్రాము నిచ్చెను. కాని అతడచ్చటలేకుండుటచే, జయసింగు తిరిగి ఖాండ్వాకు కొడుకుపేరనిచ్చిన తంతెయిది.

ప్రేమసింగది చదువుకొనుటతోనే ఇంతవరకును వచ్చి గురువుగారిని చూడకుండు టేల? నాయిప్పటి పరిస్థితి నాతనికిజెప్పి తగిన సలహాయైన దీసుకొనవచ్చును. సుగుణ నాకగుపడు టే లభ్యమవనిచో నా బ్రతుకు వ్యర్థము. ఆత్మహత్యకైన జంకను. ప్రసాదు నీవిషయమై యడిగెదనుగాక. యని యాక్షణముననే మహిదాపురమునకు బ్రయాణమై పోయెను.

మహిదాపురము స్టేషనులో దిగినవెంటనే, ప్రేమసింగు తలపు గృష్ణధారపైకి పోయెను. బండివానిని జూచి, ఓయీ ఇచ్చటకు గృష్ణధారచాల జేరువేకదా ? నాకొకసారి యిచ్చటకు బోవలయునని యున్నది. నీకు బండిగట్టుటకు వీలగునా?

బండివాడు- 'బాబూ కృష్ణధారయనిన జ్ఞప్తికి వచ్చినది. ఈమధ్యనెవరో యొక సన్యాసియుండె. అచ్చటకువచ్చి వాసముగ నున్నది.

ప్రే—ఎన్నాళ్ళయినది ?

బం—రెండు; మూడుదినములకన్న నెక్కువగాదు!

ప్రేమసింగుమనసు, సుగుణమీదికి బోయెను. కాని యింకను ప్రశ్నలువేసి కనుగొననెంచి,

'ఓయీ ఆమె వయస్సెంతయుండునో చెప్పగలవా?

బం—బాబూ నేనామెను జూడలేదుగాని, చాల లేతవయస్సని జూచినవారు చెప్పిరి.

ప్రే—ఆమెయూరు, పేరు తెలిసినవా?

బం—అవేమియుఁ దెలియవండి, ఆమె యెవ్వరితోను మాట్లాడదట. మౌనముగనుండి యేదో పిచ్చిదానివలె నటు నిటు తిరుగుచుండి, దినమునకు 4, 5, సారు లాధారలో స్నానముచేయునట.

ఇక ప్రేమసింగు ముందుకు ప్రయాణముసాగింప నిష్టపడక, బండివానితో 'ఒబ్బీ, బండి యీక్షణముననే కృష్ణధారకు బోనిమ్ము. నీవు కోరిన యద్దెనిత్తునులెమ్ము! ఏమందువు? అని యడుగ, మొదట నతడు, సమయముగాదనియు సమ్మతిని దెల్పెను. చివర కొప్పుకొని, యావెంటనే కృష్ణధారకు బండినురల్చెను.

ప్రేమసింగు కృష్ణధారకు జేరుకొనుసరికి, సరిగ మిట్టమధ్యాహ్నమయ్యెను. త్రోవలో బండివాడాతని యాతురతగని ప్రేమసింగునెన్నియో ప్రశ్నలువైవజొచ్చెను. వాటి నన్నిటికిని నేదో తగిన జవాబులిచ్చుచు గమ్యస్థానమును జేరినపిదప యతనిని తిరిగి వెనుకకు బొమ్మని యాతనిపై క మిచ్చి బంపివేసెను.

ధారను సమీపింపగనే, ఒకప్పుడు సుగుణతో దానక్కడకు బోయిన కథయంతయు ప్రేమసింగున కద్దములోవలె గనపడెను.

అది మిట్టమధ్యాహ్నమగుటచే నెల్లెడలను జనశూన్యమై నిశ్శబ్దముగ నుండెను దట్టమగు చెట్లనీడనుదక్క వేరువో టెక్కడను మానవుడు నిలువలేనంతటి మండగాయుచుండెను

కొండకుత్తరదిశనుండి కృష్ణధార ప్రవహించుచుండెను. నీరు దుదలశా యొకజాతితూముపైనుండి క్రిందివరకు గట్టబడెను. ధారోత్పత్తిస్థానమునకు బోదలచినవారా తూమునుబట్టి పోవలెను. అది వంకరటింకఅగనుండి మొగుడుదిగుడుగనున్న రాళ్ళపైనుండి కట్టబడుటచే, నతిజాగ్రత్తగ నెక్కవలెను.

ప్రేమసింగు క్రిందనే చాలసేపటివఱకునుండి యిటునటు వెదకెను. ఏకంఠధ్వనియు నాతనికి వినఁబడలేదు. కొంతసేపటికి, కొండపైకి బయలుదేఱెను. నూటునూటయేబది గజములపైకి బోవుసరికొక, కొబ్బరిమట్టలతో గట్టబడిన పందిఱ గాన్పించెను. క్రమముగ నతడచ్చటకు గోయెను. అందెవ్వఱును గనుపడలేదు. అచ్చటనే యొక నూయి ... ండెను. అంతలి నీరతిస్వచ్ఛమై నీలకాంతితో నొప్పుచుండెను. దానిగోడపై నొక చేదయు త్రాడును వ్రేలాడుచుండెను. అందువలన నచ్చట నెవ్వరో గన్పడకుండురాయని యతడు నిశ్చయించుకొని దాహముగనుండుటచే నానూతిలోనిని ఱద్రాగి, తి... ...లోనికేగి యక్కడ నూర్చుండెను.

ఇంత నొకపావుగంట యగుసరికి యొకరాయి దువ్వదూరమునుండి యొక స్త్రీ. పందిఱవైపునకు నచ్చునట్టాతడు జూచెను. ఆమెయు చేఱువనున్న, వనములోనికేగి రెండుమూడు ఫలములనుగోసి తెచ్చుకొనుచుండెను.

సమీపించుచున్నకొలదియు ప్రేమసింగుగుండెలు దడదడ కొట్టుకొనుచుండెను. ఆమె నొక సన్యాసినివలె నగుపడుచుండెను. మొగము విస్మృతరూపముగ నుండెను. జుట్టు, ముడివేయబడక విడియబోసుకొని యుండెను. గాఢమగు సూర్యకాంతిచే చెమ్మటలు, మొగమునుండి క్రిందికి బడజొచ్చెను. వాడినపుష్పమట్లు యువతిశరీరము శుష్కించినట్లగపడెను.

దగ్గఱకు వచ్చిననీదస, ప్రేమసింగామె, తన గృహలక్ష్మియగు సుగుణయేయని స్పష్టముగ గనిపెట్టి గొప్పసంతోషముతో ... ... , నా ...

ప్రే—ఎన్నాళ్ళయినది ?

బం—రెండు; మూడుదినములకన్న నెక్కువగాదు!

ప్రేమసింగుమనసు, సుగుణమీదికి బోయెను. కాని యింకను ప్రశ్నలువేసి కనుగొననెంచి.

'ఓయీ ఆమె వయస్సెంతయుండునో చెప్పగలవా?

బం—బాబూ నేనామెను జూడలేదుగాని, చాల లేతవయస్సని జూచినవారు చెప్పిరి.

ప్రే—ఆమెయూరు, పేరు తెలిసినవా?

బం—అవేమియుఁ దెలియవండి, ఆమె యెవ్వరితోను మాట్లాడదట. మౌనముగనుండి యేదో పిచ్చిదానివలె నటు నిటు తిరుగుచుండి, దినమునకు 4, 5, సారు లాధారలో స్నానముచేయునట.

ఇక ప్రేమసింగు ముందుకు ప్రయాణముసాగింప నిష్టపడక, బాడివానితో 'ఒబ్బీ, బండి యీక్షణముననే కృష్ణధారకు గొనిపొమ్ము. నీవు కోరిన యద్దెనిత్తునులెమ్ము! ఏమందువు? అని యడుగ, మొదట నతడు, సమయముగాదనియు సమ్మతిని దెల్పినను, చివర కొప్పుకొని, యావెంటనే కృష్ణధారకు బండినురల్చెను.

ప్రేమసింగు కృష్ణధారకు జేరుకొనుసరికి, సరిగ మిట్టమధ్యాహ్న మయ్యెను. త్రోవలో బండివాడాతని యాతురతగని ప్రేమసింగునెన్ని యోప్రశ్నలువైవజొచ్చెను. వాటి నన్నిటికిని నేవో తగిన జవాబు లిచ్చుచు గమ్యస్థానమును జేరినపిదప యతనిని తిరిగి వెనుకకు బొమ్మని యాతనిపైక మిచ్చి బంపివేసెను.

ధారను సమీపింపగనే, ఒకప్పుడు సుగుణతో దానికడకు బోయిన కథయంతయు ప్రేమసింగున కద్దములోవలె గనపడెను.

అది మిట్టమధ్యాహ్నమగుటచే నెల్లెడలను జనశూన్యమై నిశ్శబ్దముగ నుండెను దట్టమగు చెట్లనీడనుదక్క వేరువో టెక్కడను మానవుడు నిలువలేనంతటి యెండగాయుచుండెను

ఇరువదితొమ్మిదవ ప్రకరణము

సు—వినచో బ్రియంవద గతి యేమగును? ఆమె మీాపై గినియదా?

ప్రే—సుగుణా - నేను నట్లే యనుకొంటిని. గాని ఆమె యేమియు ననుకొనలేదు. మీాదుమిక్కిలి మనవివాహ విషయమేల దాచితివని నన్నే యడిగినది. నిన్నుగలసికొనుటే నాకు విధియని బుద్ధిచెప్పినది.

సు—సరిలెండు. మీాయమ్మగారి నెట్లు సమాధాన పరుపగలరు?

ప్రే—ఆమెను సమాధాన పఱచుటకు భగవంతుడు గూడ చాలడు. మనము కొన్నాళ్ళవరకు వేరెచ్చోటనైన గాలము గడుపవలెను. అప్పైన నామె కోపము జల్లారునేమోయని యాసించుచుచుంటిని.

సు—నాథా—మీారీక్షణమునగాని నన్ను గలిసియుండక పోయినచో, నేను మిమ్ములను జూచుటే జరుగక పోవునుసుడీ!

ప్రే—ఆత్మహత్యా పాతకమునకు నీవొడబడవని యూహించితిని గాని అప్పుడప్పుడు సందేహముమాత్రము గల్గుచునే యుండెడిది.

సు—నాయట్టి యనాథ బ్రతుకేలయని నిశ్చయించుకొని పుట్టినింటికైన బోక, యీాగుట్టలపైననే క్రమముగ నిరాహారినై జావనై యుంటిని.

ప్రే—దయామయుడగు భగవంతుడే మనల నిట్లు సమావేశ పఱచెను. అతనికెంతయు కృతజ్ఞులము.

... ...

ఐదేండ్ల పిదప.

జయసింగును మీారాబాయియు నొకనాడేవో ముచ్చటించుకొనుచు గాలక్షేపముగ గూర్చుండిరి. అంత వీధిలో బండిచప్పుడు వినిపించెను. మరియొక నిముసములో నిద్దరు పిల్లలు, మగపిల్లవాడొకడును తప్పటడుగు లిడుచునొకనాడ పిల్లయు, లోనికొక సేవకునిచే గొని బడిరి. జయసింగు వారిని జూచి, యెవ్వరీపిల్లలని సందేహించుచు వాబాలుడు 'తాతా' యని యాతని మీాద వ్రాలెను. అంతలో

సింగును, సుగుణయు గో . . . వచ్చి మీరాబాయి జమసింగులను కౌగి లించుకొనిరి. మీరాబాయి ఆనందబాష్పలతో మనుమని, మనుమరా లిని యెత్తుకొని కౌగిలించి, ముద్దాడెను.

అంత ప్రేమసింగు తల్లినుద్దేసించి

'అమ్మా- మమ్ములను మనసూర్తిగ మన్నింపవా ? యని యతి దీనముగ బ్రతిమాలెను. మీరా, యానందబాష్పములు రాల్చుచు 'నాయనా, నేటికినేను ధన్యురాలనైతిని. నాస్వాభిమానమే యెంతవ అకు మనల నెడబాపినది. నాకు నేనే మిక్కిలి

సుగుణా-నాగర్వమంతయు నీవలన నణిగినను, నిన్ను గూర్చియే, నేని ప్పుడు గర్వపడవలసి యున్నది. మీయిద్దరకును, నాయీముద్దు పాపల కును, మాభార్యాభర్తలమిదేస్వాగతమిచ్చుచుంటిమని, బలికెను. అంత

సు—'అత్తయ్యా-ప్రియంవద కుశలమా. ఆమె యిపు డెచట నున్నది ?

మీ—ఆమెకై యెంతో యూసించి, ప్రేమ . . . నేరెవ్వరిని వివాహ మాడనని యొట్టుపెట్టుకొనిన, విష్ణుకుమారుని పెండ్లాడినది. ఆమె కిపుడొక కొమారుడుగూడ గలిగినట్లు మొన్న మొన్ననే తెలి సినది.

ఉదయపురికోట యిదివరకు కన్నను నెక్కువ మంగళ ప్రదము గనుండెను. సుగుణ తనకు మిత్రులైన వారితో బలుకరించు నప్పుడు ప్రస్తావనవశముగ పెండ్లినిగూర్చిన విషయమువచ్చినచో, నొక్కమాట మాత్రము నొక్కి వక్కాణించు చుండెడిది. సరిసమానపు వారైన స్త్రీపురుషులు వివాహమాడవలెగాని, ఒకరికొకరు . . . పెండ్లాడుట చాల ప్రమాధమని.

సర్వమంగళాని భవంతు

యి

సంపూర్ణము.